
ఆంధ్ర సచిత్ర వార పత్రిక



28-12-79 75


కొత్త
సుప
నీలి
డిటర్జెంట్ బార్
మురికితో మీ నిరంతర పోరాటం ముగిసినట్లే.
న్యూ సుప డిటర్జెంట్‌బార్ సబ్బు నురుగులో
తెల్లదనం బూడిదరంగు మురికిని వదిలించి
మీ బట్టలకు తెల్లదనాన్ని ప్రకాశాన్ని తిరిగి
ప్రసాదిస్తుంది. తెల్ల బట్టలు మరింత తెల్లగాను,
రంగుబట్టలు మరింత ఆకర్షణీయంగాను,
కనిపిస్తాయి. అన్ని రకాల దుస్తులకు ఇది
అత్యుత్తమం. మరే ఇతర డిటర్జెంట్‌బార్ కన్న
న్యూ సుప డిటర్జెంట్‌బార్ చాలా పొదుపైనది.
supa
BLUE DETERGENT BAR
washes whiter
washes brighter
सुपा
supa
మీ బట్టలకు తెల్లని
తెలుపును కాంతిని
తిరిగి తెస్తుంది
HARYANA DETERGENTS LTD
maa HDL 1b-79 Tel

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]

శుక్రవారం 28 12 '79
సిద్ధార్థినామ సం. పుష్య శు. దశమి
సంపుటము 73 : సంచిక 18

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
ఈ ఏడాది 'వీరులు'
రేపటి పౌరులు!
బొమ్మలు పంపినది : బోనేపల్లి మురళి

క్రొత్తగా! వేడివేడి వడ్డనలకు ఇగ్లూ హాట్‌ప్యాక్, వండి నాలుగు గంటలైనాసరే ఎంతో కమ్మదనము



ఎంతసేపైనాసరే, 4 గంటలదాకా అప్పటి కప్పుడు వండినట్లు తాజాగా వేడిగా పొగలొస్తూ, రుచిగా కమ్మగా వుంటాయి.

కాలము-ఇంధనము ఆదా :

ఇగ్లూ హాట్‌ప్యాక్ వాడితే తిరిగి వేడిచేసి వడ్డించే అవసరంలేదు. ఆ రోజులు పోయినాయి. ఎంతో తీరిక వుంటుంది. ఖర్చు తక్కువగా వంట అవుతుంది. సాధారణంగా తిరిగి వేడిచేస్తే ఆహారంలో సత్తువపోతుంది.

ఇగ్లూ హాట్‌ప్యాక్ సుప్రసిద్ధమైన జనరల్ స్టోర్సులలో కావలసిన సైజులో లభిస్తుంది. ఇవ్వాళే ఇగ్లూ హాట్‌ప్యాక్ ఇంటికి తీసుకు వెళ్ళండి. మీకన్నీ లాభాలే. ఇంకా ఎంతో తీరిక కూడా!

ఇదే నిదర్శనము !

ఈ ప్యాక్‌ను రెండు నెలలపాటు వుపయోగించి పరిశోధించి, మద్రాసులో పాకశాస్త్రమునకు సంబంధించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాటరింగ్ టెక్నాలజీవారు చెప్పినది గమనించండి :

“ఇందులో వేడి నిల్వశక్తి చాలా బాగా వుంటుంది తాజాతనము ఎంతమాత్రము చెడదు... 8 గంటల తరువాత కూడా రుచి ఏమీ తగ్గదు. ఇవి చాలా సమర్ధవంతమైనవి.”

మళ్ళీ వేడిచేయడం అంటూ వుండదు :

ఇప్పుడు వంట త్వరగా చేసుకోండి. కూరలైనా, పులుసైనా, అన్నమయినా సరే, క్రొత్తగా వచ్చే ఇగ్లూ హాట్‌ప్యాక్‌లో పెట్టి మూతపెట్టండి.

మెటోప్లాస్ట్‌వారి తయారి

మెట్టూర్ బియర్డ్‌సెల్ లిమిటెడ్

OBM 4697/710

డిస్ట్రిబ్యూటర్లు :

కోస్టల్ ఆంధ్రప్రదేశ్
ఇండియన్ ట్రేడ్ కార్పొరేషన్,
11-37-25, చిప్పడివారి వీధి, విజయవాడ-1,

తెలంగాణా :
మెస్సర్స్ కృష్ణా ఏజన్సీస్,
22-4-477, ఎటిబార్ చౌక్, హైదరాబాదు-500002.

ప్రాక్టీసు పెట్టుబాడు



శ్రీరంగం

(గత సంచిక తరువాయి)

తన ప్రశ్నలు తన మనస్సులో ఉండగానే శోభ మారు వడ్డించింది. తన్ను అడగకుండానే. తను వద్దు అనబోయేటప్పటికే కంచం నిండిపోయింది.

ఇంతలో కంపౌండరు పరిగెత్తుకుంటూ వచ్చి 'డాక్టరు గారూ! పెన్సిలిన్ రియాక్షన్...సీరియస్‌గా ఉంది ... వెంటనే రండి' అన్నాడు.

హరనాథ్ కంచం ముందరనించి అలాగే లేచి చేతులు కడుక్కొని, 'మన్నా తింటూండు నేను అయిదు నిముషాల్లో వస్తాను' అంటూ పరిగెత్తేడు.

తను కూడా కంచం ముందర నించి లేవబోతూంటే 'మీరయినా శుభ్రంగా భోజనం చేయండి. ఆయనకు ఆ అదృష్టం ఎలాగూ లేదు' అంటూ బాధతో అంది. వొంటిగానే రోజులు గడిపేస్తూంటాను.

యీ డాక్టర్ల భార్యలందరికీ పరీక్షణ తనేనేమో. తను విమలని ఊహించుకున్నాడు శోభ స్థానంలో. ఆమె కూడా మానసికంగా యిలానే తయారవుతుంది. పెళ్ళయి ఏళ్ళు గడిచిపోతున్నా డాక్టర్ల భార్యలు తమ భర్తలతో సరదాగా, స్వేచ్ఛగా ఉండడం అంటూ ఎరుగరు. హరనాథ్ తల్లి యిన్నేళ్ళ తర్వాత, వయస్సు అంతా ఖర్చయిపోయి ముసలితనంలో భర్తతో అలా బయటికి వెళ్ళగలిగింది.

తనూ యీ ప్రాక్టీసులో ఉంటే అంతేనేమో!!

కంచంలోని అన్నాన్ని పూర్తిచేసి లేచి చెయ్యి కడుక్కున్నాడు. హరనాథ్ వెళ్ళి అరగంట అయింది.

'మీరు భోంచేసేరా?' అంటూ శోభని అడిగేడు.

'ఎన్నాళ్ళకి విన్నానండీ ప్రశ్న, యీ యింట్లో. అతనికి యీ ప్రశ్న అడిగే టైము కూడా ఉండదండీ' అంటూ విడ్డేసింది.

ఇక తను అక్కడ ఉంటే ఆమె హిస్టీరికల్‌గా ఎక్కడ తయారవుతుందో అనుకుని 'నేను వెళ్తాను' అని జవాబు వినకుండా బయట పడ్డాడు.

* * *

తను హరనాథ్ క్లినిక్‌లోకి వచ్చేటప్పటికి హరనాథ్ ముళ్ళమీద ఉన్నట్టే ఉన్నాడు. అతని కన్సల్టింగ్‌రూం అతని ముగ్గురు నర్సులతో ముగ్గురు కాంపౌండర్లతో నిండి ఉంది. వొకమూల యిద్దరు గొంతుక చించుకుని ఏడుస్తున్నారు. వొక కాంపౌండరూ, వొక నర్సూ వాళ్ళని దగ్గరికి రానీకుండా ప్రయత్నిస్తున్నారు అతనికి. కన్సల్టింగ్ రూంకి తలుపు తెరచే ఉంది ఆ గుమ్మంలో వొక పదిమంది దాకా పేషెంట్లు వొకరిమీద వొకరు

సీరియల్

'జరగు' అంటూ జాపి తనే పేషెంటుని పరీక్షించడం మొదలు పెట్టేడు. బి.పి. మహాతక్కువగా ఉంది. ముప్ఫై దగ్గరగా ఉండొచ్చు. పల్సు చాలా ఫాస్ట్‌గా దారం పోగులా చేతికి తగుల్తూంది. 'వెరీ బాడ్ కేస్ ఆఫ్ పెన్సిలిన్ రియాక్షన్' అనుకుని నర్సుతో, 'గ్లూకోజ్ డ్రిప్ పెట్టండి. ఆక్సిజన్ సిలిండరు తీసుకురండి. స్టార్టు చేయాలి' అన్నాడు.


తను యిలా అనగానే నర్సులు హరనాథ్ వైపు చూసేరు. అతడు తల ఊపేడు చేయండి అనేలా.

వాళ్ళని బయట కూర్చోమంటే వాళ్ళు వినలేదు. తనే వాళ్ళ దగ్గరగా వొచ్చి 'మీరు అవతల కూర్చోవాలి, ఇక్కడ ఉండి మీరు యిలా ఏడుస్తూంటే మేం పనేం చేయలేం' అన్నాడు.

వాళ్ళని బయటికి వెళ్ళమంటే మరి కొంచెం గట్టిగా ఏడ్చేరు.

'మీ ఏడ్పులే మందులనుకుని అవే పని చేస్తాయనుకుంటే మీరే యిక్కడ వుండి యింకా బాగా యింకా గట్టిగా ఏడవండి! మేం అక్కర్లేదు' అంటూ కఠినంగా అని 'మీరు కదలకపోతే మేం యీ పేషెంటుని తీసికెళ్ళి గవర్నమెంటు ఆసుపత్రిలో ఎడ్మిట్ చేయవలసి వస్తుంది.'

గుమ్మంలో ఉన్న వాళ్ళు కూడా 'వీ



తను శోభ ముఖంలోకి చూస్తూ 'మీరు విలనో ఉన్నారు, వొంట్లో బాగోలేదా ?' అన్నాడు.

'వొంట్లో బాగానేఉంది, కాని మనస్సే బాగోలేదు. ఏంటోనండి జీవితం మీద విరక్తి అంటూ ఏర్పడి పోతూంది.'

'హరనాధ్ సింపేనా ?' అన్నాడు తను.

ఆమె జవాబు చెప్పలేదు.

'మీరు పిన్నాళ్లయింది యిద్దర్నూ అలా బయటికెళ్లి ?'

తిరిగి జవాబు చెప్పలేదు.

'పొద్దుటినించి రాత్రిదాకా యిలా వొంటరిగానే ఉంటారా ?'

'ఆ! అతని గురించి, అతనికి తీరుబడి అమేరోజా గురించి, నిరీక్షిస్తూ యిలా తోసుకుంటూ లోపల ఏం అవుతూందో చూస్తున్నారు. వాళ్ళందర్నీ నెట్టుకుని తను గదిలోకి వచ్చేడు. హరనాథ్ ముఖం చెమటతో నిండిఉంది. అతను దీక్షగా పేషంటు బ్లడ్ ప్రషర్ చూస్తున్నాడు. పేషంటు టేబిలుమీద పడుక్కొని ఉంది. ఆమెకు వొంటిమీద స్పృహ లేనేలేదు. నాలిక బయటికి వొచ్చిఉంది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు అతి కష్టంతో సాగుతున్నాయి. హరనాథ్ ముఖం చూస్తే అతను చాలా ఆందోళనలో ఉన్నట్టే కనిపించేడు. అతనితో పాటు అతని స్టాఫ్ కూడా చాలా ఆందోళనతో కన్పించేరు. అూ టెంషన్‌లో పని చేయడం చాలా కష్టం. అందుకే తను హరనాథ్ భుజంమీద చేయివేసి అతన్ని

వెంటనే గ్లూకోజ్ డ్రిప్ మొదలయింది. అందులో బ్లడ్ ప్రషర్ ఎక్కువ చేసే మందు కలిపేడు. ఆక్సిజన్ ట్యూబ్ కంపౌండరు పేషంటు ముక్కులో దూర్చేడు. ఇద్దరు కంపవుండర్లతో ఫుట్ అండ్ ఆఫ్ బెడ్ రెయిజ్ చేయించి పేషంటు ముఖాన్ని చూసేడు. పేషంటుకి ఇరవై ఏళ్ళు ఉంటాయి. చేతులకి బంగారం గాజులు, మెళ్లో నెక్లెస్, పట్టుచీరతో చామనచాయ రంగుతో చూడడానికి అందం గానే వుంది.

హరనాథ్ తల టేబిల్‌మీద పెట్టుకుని చాలా విచారంగా కనిపిస్తున్నాడు. తను అతని దగ్గరకు వొచ్చి భుజంమీద తిరిగి చేయివేసి మెల్లగా 'నువ్వెళ్లి అన్నం తినిరా, నేను చూస్తూంటాను' అన్నాడు.

'అన్నానికేముంది తర్వాత తినొచ్చులే' అని మౌనంగా ఉండిపోయేడు. తను తిరిగి పేషంటు దగ్గరకు వొచ్చి బ్లడ్ ప్రషరు చూసేడు. బ్లడ్ ప్రషర్ కొద్దిగా పెరిగింది. 'హరీ! బ్లడ్ ప్రెషర్ మెరుగైంది యాభై కొచ్చింది' అన్నాడు తను సంతోషంగా.

అతను కుర్చీలోంచి లేచి వచ్చి పేషంటు బ్లడ్‌ప్రషరు చూసిం తరవాత అతని ముఖంలో కొంచెం రిలీఫ్ కనిపించింది. అతను పొక నిట్టూర్పు విడుస్తూ కొంచెం తేలికయి వెళ్లి కుర్చీలో కూర్చున్నాడు.

తను పేషంటు ప్రక్కనే ఉండి పల్సు చూసేడు. కొద్దిగా బాగానే ఉంది.

పేషంటుకి కొద్దిగా అవతల గోడవారగా ఉన్న యిద్దరు ఆడవాళ్లు మాత్రం ఇంకా గట్టిగా ఏడుస్తూనే ఉన్నారు.

తను కంపవుండర్లతో 'మీరు వాళ్లిద్దర్నీ తీసికెళ్లి బయట కూర్చోబెట్టి యీ గుమ్మంలో ఉన్న వాళ్ళని అవతలకి జరిపించి తలుపు వేసేయండి' అన్నాడు.


పొక కంపవుండరు వాళ్ళ దగ్గరికెళ్లి

రెండుకన్నా? వాళ్ళ వనికి అడ్డుగా అంటూ వాళ్ళని బయటకి లాక్కు పోయేరు.

తను తలుపువేసి తిరిగి బ్లడ్‌ప్రషర్ చూసి 'సిక్స్టీ అయింది హారీ, ఊపిరి పల్సు రెండూ బాగున్నాయి' అని కుర్చీని హరనాథ్‌కి దగ్గరగా లాక్కొని 'యింకా డల్‌గా ఉన్నావేంటి ? క్రయిసిస్ పాస్ అయి పోయిందిగా ?'

'క్రయిసిస్ పోయినా అలసట మాత్రం యింకా ఉంది. నేను మైల్డ్ రియాక్షన్ అనుకుని అయిదు నిముషాల్లో వొచ్చేస్తా నన్నాను! ఇక్కడికి వొచ్చి చూస్తే

ఈ నెల పిరియడ్ మిస్ అయిందండి!



జరిగినకథ 5 కొత్తగా డిగ్రీ పుచ్చుకున్న డాక్టర్ సుదర్శనం డిస్పెన్సరీ పెట్టాడు. కాలనీలో తను కుటుంబానికి ఇరుగు పొరుగుగా వున్న శివయ్య, వెంకట్రామయ్యల తగదాకు పరిష్కారం సూచిస్తాడు. ఎంతోమంది డాక్టర్లకు చూపించుకొని, కొన్ని వేల రూపాయలు డబ్బు ఖర్చు పెట్టినా తగ్గని వీరేశం జబ్బుకు డాక్టర్ సుదర్శనం తగ్గే మార్గం చెబుతాడు. ఫీజు క్రింద వీరేశం ఇచ్చిన అయిదు రూపాయలను తీసుకొని 'తన మొదటి సంపాదన' అని ఆనందిస్తాడు సుదర్శనం. తన దగ్గరకొచ్చే పేషెంట్స్‌తో అనేక సమస్యలను విదుర్కొంటూంటాడు డాక్టర్ సుదర్శనం. తన స్నేహితుడు డాక్టర్ హరనాథ్ ఇంటికి వెళ్తాడు డాక్టర్ సుదర్శనం. అక్కడ అతనిభార్య శోభ డాక్టరుభార్యగా తన జీవితం మీద అసంతృప్తిని వెల్లడిస్తుంది.

ధర్మపథం భగవంతుని ఎరుగని భక్తుడు — బులుసు వేంకటరమణయ్య

ప్రతి యుగంలోనూ భగవంతుని అంశవల్ల మహాత్ములు ఉద్భవించి ప్రజల హితం కోసం అనేకమైన అద్భుత కార్యాలు చేస్తూ ఉంటారు. భగవంతుడే మానవరూపంలో అవతరిస్తూ వుంటాడు. కాని, ఆ విషయం అతడు ఉద్భవించిన కుటుంబంలోని వారికే తెలియడం కష్టం. ఆ రీతిగా అవతరించిన వారిలో చైతన్య ప్రభు ఒకడు. ఆయన శ్రీకృష్ణుని అవతారమే అంటారు. ఈ విషయాన్ని మహా భక్తుడే తెలిసికోలేని సంఘటనను మనం తెలుసుకోవలసి ఉన్నది.

అది చైతన్య ప్రభువు బంగురుతూ ఉండే అతి శైశవావస్థ. అప్పుడు వారి యింటికి ఒక దైవభక్తుడు గొప్పనియమం కలవాడు వచ్చాడు. స్వయంపాక నియమస్థుడు— అంటే ఒకరు వండిన పదార్థాలు తినక తానే స్వయంగా వంట చేసుకునే నియమం ఉన్నవాడు అందువల్ల చైతన్యుని తల్లి ఆ అతిథికి కావలసిన పదార్థాలు, పాత్ర సామగ్రి యిచ్చి వంట చేసుకొనుటకు తగిన సౌకర్యాలు కలిగించింది. ఆయన స్నానం చేసివచ్చి వండుకునేసరికి చాలా కాలం పట్టింది. అతడు తర్వాత దేవునికి పూజచేసి నైవేద్యం పెట్టి, పూజంతా ముగిసిన తర్వాత తాను భుజిస్తాడు. ఆ పదార్థాలను ఎవ్వరూ తాకకూడదు. తాకితే అవి మైల పడిపోతాయి. వాటిని అతడు ఉపయోగించడు. ఇది అతని పద్ధతి. వంట ముగించి అతడు పూజకు కూర్చున్నాడు. పూజ జరుగుతూ ఉన్నది. అప్పుడు చైతన్యుడు ప్రాకుకుంటూ వచ్చి అన్నపు గిన్నెను ముట్టుకున్నాడు. దీనిని ఆ భక్తుడు చూచాడు. తన వంట మైల పడిపోయింది. కనుక మళీ ప్రయత్నం జరగవలసిందే! అతడు చైతన్యుని తల్లితో ఈ విషయాన్ని చెప్పగా ఆమె విచారించి మరల వస్తువులు, పాత్రలు ఇచ్చింది. ఆ అతిథి తిరిగి వంట ప్రారంభించి, ముగించునప్పటికి ఎంతో సేపు పట్టింది. తర్వాత అతడు పూజకు కూర్చున్నాడు. తల్లి చైతన్యుణ్ణి దూరంగా తీసుకుపోయి, ఎంతో జాగ్రత్తగా గమనిస్తున్నా ఎలాగో తప్పించుకొని అతడు ఆ వంట దగ్గరకుపోయి, అన్నంవున్న పాత్రలో చెయ్యి పెట్టాడు ఇలా రెండవసారి కూడా వంట పనికిరాకుండా పోయింది అతిథికి చాలా కోపం వచ్చి గృహ యజమానురాలికి ఫిర్యాదు చేశాడు. ఆమె కుమారుణ్ణి కోపించి "ఈ సారి ఆ ప్రక్కకు వెళ్ళేవంటే తల పగుల గొడతా"నని గట్టిగా బెదిరించి, తిరిగి పదార్థాలు, పాత్ర సామగ్రి యిచ్చి వంటచేసుకోవలెనని అతిథిని బ్రతిమాలింది. ఆయన అతి కష్టంమీద ఒప్పుకొని తిరిగి వంట చేసుకున్నాడు. చైతన్యుణ్ణి చాల దూరంగా గదిలో ఉంచినా, ఎలాగో అక్కడికి వచ్చాడు. తల్లి పరిగెత్తుకుని వచ్చి కేకలు వేసింది. అతడు "ఆయన పూజ చేస్తూ నన్ను తినమని ప్రార్థిస్తూ ఉండగా నేను వస్తున్నాను తీరా వచ్చాక నన్ను కోపగిస్తే నేనేమి చేసేది?" అని బిక్కమొగం పెట్టుకొని అన్నాడు. అప్పుడుగాని— అటు తల్లికీ, భక్తుడైన ఆ అతిథికీ కృష్ణుడే ఆ రూపంలో ఉన్నట్లు తెలియలేదు.

భగవల్లీల చాలా విచిత్రమైనది.

పేషంట్‌కు స్పృహలేదు నాడిలేదు, నాకు గుండెదడా, వొళ్ళు వొణకడం, చెమట కార్చుకోవడం పట్టుకుందనుకో.'

'అయితే నన్నెందుకు పిలువలేదు?'

'ఆ సమయంలో ఏ ఆలోచనా రాలేదు. ఏమవుతుందో అన్న ఆరాటంలో ఏం చేస్తున్నానో నాకే తెలియలేదు. గవర్నమెంటు ఆసుపత్రిలో మనం హౌస్ సర్జనుగా ఉన్నప్పుడు ఎన్ని రియాక్షన్లు కాలేదు. ఎప్పుడూ యిలా భయపడలేదు. అదే మన స్వంత డిస్పెన్సరీలో అయితే ఎలా భయపడ్తామో!' అని యీసారి తనే స్వయంగా లేచి బ్లడ్‌ప్రెషర్ చూసేడు. బ్లడ్ ప్రెషర్ తొంభైకి వచ్చేసింది.

ఆతను పేషంటును కదుపుతూ భానూ అంటూ పిలిచేడు.

అతని పిలుపుకు ఆమె మూల్గింది కాలి వెపు బిల భాగాన్ని క్రిందకు దింపి తిరిగి పిలిచి 'ఎలా ఉన్నావు?' అంటూ అడిగేడు.

ప్రాక్టీసు పెట్టిచూడు

'కళ్ళు తెరచి కొంచెం మత్తుగా ఉంది' అంది.

'నువ్వు చాలా లక్కీ అని ఎప్పుడు పెండ్లి?' అన్నాడు.

'ఇంకా మూడు రోజులుంది' అందామె కళ్ళు మూసుకుపోతూంటే.

"మీ అమ్మను పిలుస్తాను ఆమె ఏడుస్తూంది- నీకేం అయిపోతుందో అని. నువ్వు కాస్త మాట్లాడితే ఆమె దుఃఖం తగ్గుతుంది" అని కాంపౌండరుతో తలుపు తీసి వాళ్ళవాళ్ళను పిలవమని— 'నేను వచ్చేదాకా పది పది నిముషాలకూ ఒకసారి పల్సు, బీపీ చూస్తూండండి. ఆ గ్లూకోజ్ అలాగే తీసేయండి. ఇంక ఆక్సిజన్ తియ్యొచ్చు అని రెండు కాఫీ తెప్పించండి' అంటూ ప్రక్కఉన్న గెస్ట్ రూంలోకి దారి తీసేడు.

అక్కడ తనూ అతనూ రెండు సిగిరెట్లు వెలిగించిన తర్వాత 'ఆ పిల్లకు ఏమైనా అయి ఉంటే చాలా ట్రాజిడీ అయిపోయి ఉండేది, ప్రయివేట్ ప్రాక్టీస్ అంటే తల మీద వెంట్రుకతో కత్తి ఎప్పుడూ వేలాడుతుంటుందట. ఆ వెంట్రుక ఎప్పుడేనా తెగొచ్చు! కత్తి తలలో దిగబడొచ్చు' అని అనువాళ్ళు ఎవరోగాని చాలా అనుభవంతో చెప్పేరు. లేకపోతే తను పెళ్ళికి పిలుస్తామని స్వయంగా తనే శుభలేఖ యిచ్చేందుకు వస్తే, ఏంటి అలా సుస్తీగా ఉన్నావని నేనే పెన్సిలిన్- నీవు రాక మునుపు యివ్వడం— యింటికి యీమె వెళ్ళగానే రియాక్షన్— పెళ్ళికి అన్నీ సిద్ధం చేసుకున్న తర్వాత యీ పిల్లకు ఏమయినా అయిందంటే?— ఆ పరిస్థితుల్లో ఉన్న వాళ్ళంతా డాక్టరుదే తప్పు, పెళ్ళి శుభలేఖ యిచ్చేందుకు వెళితే ఎవరేనా యింజక్షను పొడుస్తారా? యీ కాలంలో పెన్సిలిన్ రియాక్షను అవుతుందని అది జాగ్రత్తగా వాడొద్దా? అంటూ వోటకొచ్చినట్లు కూసి యింకా కూర

డాక్టరు అనుభవం చాలదు: పిల్ల నాన్న తన మూడేళ్ళ వైద్యంలో ఇలాచేసేరా? అంటారు. మనం ఎంత మంచి ఉద్దేశంతో యిచ్చినా వాళ్ళకు మన ఉద్దేశమే అర్థం కాదు. పాపం ఆడపిల్ల శుభమా అని పెళ్ళి చేసుకో బోతూంది. కొద్దిగా నలతగా ఉంది. ఇది ఎక్కువయితే కష్టం. పెళ్ళి మూడు రోజులుంది– అదే మన మంచితనం వీళ్ళు అర్థం చేసుకోరు. ఈ పిల్ల పెన్సిలిన్ యింజక్షను ఎన్నిసార్లు తీసుకుంది. అయినా యీసారి రియాక్షన్ వస్తే అది మన తప్పా. చాలా విసుగొచ్చేస్తూంది యీ ప్రాక్టీస్. నేను యీ రెండు నెలలకే తట్టుకోలేక పోతున్నాను. నాన్న మూడేళ్ళు ఎలా తట్టుకున్నారో?'

ఇంతలో కాఫీ వొచ్చింది.

'తీసుకో' అన్నాడు హరనాథ్. తను తీసుకుంటూ 'యీ కాఫీ బదులు... అన్నం తినకూడదూ?' అన్నాడు.

'ఆకలి చచ్చిపోయింది, తినాలనే లేదు.'

'పోనీ అన్నానికి రావటంలేదని శోభకు కబురు పెట కూడదూ.'

'అక్కరలేదులే. ఆమెకూ యీ పాటికి అలవాటయిపోయి ఉంటుంది— మాట నిల బెట్టుకోలేని డాక్టర్, బ్రతుకులకు.' కొంచెం విషాదం ధ్వనించిన గొంతుకతో అన్నాడు.

కాఫీ పూర్తిచేసి కప్పు టేబిల్ మీద పెట్టి యింకో సిగిరెట్ వెలిగించేడు హరనాథ్ 'నీ ప్రాక్టీసు ఎలా వుంది' అంటూ అడిగేడు.

ప్రాక్టీసు పెట్టిచూడు

'ఎవరేనా వొస్తారా! అన్న బెంగతో మొదలవుతుంది ప్రతీ ఉదయం.'

'ఇవేనోయ్ జీవితంలో చాలా మధుర మయిన రోజులు, ఎదురుచూసి చూసి చివరకు విసిగిపోయినప్పుడు ఎవరేనా వొచ్చే రనుకో! చాలా ఆనందం అనిపిస్తుంది. ఇదే ఆనందం ప్రేమ ప్రథమ పాదంలో ఉంటుం దిలే! ప్రియురాలు ఎప్పుడు వొస్తుంది? ఇంకా రాదేంటి? అన్న ఆత్రుత— అదో అద్భుతమైన తీపి.'

'నెనుక నీకు అండ ఉంది కాబట్టి నీకు ప్రతీదీ మధురంగా ఉంటుంది!'

'ఈ సంగతి యిప్పుడు మాట్లాడనులే— వొక రోజు నువ్వూ చాలా బిజీ అయిన రోజున— అప్పుడు దీనికి జవాబు వొస్తుంది! అది నీవే తెలుసుకుంటావ్- సుదర్శనం లైఫ్ ఎంజాయ్ చేయడానికి నీకు కావల్సి నంత టైముంది. ఈ అవకాశాన్ని జార విడువకు' అంటూ అర్థించినట్టు మాట్లా డేడు హరనాథ్.

ఇంకో పది నిముషాలు కూర్చొని వెళ్ళి పోయేడు తను.

* * *

తను క్లినిక్ తెరిచి కూర్చున్నాడు. పది నిమిషాలు కాగానే పాంటూ షర్టులో ఉన్నతను సిగ్గుపడుతూ సిగ్గుపడుతూ లోనికి వచ్చేడు. తను 'కూర్చోండి' అనగానే కూర్చొని తల వొంచుకునే ఉన్నాడు. అతను ఎంతకీ నోరు మెదపక పోవడం చూసి తనే 'ఏంటండీ మీ బాధ?' అన్నాడు.

అతను తలఎత్తకుండానే 'డాక్టర్ నేను రైల్వేలో టెంపరరీ కలాసీ పనిచేస్తాను, నా దగ్గర డబ్బు లేదు, నేను ఫస్టుకి ఇవ్వొచ్చా మీ ఫీజు' అన్నాడు.

తను ఆశ్చర్యపోతూ 'ఫస్టు అయి యింకా ఆరు రోజులు కూడా కాలేదు కదా!'

'మాకు జీతం పడ్డరోజే ఫస్టు, మిగిలిన రోజులన్నీ నెలాఖరే.'

'నీ జీతం ఎంతేంటి?'

'రోజుకు అయిదు రూపాయలు, నాలుగు ఆదివారాలు తీసేస్తే నూట ముప్ఫై అందులోనే నేనూ నా పెళ్ళాం, పిల్లలూ— యిది గాకుండా యింటికి ఒక ముప్ఫై పంపించాలి.'

తన మనస్సు ఆర్ద్రమయింది. అతని పరిస్థితికి కాదు— అతని నిజాయితీకి, తను పరీక్షచేసే ముందరే తన దగ్గర డబ్బులేదని చెప్పేడు. యితన్ని తను పరీక్షించి యింజక్షనూ మందిచ్చిన తరువాత రేపు యిస్తాను అని అంటే తను ఏంచేయగలిగే వాడు? నిజాయతీని ప్రోత్సహించాలి అనుకుని 'అలాగే, నీదగ్గర డబ్బుఉన్నప్పుడు యివ్వు' అని 'చెప్పు నీ బాధ' అన్నాడు తను.

'నాకు కాదండీ, నా కొడుకు మూడేళ్ళ వాడికి నుస్తు, వాణ్ని తీసుకు వస్తాను యింటికెళ్ళి' అంటూ నమస్కారంచేసి వెళ్ళి పదిహేను నిముషాలకు వొచ్చి కొడుకుని చూపించి మందు తీసుకెళ్ళేడు.

వొక అరగంట తర్వాత వొక ముప్ఫై ఏళ్ళ వాడిని నలుగురు పట్టుకుని నడిపించు కుని వొచ్చేరు డిస్పెన్సరీలోకి.

తను అతన్ని అడిగేడు 'బాధ ఏంటని?'

'టేమూ, రక్తం, విరోచనాలు.'

'రోజుకి ఎన్ని అవుతున్నాయి.'

'చెంబు క్రింద పెట్టకుండా అవు తున్నాయి.'

'ఎన్నిరోజులనించి.'


'నాలుగు రోజుల నించి' అన్నాడు అతను.


'యిన్నాళ్ళు ఏం చేస్తున్నావు?'

'ఏం చేయటంలేదండీ ఇంట్లోనే ఉన్నాను.'

'మరి యిప్పుడూ యింట్లో ఉండ కుండా ఎందుకొచ్చేవు?'

'నేను రాలేదు. వాళ్ళు లాక్కొచ్చేరు.'





విట్కో లిమిటెడ్, కాలోల్ 389 330 గుజరాత్.

తనకు ఆశ్చర్యం అనిపించింది. రోజుకు ఇన్నోసార్లు విరోచనాలు అయే రోగిని ప్రక్కవాళ్ళు బలవంతంచేసి తేవడం ఏంటి? ఇదేదో విచిత్రంగా ఉందని 'అతన్ని లాక్కొచ్చే అవసరం మీకు ఎందుకు వచ్చింది?' అంటూ ప్రక్కవాడ్ని అడిగేడు.

'మాకు తెలిస్తే యింకెవరికి వస్తుంది. మా యింట్లో యిరవైమంది ఉన్నాం. అందరికీ ఒకటే దొడ్డి. వీడు ఎప్పుడూ అందులో కూర్చుంటే మాకు యిబ్బంది కాదూ!'

అర్థం అయింది తనకు.

'తొందరగా మందిచ్చేయ్ డాక్టర్! ఖాళీకి వొస్తూంది' అంటూ కడుపు చేత్తో రాసుకోసాగాడు పేషంటు.

తను మందిచ్చి పంపించేసేడు.

ఇంకో పదిహేను నిముషాల తర్వాత మరో పేషంటు. ఈ పేషంటుకి రాత్రి కాలుజారి పడిపోవడం వల్ల కుడిమణికట్టు దగ్గర కొద్దిగా బెణికింది. తను పరీక్ష చేసి మాత్రలు యిచ్చి యింజక్షన్ చేసి ఫీజు నాలుగు అని చెప్పేడు. అతను 'డాక్టర్ రాసుకోండి, తర్వాత యిస్తాను' అన్నాడు.

వచ్చిన మనిషి చదువుకున్న వాడిలా ఉన్నాడు. అతని బట్టల్ని బట్టి మంచి ఉద్యోగంలో ఉన్నట్టున్నాడు. అతను కుర్చీలో కూర్చున్న విధం మాట్లాడే తీరూ కొద్దిగా పొగరు తనాన్ని కనపరుస్తున్నాయ్.

తనకి కోపం వచ్చింది. వీళ్ళు జేబులో డబ్బు లేకుండా, పరిచయం అయినా లేని డాక్టరు దగ్గరికి వొచ్చి, యింజక్షన్లూ, మందూ తీసుకుని ఆఖరికి డబ్బు ఇవ్వాలని వొచ్చేసరికి తర్వాత యిస్తాం అని అనడానికి వీళ్ళకి నోరు ఎలా వొస్తుంది? ఆలోచిస్తున్నకొద్దీ అసహ్యం పేరుకు పోతూంది. కాని దాన్ని కనబరచకుండా 'మీరు ఎక్కడ వుంటారు?' అన్నాడు.

'ఈ వీధిలోనే' అన్నాడు అతను.

'ఎన్నాళ్ళనుంచి?' అన్నాడు తను.

'నాలుగేళ్ళయింది.'

'అలాగా' అని 'చూడండి!' అంటూ వీధిమూలలో ఉన్న కిళ్ళీకొట్టు చూపెడుతూ 'మీరు ఆ కొట్టుకు వెళ్ళి ఒక్క పైసా వొక్కపొడి పొట్లాం అరువు మీద తీసుకు రండి' అన్నాడు.

ప్రాక్టీసు పెట్టిచూడు

'ఆ కిళ్ళీకొట్టువాడు అరువియ్యడండీ' అన్నాడు.

'ఒక వీధిలో ఉంటూ అప్పుడప్పుడు ఒకరి ముఖాలు మరొకరు చూసుకుంటున్నా వాడు ఒక్క పైసా వొక్కపొడి పొట్లాం మీకు అరువివ్వడానికి నమ్మడే! అలాంటిది యిదివరకెన్నడూ మీ ముఖం చూడలేదు. మొదటిసారి కలుస్తున్నాను. నేను నాలుగు రూపాయలు అరువు యివ్వాలంటున్నారే! యిదేం అయినా బాగుందా?' అంటూ తీక్షణంగా అడిగేడు.

అతని ముఖం పేలవంగా తయారయింది. మారు మాట్లాడకుండా జేబులోంచి నాలుగు రూపాయలు తీసి బల్లమీద ఉంచి, లేచి వెళ్ళిపోయేడు అతను.

జేబులో డబ్బు ఉంచుకొని కూడా వీళ్ళు యివ్వడానికి వెనకాడ్తారే!! అని ఆశ్చర్యపోతూ కదలిక లేకుండా కుర్చీకి అతుక్కుపోయేడు.

ఏడుగంటలకు వరహరి వొచ్చి 'ఏం డాక్టరూ ఏం అంటుంది మావీధి?' అంటూ అడిగేడు.

'ఏంలేదండీ, బాగానే ఉంది.'

'ఎందుకు బాగుండదూ, ఆ పొరుగువీధి డాక్టరికి డబ్బు ఖర్చుపెట్టి పెట్టి వీళ్ళకు బుద్ధి వొచ్చిందిగా. అయినా నాకు తెలియక అడుగుతాను. అదేం దోచుకోవడం? యిలా దోచుకొని ఏంచేద్దామని? ఉన్న ఒక్క కొడుకూ చదువూ సంధ్యాలేక జులాయి వెధవలా తయారయేడు. ఆ కూతురుంది చూసేవూ! అది చెడుతిరుగుళ్ళు పట్టింది. అందర్నీ పీడించి పిప్పిచేసిన పాపం యిలా కొట్టింది. అయినా మారుతాడా, మారడు. నర్సింగ్ హోమ్ కడ్తాడట, ఇన్నాళ్ళూ ఆడినట్టు కాదు. ఇక ఆడమను ఆటలు...' అంటూ ప్రక్కవీధి డాక్టరు గురించి అలా అడగకుండా చెప్పుకుపోతూండే వరహరితో 'పోనీండి, ఎవరి పాపాన వాళ్ళుపోతారు. మనం యింకొకళ్ళను ఎందుకు ఆడిపోసుకోవడం?' అంటూ మెల్లగా మందలించేడు.

'నువ్వు ఎవరి గురించీ చెడు వినదలచుకోనివాడిలా ఉన్నావే' అని 'డాక్టరూ యీ మోకాళ్ళ నొప్పులకు ఏవైనా బిళ్ళలుంటే యివ్వు. చాలా బాధ పెట్టేస్తున్నాయి.'

రెండు మాత్రలు యిచ్చేడు.

అతను లేస్తూ 'చుట్టుప్రక్కల వాళ్ళంతా నీ గురించే మాట్లాడుకుంటున్నారు. వాళ్ళ ఉత్సాహం చూస్తే నీదగ్గరికే వొచ్చేలా కనిపిస్తున్నారు. కాని డాక్టరు దగ్గరికి బాధలేకుండా రాకూడదే! అందుకే వాళ్ళకు బాధ వచ్చేదాకా మనం ఓపికగా ఉందాం' అంటూ ఒక చిరునవ్వు నవ్వి బయలుదేరేడు వరహరి.

* * *

తను తొమ్మిదిలోపే యింటికి చేరేడు. ఆరోజు బస్సు వెంటనే దొరికింది కాబట్టి. యింట్లో విమల చాలా ఉషారుగా కొత్త కళతో వెలిగిపోతూ కనిపించింది. బావిదగ్గర

వి. ను. ల. — బరంపురం

మేం గుర్తున్నామా?

ఎలా మరిచిపోతాను? సాధారణంగా ఒకసారి పరిచయం ఏర్పడిన ముఖాలు నేను మరిచిపోను. మీ మీ ధ్యాసలలో మీరు సర్దుకుపోతున్నారన్న మాట. గుడ్. విసుగు తెచ్చుకోకుండా గడిపితే ఎక్కడైనా— ఏ వుద్యోగంలోనైనా— ఏ చదువులనైనా బాగానే వుంటుంది— చివరికి సంసారంలో కూడా! సో, బి హ్యాపీ. అదే నా కోరిక.

జి. బి. ఆర్. — అడయారు

గాడిద గుర్రంస్థాయికి, కాకి కోకిల స్థాయికి రావాలనుకోవడం— స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు అని తమజాతి మొరగడం ప్రకృతికి విరుద్ధం— ఏమంటారు?

చిత్తం. మానవజాతిలో 'నాలుక్కాళ్ళ' తత్వం ప్రదర్శించే తమ బోంట్లు ఉన్నప్పుడు — మీకు అన్నీ విరుద్ధంగా కనబడ్డంలో వింతేముంది?!

వి. పి. ఎల్. — పగానేపల్లి

ఆకర్షణకు మరోపేరు ప్రేమ అని చదివాను.

ఆకర్షణ ప్రేమకు దారితీయవచ్చునేగాని, ఆకర్షణే ప్రేమకాదు.

డి. ఎస్. ఆర్. — వంగారెడ్డి

ఇంతకూ మీ మనస్తత్వం ఏమిటో నాకర్థం కాలేదు.

పాపం! ఎంత కష్టం వచ్చిందండీ మీకు!

యి. యి. వి. ఎమ్మిగనూరు

సత్యం ఎలాంటి దంటారు?

కనపడని నిప్పులాంటది.

చిగురుటాకుపై మంచు చుక్కవలె నీ జీవితాన్ని కాలం అంచున నర్తించనీయరాదా? టాగూరు వ్యాఖ్య వివరిస్తారా?

వివరించడానికేముంది యిందులో — చిగురుటాకు — మంచు చుక్క కాలపుటంచు... అన్నీ తాత్కాలికతకి చిహ్నాలే కద. అంటే ఉన్నంతకాలం హాయిగా వుండమనే కదా.

నీళు. ఆమె వొంటరిగా తోడుతూంటే 'ఏంటి డిస్పెన్సరీ బోరు తప్పిందనా ఉత్సాహం' అంటూ అడిగేడు.

'అదేం లేదండీ' అంటూ ముఖాన్ని తిప్పుకుంది.

'అదికాకపోతే మరేంటి కారణం?' అంటూ ఆమె చేతిలోంచి తాడుని తీసుకున్నా, చెప్పేదాకా నీపని చేయనియ్యను అన్న ధోరణిలో.

'చెబితే ఏంచేయిస్తారు ప్రజం[illegible]'

రాత్రి తోమ్మిదింటికి అన్ని పనులూ ముగించుకున్నారు. వాళ్ళ ఏర్పాటు చేసిన [illegible] నా దగ్గర ఉన్నది వొక్కటే తప

'వాళ్ళెండి మీరూ మీ సిగ్గు లేని మాటలూ' అని 'ఖాళీ చేతులు ఊపకుంటూంటే మీకు నేను వార్త చెప్పాలా అదేం కుదరదు' అంది.

'సరేలే చెప్పకు' అంటూ కాళ్ళూ చేతులూ కడుక్కొని వెనక్కి తిరిగి వెళ్ళబోతూంటే, 'కొంచెం బతిమాలి చెప్పించుకో కూడదా... చెప్పను అంటే పోనీ అని అలా వెళ్ళి పోవడమే'. 'సారీ, రాంగ్ మెడిసన్ వాడేను, అని దగ్గరకొచ్చి గడ్డాన్ని పట్టుకుని చెప్పు ప్లీజ్' అన్నాడు.

'ఊఁ నెల పీరియడ్ మిస్ అయిందండీ' అంది సిగ్గుతో ముఖం వాలిపోతూంటే.

'అది అసంభవం విమలా! మాత్రలు వాడుతూంటే, అది ఎలా జరుగుతుంది?'

'నేను మాత్రలు మానేసి రెండు నెలలు అయింది. మీరేగా అన్నారు మీ హౌస్ సర్జరీ అయింతర్వాత...'

తన పెళ్ళవగానే విమలను ఫామిలీ ప్లానింగ్ పిల్స్ మీద ఉంచేడు. అవి వాడుకొనే మొదటి రోజుల్లో రోజూ విమలతో పోరు పెట్టవలసి వచ్చేది. 'విమలా నేను యింకా స్టూడెంటుని, కుటుంబం మీద ఆధారపడి ఉన్నాను. నాకు తోడు నువ్వు, ఇద్దరికి ముగ్గురం అయ్యేమంటే ప్రతిచిన్న విషయానికి యింటిమీద ఆధారపడాలంటే...'

'అయితే ఏం చేయమంటారు?' అంది.

'నా చదువు పూర్తి అయి హవుస్ సర్జరీ అయిపోయేదాకా పిల్లు వాడు.'

'సరే! మీ హౌస్ సర్జరీ పూర్తయిన రోజు నేను వాడడం మానేస్తాను ప్రామిస్.' తను ప్రామిస్ చేసేడు. తన హౌవుస్ సర్జరీ పూర్తికాగనే భవిష్యత్తు ఏంటి? అన్న ఆలోచనలో తన ప్రామిస్ జ్ఞాపకం లేకుండా పోయింది. లేకపోతే యింకొన్ని రోజులు వాడమని ప్రామిస్ గడువు పొడిగించేవాడు.

'ఏంటి ముఖం యిష్టం లేనిదానిలా ఉంచుకున్నారేంటి?' అంటూ ప్రశ్నించింది.

'అదేం లేదు, నేను అనుకోలేదు...' మాటలు తడబడ్డాయి.

'మీ బదులు నేను అనుకుంటూంటే యిక మీరు కూడా ఎందుకు' అని 'పదండి అన్నానికి' అంటూ నీళ్ళ బకెట్ తో ఇంట్లోకి వెళ్ళింది.

తను అలా బావి దగ్గరే ఉండిపోయేడు.

'ఈ కాలంలో ప్రెగ్నెన్సీ అంటే చాలా కన్ లీ ఎఫైర్. ఆదాయమే సరిగా లేని రోజుల్లో యిదొకటా?' అనుకుంటూ నీరసంగా ఇంట్లోకి వెళ్ళేడు.

అన్నం ముందు కూర్చున్నా ముద్ద గొంతుక దిగటంలేదు పీరియడ్ మిస్ అయిందనగనే ఆకలి చచ్చిపోయింది. అది ప్రెగ్నెన్సీ కాకపోతే బాగుండును అనిపించింది.

'సుదర్శనం—విమలా—మీరిద్దరూ అన్నం ముందు కూర్చున్నట్టు కూడా మరచిపోయి నట్టున్నారే' అంటూ తండ్రి కదిలించేడు.

తను దృష్టి విమల వైపు సారించేడు. ఆమె కూడా అన్నం కెలుకుతుందే తప్ప తినటం లేదు. కాని తనకూ ఆమెకూ

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

కె — న్యూఢిల్లీ

ప్రేమించి పెళ్లి చేసుకున్నాం. నన్ను నా చదువులను గౌరవిస్తుందనుకున్నాను. ప్రతిసారి ఇంట్లో ఏదో గొడవలు. నాబాధ ఎలా రాయను? ఎంతకాలం ఈబాధ నేనామెతో— విడిపోవాలనుకుంటున్నాను. మీ సలహా.

సభ్యతలేని స్త్రీ పట్ల నాకు గౌరవంలేదు. అయినా భర్తయింటి వాళ్ళనేసరికి కుసంస్కారిగా ప్రవర్తించే ఆడదాన్ని ఎవరైనా ఎందుకు భరించాలి. ప్రేమించి పెళ్లి చేసుకున్నంత మాత్రాన— ఇంత దారుణమా? 'పడనితనం' కూడా విడాకులకీనాడు ముఖ్య ప్రాతిపదిక అన్నారు—అది మీలాంటి వారికి— దారి.

ఆనారా, ఖర్గపూరు

భగవంతుడు దృశ్యేంద్రియాలను యిచ్చినది సౌందర్యాన్ని తిలోకించటానికి అని ఆ సౌందర్యం స్త్రీ అని నా అభిప్రాయం అయితే— చూడడం దోషం కాదనుకుంటాను.

తప్పే— అందం చూడ్డం తప్పు కాదు, ఆ చూపులు 'ఒలిసి' చూసేట్టుంటే —అది మీ తిలోకించడం అనిపించుకోదు. అంతే.

శ్రీనాధ్, జనగామ

మీరు రాసిన మొదటి రచన?

సరిగ్గా జ్ఞాపకం లేదు!

పెన్నారు బోర్డు పై మీ అభిప్రాయం?

నా మెంబరషిప్ అయిపోగానే చెప్తాను!

నేటి అశ్లీల చిత్రాలపై మీ అభిప్రాయం?

మధ్య నా అభిప్రాయంతో పనేమిటి? తీసేవారిని చూసే మిమ్మల్ని అడగాలి— మేము!

ప్రసాద్, సూళ్ళూరుపేట

కొంతమంది అవినీతిగా లక్షలు ఆర్జించి, పది పైసలెక్కువ అడిగిన రిక్షా వాడిని గురించి హీనంగా బస్స్టాండు ఉపన్యాసాలిస్తుంటారు. వాళ్ళ కెలా చెప్పాలి?

మీరెం చెప్పక్కర లేదు. లక్షలార్జించినవాడు ఎప్పటికేనా నాయకుడైనా అవుతాడు నాయకులని తయారుచేసే వాడైనా అవుతాడు. అతనికి దన్నిచ్చి గెల్పించేదీ రిక్షావాళ్ళే అవుతారు. [illegible] బస్స్టాండు ఉపన్యాసం విలువ— ఇద్దరికీ తెలుసు. రెండూ తెలియంది మనకే!

బి. పి. ఆర్. పాలకొల్లు

మీరు భక్తితో రామకోటి రాస్తున్నారా?

అప్పుడే ఎందుకనిచూస్తున్నాను! సుహాయాస మరణం నాకు గ్యారంటీ అనిపిస్తోంది.

వి. ఎమ్. ఇల్లెందు కాలరీస్

నమ్మకద్రోహం చేసే వారిని ఏమనాలి?

నమ్మినవారిని కాక నమ్మని వారిని ద్రోహంచేయలేరు కదా, అని యీ మాటు జాగ్రత్తపడాలి.

పి. వి. బి హైదరాబాదు

అందర్నీ ఆకర్షించుకోవాలని, వ్యంగ్యంగా వేళాకోళంగా తోటి ఆడపిల్లలను నల్గురి ముందూ ఆట పట్టించి అల్లరిచేసే తుంటరి పిల్లలకి మీరిచ్చే అమూల్య సలహా?

ఎవరేనా మిమ్మల్ని అలా ఆటపట్టిస్తే ఉడుక్కోకుండా వుండడం నేర్చుకోమని.

జి. వి. ఎస్, పెనుమండ

ఇష్టమైన వాళ్ళని చూస్తే ముఖం విచ్చి పోతుందే, ఇష్టం లేని వాళ్ళని చూస్తే— ముఖం అలా మారి పోతుందేం?

అదే మానవ శరీరపు మెకానిజమ్ లోని మహా వింత. ఎవరూ చెప్పక్కర లేకుండానే రియాక్టు అవుతుంది!

ప్రాక్టీసు పెట్టిచూడు

భేదం— ఆమె కంచంలో అన్నం కొంచెమే ఉంది. తన కంచంలో అన్నం ఎప్పటిలాగే ఎక్కువగా వుంది. ఇంత అన్నం తినలేనని మొదటి ముద్ద తిన్న తర్వాత తెలిసింది తనకు.

తండ్రి కొన్ని రోజులనించి ప్రాక్టీసు గురించి అడగటమే లేదు. అతను యిదొక్కటే తప్పించి మిగతా విషయాలన్నీ మాట్లాడుతున్నాడు.

అతి కష్టంమీద అన్నం నోట్లో కూరుకోవలసి వచ్చింది— లేకపోతే తండ్రి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. చాలా శ్రమపడి కంచం ముందునించి లేచి మాతి దగ్గర చేయి కడుక్కుంటున్నాడు. ఇంతలో సన్నగా 'రక్షించండి' అన్న అరుపు చెవిలో పడింది. ఎవరో ఆడ గొంతుకలా అనిపించింది. తను గేటు ప్రక్క ఉన్న కర్ర అందుకుని పరిగెత్తేడు శబ్దం వొచ్చిన కొండలవైపు.

ఆ స్థలం అంతా రాళ్ళమయం. అయినా తనకు అలవాటే కాబట్టి నక్షత్రాల వెలుగులోనే పరిగెత్తగలిగేడు. కొద్ది దూరంలో ఎవరో పెనుగులాడుతూన్న అలికిడి. కాస్త దగ్గరగా వచ్చేడు. తెల్లగా చీరలా వుంది. తనకు అర్థం అయింది ఏం జరుగుతూందో. కర్ర ఎత్తి తెలుపు ఎదురుగా బలంగా మోదేడు. 'చచ్చేనురో!' అన్న అరుపూ, తర్వాత పరిగెత్తిన శబ్దం. తను అతను పరిగెత్తిన వైపు వెళ్ళేడు. కాని అతను కనిపించలేదు. ఆ చీకటిలో ఎత్తయిన రాళలో ఏ రాయి పక్కనించి తప్పించుకున్నాడో ఏమో? తను తెల బటలో ఉన్న ఆకారాన్ని సమీపిస్తూ 'ఏమండీ?' అంటూ పిలిచేడు.

ఆమెనించి ఏ సమాధానం లేదు.

తన ప్రక్కనించి మనిషి నడుస్తున్నట్టు అలికిడి అయింది. తిరిగి తను కర్ర ఎత్తబోతూంటే, 'నేను ఆమె భర్తనండీ' అంట్ూ గట్టిగా అన్నాడు తన వైపు నడుస్తూ ఎవరో.

తను 'విమలా టార్చి పంపించు' అంటూ అరిచేడు.

తన యింట్లోంచి టార్చి వొచ్చేలోపలే ఆ కాలనీలో వాళ్ళు కొందరు లాంతర్లతో టార్చిలతో వచ్చేరు. వొంటిమీద లంగా, జాకెట్ తో రాళ్ళమీద స్పృహపోయిన ఆమెను తన యింటికి తీసికెళ్ళి విమల చీర వొకటి యిప్పించి తర్వాత యిది ఎలా జరిగిందని ఆమె భర్తని అడిగేడు.

వాళ్ళు స్కూటర్ మీద వస్తూంటే తమ యింటికి రెండిళ్ళవతలవైపు గతుకులు, చీకటీ ఉన్నందువల్ల స్కూటర్ స్పీడు బాగా తగ్గించవలసి వొచ్చింది. అంత మెల్లగా నడిచే స్కూటర్ని ఎవరో యిద్దరు నేరో ప్రక్కనించి వొచ్చి పట్టుకుని, వాళ్ళని స్కూటరు మీద నించి లాగి వేరు వొక్కొక్క యీ కొండలవైపు లాక్కొచ్చేరు. తర్వాత సంఘటనలు తమకు తెలిసినవే.

తన తండ్రి తన్ను పోలీసు స్టేషనులో రిపోర్టు రాయించమన్నాడు వెంటనే.

మర్నాడు మునిసిపాలిటీలో ఎక్కువ చీకటి ఉన్న ప్రదేశాల్లో వీధి దీపాలు వేయించమని అప్లికేషను పెట్టమని చెప్పేడు.

(40వ పేజీ చూడండి)

శతాధిక వయోవృద్ధులు

సోవియట్ యూనియన్ మొత్తంలో గల 40 వేల మంది శతాధిక వృద్ధులను ఉక్రెయిన్ రిపబ్లిక్ లోని కీవ్ జెరొంటాలజీ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పరీక్షించారు. సోవియట్ యూనియన్ లో నిర్దిష్టమైన "దీర్ఘకాల జీవితం ప్రసాదించే మండలాలు" వున్నాయని యీ సంస్థ ప్రచురించిన గణాంక సమాచారం తెలుపుతూ వుంది. ట్రాన్స్ కకేషియా ప్రాంతాల్లో 50 శాతం మంది నూరు సంవత్సరాలకు పైబడి జీవిస్తున్నారు. సోవియట్ హయాములో యీ సంఖ్య రెట్టింపు అయ్యింది. సైబీరియా, సుదూర ఉత్తరాది, బాల్టిక్ రిపబ్లిక్కులు సైతం శతాధిక వృద్ధుల ప్రాంతాలయ్యాయి. ఎక్కువ మంది శతాధికులు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ, తమ శక్తి కొలది పని చేస్తూ వున్నారు. వారు పొగ త్రాగరు, మద్యం ముట్టరు. వీరిలో 8 శాతం మంది మాత్రమే మాంసాహారులు. మనిషి దీర్ఘకాలం బతికేలా చూసే పద్ధతుల గురించి ఆలోచించడానికి యీ వాస్తవాలు దోహదం చేస్తాయి.

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



'శివమెత్తిన సత్యం'లో కృష్ణంరాజు, జయసుధ

సినిమా విశేషాలు - జి. వి. జి.

బొమ్మల కొలువులో దేవుడు చేసిన తోలుబొమ్మలు

రాందాసు (చంద్రమోహన్) ఫ్యాక్టరీ స్థాపించడానికి బాంక్‌వారు లవ్వ మంజూరు చేశారు ఆ శుభసందర్భంలో అనాధుడైన తనకు చదువు

'దేవుడిచ్చిన కొడుకు'లో కృష్ణ



చెప్పించి. ఉద్యోగమిప్పించి. నేడు తానింతవాడవడానికి కారకుడైన దాదా (కాంతారావు)కు శాలువా కప్పి, పాదాలు తాకి ఆయన వద్ద ఆశీర్వాదం తీసుకోవాలని ఎంతో ఆనందంతో రత్నాలు (కవిత)తో బయలుదేరిన రాందాసు, కొట్టు ముందు జనం గుమికూడి వుండటం చూసి నిస్తుపోయాడు. అతను, రత్నాలు జనాన్ని తొలగించుకుంటూ లోపలికి పోయారు బల్లమీద పడుకోబెట్టివున్న దాదా ముసుగుతీసి, బావురుమన్నాడు రాందాసు "దాదా! నీ చేతులమీదుగా నాటి నారుపోసి పెంచిన మొక్క — పెరిగి పంటకొచ్చే సమయానికి కంటితో చూడకుండానే వెళ్లిపోయావు నేను దురదృష్టవంతుడ్ని, దాదా! దిక్కులేనివాడ్ని," అంటూ పాదాలమీద పడి విలపించాడు

రత్నాలు కన్నీళ్ళు తుడుచుకుంటూ, "ఏడ్వబోకు దాదా బతికుండగా ఏ ఒక్కళ్ళు ఏడ్చినా వూరుకునేవాడు కాదు చచ్చిపోయినా అంతే," అంది

రాందాసు ఏడ్పు దిగమింగి, శాలువాను దాదాకు కప్పాడు.

ఎన్ ఎస్ మూర్తి సమర్పణలో వాశిరాజు ప్రకాశం నిర్మించిన అప్సర ఆర్ట్స్ "బొమ్మల కొలువు" వన్నెల చిత్రానికి కొమ్మినేని దర్శకుడు.

సీతే రాముడైతే....? లో కృష్ణ ప్రయోగం

"రాముా, నువ్వెలా వచ్చావురా ఇక్కడికి ?" అడిగాడు కృష్ణ (శ్రీధర్).

"ఎలాగో వచ్చానుగాని, ఏమిట్రా నువ్వు చేస్తున్న పని ?" అన్నాడు రాము (శంకర్‌నాగ్)

"చచ్చిపోయిన మనిషిని బ్రతికించడానికి ప్రయత్నిస్తున్నాను మాత్రలూ, ఇంజెక్షన్‌లూ ఇచ్చే వైద్యం నాకు సంతృప్తినివ్వటంలేదు ప్రపంచంలో ఎవ్వరూ సాధించలేనిది నేను సాధించాలిరా !"

"ఏదో సాధించాలని జీవధర్మాన్నే ధిక్కరిస్తావా ? మట్టితో తయారైన శరీరం మట్టిలోనే కలిసిపోవటం ధర్మం."

"ఒరేయ్, పిచ్చివుల్లయ్యా ! చంద్రుడు నీలాంటివారికి దేవుడు నాలాంటివారికి పరిశోధనా వస్తువు ఆక్కడి శిలలు, మట్టి తీసుకొచ్చి ప్రయోగాలు చెయ్యటంలేదా ?"

"ఆ సృష్టి రహస్యం తెలిసినవాడు ఆ దేవుడొక్కడేరా అతనికితప్ప మరెవ్వరికీ ఈ జనన మరణ రహస్యాలు తెలియవురా నీది వృధాశ్రమ "

"పొరపాటు స్త్రీ పురుషుల కలయిక లేకుండానే ఈనాడు పసిబిడ్డను సృష్టించగలుగుతున్న సైన్సు — రేపు ఏదో ఒక రోజున మనిషికి మరణం లేకుండా చేయగలదు ఆ దేవుడ్నే మరిపించగలదు "

"ఇహ నీకు చెప్పటం అనవసరం నీ ఇష్టమొచ్చినట్లు చేసుకో !" అన్నాడు రాము ఎటూ రుసూ

కృష్ణ అచేతనుడయ్యాడు

జి డి ప్రసాదరావు, పి శశిభూషణ్ నిర్మించిన శ్రీ సాంధీ స్టూడియోస్ - "సీతే రాముడైతే" వన్నెల చిత్రంలో జయసుధ, ప్రభాకరరెడ్డి, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, గోకిన రామారావు, కె వి. చలం, రాజనాల, ప్రభాకర్ పాల్గొన్నారు బోయిన సుబ్బారావు దర్శకుడు

'త్రిలోక సుందరి'లో





'నాయకుడు వినాయకుడు'లో జయలలిత, అక్కినేని

నాయకుడు — వినాయకుడు లో అల్లుడి కాళ్ళు కడిగిన వినాయకరావు

నమ్మినబంటు విశ్వాసరావు (పి ఎల్ నారాయణ)తో తండ్రి వినాయకరావు (రావుగోపాలరావు) రావడం చూసి వసంతి (జయలలిత) భ్రాంతిపోయింది "డాడీ! మీరా?"

"అవునమ్మా! నాకొక్క మాటయినా చెప్పకుండా నువ్వు అత్తవారింటికి వచ్చేశావు సరి, నా బాధ్యతలు, ముచ్చటలు కొన్ని వుంటాయి కొంచెం అల్లుడుగార్ని లేపుతావా? అల్లుడుగారూ! అల్లుడుగారూ!"

అల్లుడు చిరంజీవి (ఏ ఎన్ ఆర్) మెల్లగా లేచి కూర్చుంటూ, "మీరా! పొద్దున్నే ఇలా వచ్చారేమిటి?" అన్నాడు నివ్వెరపోతూ

"అదంతా తర్వాత చెప్తాను ముందీ వెండి పళ్ళెంలో తమ కాలు పెట్టండి అమ్మాయిని మీరు గాంధర్వ వివాహం చేసుకున్నారు కాని, మీ కాళ్ళు కడిగి కన్యాదానం చేసే పుణ్యం నాకు దక్కలేదు పండితుల నడిగాను ఆ ఫలం దక్కాలంటే, ఆరునెలలు అల్లుడిగారి కాళ్ళు విడవకుండా కడగాలని చెప్పారు తమరు కాదనకండి"

"అమ్మో! ఆరునెల్లే! అసలే నా పాదాలు సున్నితం"

"అలా అంటే మీ ఇంటి ముందే నిరాహారదీక్ష చెయ్యాల్సివస్తుంది"

విశ్వాసరావు అందుకుంటూ, "ప్రోసి రేపే నిరాహారదీక్ష చేద్దాం. అంటే, రాత్రి భోంచేసి తెల్లారేదాకా నేను కూర్చుంటాను తోడుగా జనరంజని—" అన్నాడు - "నోర్ముయ్!" అని అతని పై సుద్దెర్ర చేసి, అల్లుడితో "అల్లుడుగారూ! ఫైనల్‌గా చెబుతున్నాను నామాట కాదనకండి," అని వినాయకరావు దాదాపు ప్రాధేయపడ్డాడు

"ఏమండీ! మా నాన్నగారు అడుగుతున్నారు ఈసారి కాదనకండి," అంటూ వసంత సిఫారస్ చేసిందికూడా

"నీవు చెబుతున్నావ్ కాబట్టి ఒప్పుకుంటాను," అని చిరంజీవి అనడమే తడవుగా "పాయ్ నీళ్ళు, విశ్వాసం! చుక్క చుక్క కింద పడకుండా పట్టుకురా పళ్ళెం," అన్నాడు విశ్వాసరావు పరమానందంతో.

అనుమోలు వెంకటసుబ్బారావు నిర్మించిన "నాయకుడు — వినాయకుడు" వర్ణ చిత్రానికి కె ప్రత్యగాత్మ దర్శకుడు

మోహన్‌బాబు, సాక్షి రంగారావు



"త్రిలోకసుందరి"

"ఇటీవల హొగెనకల్ పరిసరాలలో కొన్ని నృత్యాలను చిత్రీకరించాం," అన్నారు పింజల సుబ్బారావు. ఈయన నిర్మించే పి. ఎస్. ఆర్. పిక్చర్స్ "త్రిలోకసుందరి" వర్ణ చిత్రంలో దీప, నరసింహరాజు నాయికా నాయకులు. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వెలిపే తొలి జానపద చిత్రమిది. సి. నారాయణరెడ్డి గీతాలకు ఎం. ఎస్. విశ్వనాథం బాణీలు కూర్చారు. హెచ్. ఎస్. వేణు ఛాయాగ్రాహకుడు.



'... అప్పన్న'లో జయప్రద

"నాగమల్లి"

దేవదాస్ కనకాల దర్శకత్వం వహించే వి ఆర్ ఇంటర్నేషనల్‌వారి పై వర్ణ చిత్రానికి నవంబర్ 26న జెమినీలో పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది భాస్కర్ వర్మ నిర్మించే ఈ చిత్రంలో తెరముందు - చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, వంకాయల, రాళ్ళపల్లి, సాక్షి రంగారావు, పి ఎల్ నారాయణ, రావి కొండలరావు, దీప, జయమాలిని, రాజేశ్వరి, పద్మ, సుజాత, శివరంజని, నీలిమ తెరవెనుక — బంధ్యాల, వేటూరి సుందరరామమూర్తి, ఎమ్వియల్, శ్రీనివాస్, రాజన్ — నాగేంద్ర, ఆర్ ఎం భల్లా, తార, తోట, రవీంద్రబాబు, పాణి, సత్యనారాయణ, కోటేశ్వరరావు, బాబి కృపి చేస్తారు



'కాళరాత్రి'లో లత

సినిమా

"మంత్రాలయ రాఘవేంద్రమహిమ"

రాఘవేంద్రస్వామిగా రామకృష్ణ, ఆయన సతి సరస్వతిగా చంద్రకళ, గురువు సుధీంద్ర తీర్థులుగా రమణమూర్తి, అప్పంచార్యులుగా ఉదయకుమార్‌తోపాటు ధూళిపాళ, మంజుభార్గవి, హేమాచౌదరి ఈ చిత్రంలో నటిస్తున్నట్లు తెలిపారు నిర్మాతలు ఆర్ ఎల్ ఎన్ విజయనగర్, లక్ష్మి విజయనగర్ "ఈ బోధప్రద, భక్తిదాయక చిత్రం కోసం 25 భారీ సెట్లు వేశాం," అన్నారు డైరెక్టర్ ఎం ఆర్ నాగ్ జయశ్రీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్‌వారి ఈ వన్నెల చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో తయారవుతోంది. మరాఠీ - హిందీ రంగస్థల నటుడు విక్రమ్‌గోఖలే — శివాజీ పాత్ర ధరిస్తున్నాడు ధర్మరాజ్యాన్ని ప్రతిష్ఠించమని, దాన్ని సంరక్షించడానికి ధర్మయుద్ధం చేయమని శివాజీకి బోధిస్తారు రాఘవేంద్రస్వామి మైసూరు ప్రీమియర్ స్టూడియోలో ఉడిపి శ్రీకృష్ణదేవాలయం సెట్, కావేరీనదీ తీరంలో కుంభకోణం మఠం సెట్టు, రాఘవేంద్రస్వామి కైవల్యం పొందిన సెట్టు వేశారట చిత్రీకరణ పూర్తయ్యేవరకు ఈ యూనిట్‌లోని వారందరూ కటిక నిష్ఠతో ఉండడం ఎంతైనా ప్రశంసనీయం తెలుగు వర్షన్ సంక్రాంతికి విడుదల చేయదలచినట్లు ఎగ్జిక్యూటివ్ నిర్మాత, ఛాయాగ్రాహకుడు వారణాసి వెంకట్ చెప్పారు సముద్రాల సంభాషణల కర్త, వైణిక సార్వభౌమ చిట్టిబాబు సంగీత దర్శకుడు.

ఇతర ప్రయోజనముల కొరకు రాబోయే అడ్వర్టైజ్ మెంట్ చూడండి.

సినిమా



'మూగకు మాటొస్తే'లో
జయసుధ, మురళీమోహన్

లక్ష్మి తలచుకుంటే....

లక్ష్మి (జయచిత్ర) ఆ ఆఫీసులో పని చేస్తోంది సహోద్యోగి రవి (మిశ్రో) వచ్చి, 'గుడ్ మార్నింగ్, లక్ష్మి! లక్ష్మికి రవి గుడ్‌మార్నింగ్ చెప్పకుంటున్నాడు,'' అన్నాడు రన్నింగ్ కామెంటరీలా

'గుడ్‌మార్నింగ్! అరెరే! అయ్యో ఏమిటలా అయిపోతున్నారు? వికారంగా ఉందా?''

'ఏమిటో – మీతో ఏకాంతంగా మాట్లాడాలంటే నాకు మీరు అవకాశమివ్వడంలేదు ఇది మాట అరవై రెండో పువ్వు,' అన్నాడు నాజూకుగా ఒక పువ్వును అందిస్తూ

''మాట అరవై రెండు అయ్యో, యింక ఆలస్యంచేస్తే లాభంలేదు ఇవాళ సాయంత్రం ఆయిదున్నరకి రామకృష్ణా బీచ్‌లో కలుసుకుందామా?'' అంది లక్ష్మి. అలాగే రాజు (ప్రసాద్) అనే మరో ఉద్యోగిని సాయంత్రం ఆరు గంటలకు సన్ అండ్ సీ హోటల్లో కలుసుకోమంది పక్కనున్న టైపిస్ట్ తెల్లబోయి చూస్తుంటే, ''ఏమిటే అలా తెల్లబోతున్నావు? ఇంతమంది మనల్ని మూకవుమ్మడిగా ప్రేమిస్తుంటే – ఆనందంగాలేదే?'' అంది మజాలెగరేస్తూ ఇంతలో మోహన్ (హనుమంతరావు) ''గుడ్‌మార్నింగ్, లక్ష్మి!'' అంటూ వచ్చాడు

''చాలా శ్రమపడి ఆఫీసుకు వచ్చాం మాంచి స్ట్రాంగ్ కాఫీ తెప్పించు, బాబూ!'' అంది లక్ష్మి

''తెప్పించడమా! నో–నో వీల్లేదు నేనే స్వయంగా తెస్తాను ఇంతకాలం గాలన్లకొద్దీ కాఫీ తెచ్చాను ప్రేమగా నా చేత్తో నీకిచ్చాను ఇవాళయినా నీ మనసులో మాట చెప్పకపోతే, కత్తితో పొడుచుకు చచ్చిపోతానులే,'' అన్నాడు మోహన్

''నీ ముహూర్తం కూడా ఇవాళేనా? సరే! ఇవేళ సాయంత్రం సరిగ్గా ఏడుగంటలకు స్కాండల్ పాయింట్ దగ్గర... ఓ–కే?''

''ఏమిటే, అంత ఆలస్యంగానా?''

''కత్తులూ పొడవడాలూ అంటున్నావుగా? చీకటిపడితే, సౌకర్యంగా వుంటుందని–''

''బబ్బబ్బలే జోక్... వస్తా,'' అంటూ మోహన్ కాఫీ తేవడానికి వెళ్లగానే లక్ష్మి విరగబడి నవ్వింది

బి వి ప్రసాద్ దర్శకత్వంలో లక్ష్మణప్రసాద్ నిర్మించిన అశ్విని చిత్ర ''లక్ష్మి'' వన్నెల చిత్రంలో చక్రపాణి, పి ఎల్ నారాయణ, కె. వి చలం, విజయరాణి, అన్నపూర్ణ, కె వి లక్ష్మి, రాజ్యలక్ష్మి, శైలజ, విజయలక్ష్మి, గెస్ట్‌లుగా జగ్గయ్య, నూతన్‌ప్రసాద్, అల్లురామలింగయ్య పాల్గొన్నారు గొల్లపూడి మాటలు, కొసరాజు, సి నారాయణరెడ్డి, వేటూరి గీతాలు రాశారు ఆర్. రామారావు ఛాయాగ్రాహకుడు బ్రహ్మానందరావు నిర్వహణలో ఎ నాగేశ్వరరావు సహనిర్మాత

బడాయి బసవయ్యలో పెద వద్దయ్య లడాయి

''చిన్నప్పట్నుంచీ నీకు చాకిరీ చేసినందుకు నువ్వు నాకు చేసిన మర్యాదేంటి? అల్లుడు అవలేకపోయినా – కనీసం మేనల్లుడవలేకపోయావ్! పైగా, పాలేరని బిరుదిచ్చావ్ చాలా సంతోషం,'' అన్నాడు బాధతో కృష్ణయ్య (చంద్రమోహన్)

''బేబికి ఇష్టంలేని పెళ్ళి ఎట్లా చెయ్యమంటావ్?'' అన్నాడు బడాయి బసవయ్య (నూతన్‌ప్రసాద్)



'అదృష్టవంతుడు'లో
రావుగోపాలరావు, జ్యోతిలక్ష్మి

''బేబంటే నాకూ ఇష్టంలేదు మా అమ్మ చచ్చిపోతూ ఆ కోరిక కోరిందని, నువ్వు బతుకుతున్నదే మా ఇద్దరి పెళ్ళి చూట్టం కోసమని తెలిసి - నీకోసం, చచ్చిపోయిన మా అమ్మకోసం - బేబంటే ఇష్టమని చెప్పానే కాని, బేబిని చేసుకోవాలని నేనెప్పుడూ అనుకోలేదు''

''నా మేనల్లుణ్ణి - నేను మాత్రం కాదనుకుంటానా? మన గొర్రెల బసవయ్య కూతురుందిగా? దాన్నిచ్చి చేద్దాం,'' అని బడాయి బసవయ్య అనేసరికి పక్కనున్న పెదవద్దయ్య (పి ఎల్ నారాయణ)కు కోపం ఆగిందికాదు ''నోరు ముయ్యరా! నా మనవడి పెళ్ళి మీరెవ్వరూ చెయ్యనక్కర్లేదురా! నేనే చేస్తా నీకంటే గొప్ప సంబంధం తెచ్చి చేస్తా ఆడెవడో సదువుకున్నాడనేగా బయట సంబంధం తెచ్చుకున్నావు? ఒరేయ్, మాత్తావుండు బంగారంలాంటి సంబంధం తెచ్చి, నీ కూతురు పెళ్ళి కంటే ఒక నిమిషం ముందే – అదే పందిట్లో నా మనవడి పెళ్ళి చెయ్యకపోతే నేను పెదవద్దయ్యనే కాదురా రారా, మనవఁడా!'' అంటూ కృష్ణయ్యను లాక్కొని పెదవద్దయ్య కోపంగా వెళ్ళిపోయాడు బడాయి బసవయ్య నిర్ఘాంతపోయాడు

గుండా సత్యనారాయణ సమర్పించే శ్రీ శక్తి చిత్ర ''బడాయి బసవయ్య'' వన్నెల చిత్రాన్ని బోయిన సుబ్బారావు దర్శకత్వంలో బొప్పన సోమేశ్, వి ఎస్ ప్రకాశరావు నిర్మించారు పరుచూరి రచయిత చక్రవర్తి సంగీత దర్శకుడు కె ఎస్ మణి ఛాయాగ్రాహకుడు ★

'శంకరాభరణం'లో రాజ్యలక్ష్మి, చంద్రమోహన్





శ్రీసారథి స్టూడియోస్
సీతే రాముడైతే!
కలర్
దర్శకత్వం:
బోయిన సుబ్బారావు
నిర్మాతలు:
జి.డి.ప్రసాదరావు
పి.శశిభూషణ్
మాటలు:పరుచూరి
సంగీతం:సత్యం
కెమెరా:పి.దేవరాజ్
నవయుగ
VEEKAY

షాక్

దేశెట్టి కేశవరావ్



"టెలిగ్రాం, సార్!" అనగానే హై జంప్ చేసేవాళ్ళలా అంతెత్తు ఎగిరి, తిరిగి యీ భూప్రపంచకంమీదికి పడేవాళ్ళు చాలామంది వున్నారు అలాంటివాళ్ళలో ముఖ్యుడు శశిధర్. ఈ తరహా మనస్తత్వాన్ని వివరించమని అడిగితే ఇంగ్లీషువాళ్ళు టెలిగ్రోఫోబియా అనీ, హిందీ వాళ్ళయితే తార్‌భీతి అనీ, తెలుగు మనస్తత్వ శాస్త్రజ్ఞులయితే 'తంతీ భయం' అనీ అనొచ్చునేమో!

ఆ రోజు ఆఫీసయిపోయాక కాంటీనులో యింత కతికి, గదికి వచ్చి నడుం వాల్చారు శశిధర్, అతడి మిత్రుడు రాజూను. ఆఫీసు వేళల మార్పువల్ల యీమధ్య వాళ్ళకి యింట్లోనే హాయిగా పడుకోవడం సాధ్యం అవుతున్నది. పర్సనల్ రిజిష్టరులో ఆఫీసరుకు తెలియకుండా మార్పులెలా చెయ్యాలో ఉదాహరణలతోసహా శశిధర్ వివరిస్తోంటే వింటున్నాడు రాజు. ఇంతలో తలుపు చప్పుడయింది.

"ఎవరో వచ్చినట్టున్నారు చూడరా!" అనేసి రాజు మంచినీళ్ళు తాగడానికి లోపలి గదిలోకి వెళ్ళాడు. రాజు తిరిగి వచ్చేసరికి శశిధర్ అచేతనంగా నేలన పడివున్నాడు.

"ఏంజేశావయ్యా?" కోపంగా పోష్టుమాన్‌ని చూస్తూ అతడి దగ్గరకి పరిగెత్తాడు రాజు. ముక్కుపై జారిపోతున్న కళ్ళజోడుని ఎగదోసుకుంటూ విచిత్రంగా అతణ్ణే చూస్తున్న మెసెంజర్, ఆ మాటలకి రాజువేపు తిరిగాడు.

"నేనేం చెయ్యలేదు సార్! టెలిగ్రాములు వచ్చాయండీ అన్నాను. ఇలాగయ్యారు" అన్నాడు ఆ మెసెంజర్ ఆందోళనగా.

"టెలిగ్రాములా?" రాజు తీక్షణంగా ప్రశ్నించాడు.

"అవునండి!"

"ఎన్నున్నాయి?"

"మూడండీ!"

"ఆఁ! చూశావా! అదీ సంగతి! మావాడికి కాస్త టెలిగ్రోఫోబియా వుందిలే!" అన్నాడు రాజు, అసలు విషయం తెలిసిన తర్వాత.

"ఎంత మాట!" అన్నాడు మెసెంజర్.

"దాన్నే అచ్చమైన హిందీలో చెప్పాలంటే తార్‌భీతి అనొచ్చు" అని రాజు వివరించాడు.

"బాగా శలవిచ్చారు!" అన్నాడు మెసెంజర్ కాయితాన్ని తీస్తూ.

'అదే ఆంధ్ర మనస్తత్వజ్ఞులయితే తంతీ భయం అంటారేమో!" అన్నాడు రాజు.

"ఉన్నమాటన్నారు! నాకెంతో నచ్చింది!" అన్నాడతను. "మీరైనా యీ టెలిగ్రాములు తీసుకోండి. నేను యింకా యిద్దరి బీట్లు చూసుకోవాలి!" అని రాజుకి కాయితాన్ని అందించాడు. రాజు ఆ కాయితంమీద సంతకాలు చేసి, టెలిగ్రాములు తీసుకున్నాడు.

మెసెంజరు వెళ్ళిపోయాక టెలిగ్రాములు చింపి చదివాడు రాజు. అవి పెళ్ళిళ్ళ వేటకి సంబంధించినవి. శశివాళ్ళవాళ్ళే యిచ్చారు.

ఇంతలో శశిధర్ కదిలాడు. "రేయ్ శశీ! లేవరా!" అని రాజు వాణ్ణి కుదిపాడు.

"వారే రాజా!" అని ఏడుపుమొహంపెట్టి రాజు చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు శశిధర్.

"ఏడుస్తావెందుకురా, పిరికిశుంఠా! నీకు మూడు టెలిగ్రాములొచ్చాయి... భయపడకు! అన్నీ పెళ్ళిళ్ళ యింటర్వ్యూలని గురించినవే! లేచి కూర్చో, చెప్తాను!" అన్నాడు రాజు.

శశి కోలుకుని లేచి కూర్చున్నాడు. "ఏమిటి విశేషాలు, చెప్పు!" అనడిగాడు.

"చూడు, యిది మీ మేనమామ యిచ్చింది. ఇంటర్వ్యూ యిరవై ఏడోతేదీన ఏర్పాటు చేసాడట. ఇక యిది, మీ బాబాయి యిచ్చింది. ఇరవై రెండున — అంటే మర్నాడు — వాళ్ళ వూళ్ళో పెళ్ళిచూపులట. ఈ చివరిది మీ పెదనాన్నగారిచ్చారు ఇరవైనాలుగున వాళ్ళ వూళ్ళో అమ్మాయిని చూసుకోవాలట!" అన్నాడు రాజు.

"నిజంగా?" అనడిగాడు శశి.

"కావలిస్తే నువ్వే చదువుకో! ... యిక బయలుదేరు, బస్సుకి టయిమవుతోంది!" అన్నాడు రాజు.

"నేనా?" అన్నాడు శశిధర్.

"అదేమిటూ వెర్రి?" అనడిగాడు రాజు.

"నువ్వు రాకుండా నేనెలా వెళ్ళేదిరా?" అన్నాడు శశి. "నాకు పెళ్ళి వద్దు మొర్రో అంటే వినకుండా, కాస్తన్నా దయలేకుండా యిలా వైర్లమీద వైర్లిస్తున్నారు," అన్నాడు.

"బాగుంది. ఏదో సామెత జెప్పినట్టు వాళ్ళు నీమీద దండెత్తుతుంటే నువ్వు నామీద దండెత్తుతున్నావేం?" అన్నాడు రాజు.

"నువ్వేలాగైనా అనుకో! నువ్వు వచ్చావంటే ఎలాగో నేనీ గండాలు తప్పించుకుంటాను" అన్నాడు శశి.

"ఇది మరీ బావుంది. వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్ళి చెయ్యమన్నారుగానీ, యిలాగా చెడగొట్టమనలేదు. ఎంతో పాపం!" అన్నాడు రాజు.

"బాబ్బాబు! అలాగనకు. ఇది పాపంగాదు, పుణ్యం. ఎలాగో యీ పుణ్యంకట్టుకో!" అన్నాడు శశి.

"చూద్దాంమరి! నువ్వంతగా అడుగుతుంటే తప్పుతుందా! పద!" అన్నాడు రాజు.

శశిగాడి బాబాయి వాళ్ళ వూరి కెళ్ళేసరికి సాయంత్రమైంది. రాత్రి అక్కడ విశ్రాంతి తీసుకుని ఉదయాన పెళ్ళిచూపులకి బయల్దేరారు. "కుర్రాళ్ళు! మీరెళ్ళిరండి!" అన్నాడు శశి వాళ్ళ బాబాయ్

"అదెలాగండీ, పెద్దలు మీరులేకుండా ఎలాగ?" అన్నాడు రాజు.

"అదేంలేదోయ్! ఈ తతంగమంతా ఒక ఫార్మాలిటీ. వాళ్ళు మనకి బాగా తెలిసినవాళ్ళేను. ఊరికే అలా ఫ్రెండ్సు యింటికి వెళ్ళొచ్చినట్టు వెళ్ళిరండి. పెద్ద పట్టింపులూ అవీ పెట్టుకోకుండా అమ్మాయిని చూసిరండి. నచ్చితే మిగతా విషయాలు తర్వాత చూసుకుందాం!" అన్నాడాయన.

తప్పదుకాబట్టి ఇద్దరూ బయలుదేరారు. అసలు ఈ బాబాయి అంటే శశికి గొప్ప గౌరవం. శశి చిన్నప్పుడే తలిదండ్రులు పోతే, వాడికి విద్యాబుద్ధులు చెప్పించి, ఓ ఉద్యోగంలో వేసి పురుషుడిగా నిలబెట్టింది ఈయనేనట. అందుకే ఆయన మాటంటే గొప్ప గురి శశికి.

అయితే ఈ కారణంవల్లనే రాజు గొప్ప యిరకాటంలో పడ్డాడు. శశికి ఈ అమ్మాయి నచ్చలేదని ఎలాగా చెప్పడం అని ఆలోచనలో పడ్డాడు రాజు.

మొత్తానికి పెళ్ళివారిల్లు సులభంగానే కనుక్కోగలిగారు. గేటు ముందు నిలబడి "రమణరావుగారూ!" అని రెండుసార్లు పిలిచాడు రాజు. ఎవ్వరూ పలకలేదు. తలుపు గొళ్ళెంవేసి వుండకపోవడం గమనించి, తలుపుతోసుకుని గుమ్మం వద్ద నిలబడి "రమణరావుగారూ!" అని పిలిచాడు.

కాసేపటికి ఒక వృద్ధురాలు వచ్చి "రండి నాయనా! కుర్రాడు ఇంట్లో లేడు! యిప్పుడే వస్తాడు. కూర్చోండి!" అంది.

ఇద్దరూ గదిలోకి అడుగుబెట్టారు. గదంతా అస్తవ్యస్తంగా వుంది. కుర్చీల మీద బట్టలు వేళ్ళాడుతున్నాయి. "ఈ ముసలామె కూర్చోమంటుంది. ఎక్కడ కూర్చోవడం?" అన్నట్టు మిత్రులిద్దరూ ఒకళ్ళొకరు చూసుకున్నారు.

"పట్టింపులేవీ పెట్టుకోవద్దన్నాడు మీ బాబాయ్!" అని రహస్యంగా మిత్రుడికి చెప్పాడు రాజు.

"మీరెందుకొచ్చినట్టో!" అనడిగింది ముసలమ్మ జనాంతికంగా.

"చలమయ్యగారు పంపించారండీ!" అన్నాడు రాజు తికమకగా. ఆవిడ ప్రశ్నకి జవాబు చెప్పడానికి యింతకంటే మరో విధానం కన్పించలేదు.

"అలాగా! కూర్చోండి. ఆ బట్టలుతీసి బెంచీమీద వేసి, కుర్చీల్లో కూర్చోండి నాయనా! చదువుకున్నవాళ్ళలాగున్నారు!" అందావిడ.

"నో పట్టింపులు!" అని రాజు గొణిగి, రెండు కుర్చీలమీద బట్టలూ తనే తీసేసి "కూర్చోరా శశీ!" అన్నాడు.

"బాగానేవుందిరా పెళ్ళికొడుక్కి మర్యాద!" అన్నాడు శశి. "పట్టింపులు పెట్టుకోవద్దంటే బొత్తిగా యింతలా అవుతుందనుకోలేదు!" అన్నాడు.

మిత్రులిద్దరూ కూర్చొని రెండు నిమిషాలు అటూ, యిటూ చూసేసరికి "నమస్కారం! నమస్కారం!" అనుకుంటూ వో మధ్యవయస్సు మనిషి ఇంట్లోకి వచ్చాడు.

రాజు లేచి నించొని, "నమస్కారం! నా పేరు రాజు. శశిధర్ అంటే యితనేనండీ! చలమయ్యగారు పంపారు!" అన్నాడు.

సంచీ కిందనిపెట్టి "చలమయ్యగారు పంపారా?" అని ఆలోచనలో పడ్డాడు. వెంటనే తేరుకుని "అయితే యితనేనన్నమాట. ఎవరు పంపితేనేంలెండి! వాతలక్షణాలు స్పష్టంగా కనబడుతున్నాయి!" అన్నాడు.

"ఏమిటంటీ అంటున్నారు?" అనడిగాడు రాజు. శశి దగ్గాడు.

అతనన్నాడు: "చూశారా! ఆ దగ్గు. అదే వాతలక్షణం. పెన్సిలిన్ ఇంజెక్షన్లు వో కోర్సు యిచ్చి కాసహరి మాత్రలు రెండు మండలాలు యిచ్చామంటే టక్కున కట్టేస్తుంది."

"అది కాదండీ! మేము ... మేము ... యితడూ..." ఏదో చెప్పబోయాడు రాజు.

"చెప్పండి! పరవాలేదు. ఎలాంటి జబ్బులకైనా నాదగ్గర మందుంది. కాన్సర్ బాగుచేశానండి! కాన్సర్!" అన్నాడతడు బెంచీ మీద కూర్చొని లేశం గర్వంతో.

రాజు ఏం చేయాలో తోచక దిక్కులు చూస్తున్నాడు. "మీ పేరు రమణరావేనా?" తీక్షణంగా అడిగాడు శశి.

"భిషగ్రత్న, వైద్యవిశారద. అవి టైటిల్స్ ... యింతకీ ఇది పురాణ వాతరోగం ఉధృతంగా వుంది. దీనికి అరిష్టాలూ, విటమిన్ టాబ్లెట్లూ, కాల్షియం, ఇంజెక్షన్లూ పడాల్సిందే!" అన్నాడతను.

"పెళ్ళిచూపుల కొచ్చామండీ! మీ అమ్మాయి వుందటగా! నాట్యం కూడా నేర్చుకుందని మావాడి బాబాయ్ చెప్పారు!" అన్నాడు రాజు.

అతను విచిత్రంగా రాజుకేసి చూశాడు. "హే భగవాన్! చిత్తభ్రమ!" అన్నాడు.

"రాజా! నే వెళ్తున్నా!" అని గబుక్కున లేచి బయటికి నడిచాడు శశి. రాజు అతణ్ణి అనుసరించాడు.

"అరరే! అలా భయపడకండి. అన్నిరకాల మనోవ్యాధులకీ సంజీవనిలాంటి..." వెనకనించి అతడు అరుస్తోంటే వినిపించుకోకుండా వచ్చేశారు.

"ఒరే, మా పెదనాన్నగారి వూరెళ్దాం పద!" అన్నాడు బయటికొచ్చాక శశి.

"ఛఛ! అదేం మాట. అసలు ఇంటికి వెళ్ళొద్దా?" అన్నాడు రాజు.

"అదేం కుదర్దు! బాబాయి చెప్పినట్టే చేశాం. ఎంత పట్టింపులు వద్దనుకున్నా వాళ్ళింట్లో మనకి ట్రీట్‌మెంట్ సరిగాలేదు. ఆమాటే బాబాయితో చెప్పేద్దాం. అబద్ధం ఆడినట్టుకూడా వుండదు' అన్నాడు శశి.

"అదేంమాట! పొరపాట్న మనం యింకోరి ఇంటికి వెళ్ళామని మీ బాబాయికి తెలియదా?" అడిగాడు రాజు.

"తెలిస్తే తెలుస్తుంది ... అరే, పొరపాటు పడ్డామా! అని అప్పుడు ఆశ్చర్యం అభినయించొచ్చు. ప్రస్తుతానికి గండం ఎలాగో గడిచింది!" అన్నాడు శశి.

"అంతేనంటావా?" అన్నాడు రాజు.

"అంతే! పద! బస్సుకి టైమవుతుంది!" అన్నాడు శశి.

వాళ్ళ పెదనాన్నగారి వూరు వచ్చి రెండు రోజులు విశ్రాంతి తీసుకున్నారు. మూడో రోజు పెళ్ళిచూపులకి ప్రయాణం కట్టించాడు ఆయన. ఈ రెండు రోజుల్లోనూ ఆయన పెళ్ళికూతురి తరపువాళ్ళ విషయాలన్నీ ఏకరువుపెట్టాడు. ఆ అమ్మాయి మంచి వుద్యోగం చేస్తోందట. వాళ్ళ నాన్న పెద్ద ఆఫీసరట. అమ్మాయి బాగానే వుంటుందట. మంచీ, మర్యాదా తెలిసినవాళ్ళట. వగైరా, వగైరా.

పెళ్ళిచూపుల కెళ్ళినపుడు, అమ్మాయి తండ్రి మర్యాదగానే ఆహ్వానించాడు, ఎంత పెద్ద ఆఫీసరయినా. రాజు వాళ్ళ ఆదరణకి ముగ్ధుడయిపోయాడు.

ఫలహారాలయాక "అమ్మాయిని పిలుస్తాను," అన్నాడు శశి పెదనాన్నతో.

"అలాగేనండీ!" అన్నాడాయన.

ఆయన గొంతు సర్దుకున్నాడు: "చూడండి! మా అమ్మాయి వుద్యోగం చేస్తోంది. వీళ్ళూ వుద్యోగస్తులు. యీ కాలం కుర్రాళ్ళు పాతపద్ధతులంటే అంత యిష్టపడరు. వాళ్ళు మాట్లాడుకుంటే మనం వుంటే బిడియపడతారు మీరేమీ అనుకోకపోతే..." అన్నాడాయన.

"అలాగే, పదండి!" అన్నాడు శివరామయ్య, శశి పెదనాయన. రాజు తనూ లేవబోయాడు. పెళ్ళికూతురు తండ్రి "మీరుండండి! మీరంతా యంగ్‌స్టర్స్. మా అమ్మాయితోబాటు తన ఫ్రెండూ వస్తుంది!" అని వెళ్ళిపోయాడు. శివరామయ్య ఆయన్ని అనుసరించాడు.

శశి "వారే రాజూ! ఇదేదో నవలల్లో జరిగే యింటర్వ్యూలాగుందిరా!" అన్నాడు.

రాజు "ఇదో కొత్త పద్ధతిలాగుంది. మనం హోప్‌లెస్లీ అవుటాఫ్ డేట్ అయిపోయినట్టున్నాం" అన్నాడు.

"గుడ్‌మార్నింగ్!" అంటూ పెళ్ళికూతురు కాబోలు వచ్చింది. ఆమె వెంట మరో అమ్మాయి కూడా వుంది.

"అయామ్ సరోజ. మీట్ మై ఫ్రెండ్ లలిత" అంది ఆఫీసరుగారి అమ్మాయి.

"న...న...నమస్కారం" అన్నాడు వెర్రి మొహం వేసుకుని రాజు. శశి "గుడ్‌మార్నింగ్" అన్నాడు ధాటీగా.

"హు యీజ్ శశిధర్?" అనడిగింది సరోజ.

"నేనేనండి"

"యువర్ ఫ్రెండ్?"

"రాజండీ!"

అందరూ కూర్చున్నారు. పొడి, పొడిగా వాళ్ళ ప్రశ్నలకి జవాబిచ్చారు మిత్రులు.

"ఉద్యోగం గురించి మీ అభిప్రాయం?" హఠాత్తుగా అడిగింది శశిధర్ని సరోజ.

శశి గొంతు సర్దుకున్నాడు. "ఉద్యోగం... ఉద్యోగం..." అని నీళ్ళు నమిలాడు కాసేపు.

"డ్యూటీ ఆనెస్ట్‌గా చెయ్యాలంటాను నేను... నా కో క్లర్క్ ఒకడున్నాడు. మా నాన్న దగ్గర వాడి ఆటలేం సాగవనుకోండి! అయినా వొకరోజేం చేశాడో తెలుసా?" అనడిగింది.

"చెప్పండి!" అన్నాడు రాజు.



"చెప్పండి!" అన్నాడు శశి

"పర్సనల్ రిజిస్టర్‌లో మా నాన్న సంతకాలు చేశాక, ఆయనకి తెలియకుండా కొన్ని రిఫరెన్సులు చేర్చి, మార్పులు చేశాడు!" అంది కోపంగా సరోజ.

"బ్యాడ్! వెరీ బ్యాడ్!" అన్నాడు రాజు

"అదే, అదే!" అన్నాడు శశి

"ఇలాంటి రోగ్స్‌ని ఏంచేయాలో చెప్పండి!" అంది సరోజ

రాజు శశి మొహంలోకి చూశాడు శశి "అదే! అహ!" అన్నాడు

రాజు, "నిజమే మరి!" అన్నాడు

"వీళ్లని డిస్మిస్ చెయ్యాలంటాన్నేను ఏమంటారు?" అంది సరోజ

"మేం వెళ్లొస్తామండీ!" అని శశి లేచివెళ్లాడు.

"వస్తామండీ!" అని తనూ లేచిపోయాడు రాజు

ఆ అమ్మాయికి చాలా అహంకారమనీ, వాళ్ల సంబంధం కుదిరేదికాదనీ వాళ్ల పెదనాన్నకి చెప్పిచెప్పి మళ్లీ వేటకి బయల్దేరారు మిత్రులు

ఉదయానికి శంకర్రావుగారి వూరికి చేరుకున్నారు శశీ వాళ్ల మామయ్య స్టేషనుకి

వేట

వచ్చాడు మధ్యాహ్నం మంచి విందు చేశాడు ఆయన వాళ్ళింట్లో

భోజనాల దగ్గర చెప్పాడాయన "ఒరే అబ్బాయ్! అమ్మాయి సంగతి నే జెప్పితే నీకు విడ్డూరంగా వుంటుంది కట్నం తక్కువని వెనకాడ్డమే గానీ, అమ్మాయి చక్కగా వుంటుందనుకో. ఉద్యోగస్తురాలుకూడా! మంచి సంప్రదాయం, మంచికుటుంబం అసలు నువ్వు చూడవలసిన అవసరంకూడా లేదు, నేనే నీ తరపున వొప్పేసుకుందామనుకున్నాను నువ్వు ఈ సంబంధం కాదనవని నాకు బాగా నమ్మకం!"

"నువ్వంతగా చెప్పితే నమ్మకపోవడానికేముంది మామయ్యా!" అన్నాడు శశి.

పెళ్లిచూపులకి మర్నాడు ఉదయాన బయలు దేరారు.

"అమ్మయ్య వచ్చేశారా? వర్షం వచ్చేస్తోందని గాభరాపడుతున్నాను" అన్నాడు పెళ్లికూతురు తండ్రి

కాఫీ, ఫలహారాలయ్యాయి అమ్మాయిని తీసుకొచ్చి వారగా చాపమీద కూర్చోబెట్టారు తెల్ల జరీచీర కట్టుకుంది ఎర్రని బార్డరు నుదుట దోసగింజంత తిలకం ఆమె సిగ్గుగా నడిచివస్తోంటే రాయంచ గమనాన్ని బోలిన ఆ నడకని చూసి శశి మనసు పట్టుతప్పింది "కొంతమంది వెధవలు నాకు పెళ్లి వద్దు మొర్రో అని ఎందుకు అంటారో!" అనుకున్నాడు

రాజు ప్రశంసగా మిత్రుడికేసి చూసి కళ్ళెగరేశాడు శశి సిగ్గుగా తల వంచుకున్నాడు రాజు "అమ్మయ్య!" అనుకున్నాడు.

"వారే! అమ్మాయిని యిప్పుడే బాగా చూడరా!" అన్నాడు శంకర్రావు శశితో అమ్మాయి సిగ్గుతో తల వంచుకుంది మరింతగా

"ఏదైనా అడగదల్చుకుంటే అడగండి!" అన్నాడు శశి కాబోయే మామగారు శశి సిగ్గుపడ్డాడు.

"రాజా! నువ్వైనా అడగరా!" అన్నాడు శంకర్రావు.

"మీ ... మీ .. పేరేమిటండీ!" అనడిగాడు రాజు బెరుకుగా

"సుజాత!" అందా అమ్మాయి తల వంచుకునే మధురమైన ఆమె కంఠం శశి హృదయంలో వీణ మీటినట్టయింది

"ఏమిట్రా అంత సంగిగా మాటాడతావు అమ్మాయి చూడు ఎలా మాటాడుతోందో!" అన్నాడు శంకర్రావు

"ఈ కాలం పిల్లలు ఇంతేనండీ! ఆడపిల్లలతో ధైర్యంగా మాటాడటంకూడా చాత కాదు!" అన్నాడాయన పెంకులెగిరిపోయేలా నవ్వుతూ

"అమ్మాయ్! యివాళ ఆఫీసు కెళ్లావా?" అనడిగాడు ఆ అమ్మాయిని

సుజాత తలెత్తి ఆయన్ని చూసింది. "వెళ్లానండి బాబాయిగారూ! ఇవ్వాళ ప్రొద్దుట వచ్చిందిగా మీకొక టెలిగ్రాం నేనే అందుకున్నాను!" అందామె

ఎందుకో ఆమె మాటల్లో కాస్తంత కర్కశత్వం వినిపించింది శశికి ఆమె మాటలు మాటలుగా వినిపించలా కట్టుకడ, కట్టుకడ, కట్టుకట్టుకడ అంటున్నట్టుంది

"బళ్ళారినుంచేదో వచ్చిందండి! మీ బిజినెస్ వ్యవహారమేదో!" అందామె

మళ్లీ టెలిగ్రాఫ్ యంత్రం కొట్టు కొంటోంది కట్టుకడ, కట్టుకడ అని

"అమ్మాయి టెలిగ్రాఫిస్టుగా పని చేస్తోందోయ్ గొప్ప ఎఫిషియంటు—" శంకర్రావేదో చెప్పుకుపోతున్నాడు.

"గాలి, గాలి కావాలి నాకు! ఉక్క పోస్తోంది!" అని శశి విసురుగా బయటికి పారిపోయాడు.

"శశి, శశీ!" అనుకుంటూ రాజు వాడి వెంట పరిగెత్తాడు


"ఏమిట్రా, ఏమిటి?" శంకర్రావు వాళ్ల వెంట పరిగెత్తడానికి ప్రయత్నం చేశాడు

ఊరికెళ్ళే బస్సులో కూర్చుని శశి అన్నాడు మిత్రుడితో: "అందుకేరా, ఇంగ్లీషువాడన్నాడు. అమ్మాయిలకందరికీ పెళ్లి కావాలి! కానీ అబ్బాయెవ్వడూ పెళ్లి చేసుకోకూడదు అని."

"మరి?" అన్నాడు రాజు

ఇంతలో బస్సు బయలుదేరింది


"రాజుకు పాలు అంటే ఒకప్పుడు అయిష్టం... నేను న్యూట్రాముల్ కలిపి
యిచ్చినప్పట్నించి మహా యిష్టం"
"మరిప్పుడు వాడు
న్యూట్రాముల్ మొనగాడు"
పిల్లలు పాలు తాగటానికి మారాం చేస్తున్నారా? లేదు, అంటున్నారు రుచికరమైన న్యూట్రాముల్ కి దీవనలిచ్చే అసంఖ్యాకమైన తల్లులు. రుచికి రుచీ, బలానికి బలం, న్యూట్రాముల్లో కోకో, పాలు మాల్ట్ లతో పుష్టి వుంది–
Nutramul
AMUL'S NOURISHING DRINK
ఐతే రుచి. మరి దీన్లో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలూ వున్నాయి. పెరుగుతూన్న దశలోని శరీరానికి పుష్టినిచ్చేవి యివి. సువాసనతో నిండిన న్యూట్రాముల్ ప్రతి కప్పూ ఎంతో పోషణని యిస్తుంది.
మార్కెట్ చేయువారు
గుజరాత్ కో–ఆపరేటివ్
మిల్క్ మార్కెటింగ్
ఫెడరేషన్ లిమిటెడ్
ఆనంద్, గుజరాత్
అమూల్
న్యూట్రాముల్
ప్రతి కప్పు మీకు పోషణను ఇచ్చు!



సాయంకాలం నాలుగు గంటలు అయింది.

గుంటూరు రైల్వే ప్లాట్‌ఫాం సందడిగా వుంది. గుంటూరు నుండి విజయవాడ మీదుగా, మచిలీపట్నం వెళ్ళే పాసింజరు ప్లాట్‌ఫాం మీద వుంది. అప్పటికే బండినిండా పాసింజర్సు వున్నారు. మరో పది నిముషాలకు రైలు కదుల్తుంది.

ఒకరూ అరా ప్రయాణీకులు — ఖచ్చితంగా రైలు ఎప్పుడు కదుల్తుందో తెలియక, బరువులను మొయ్యలేక మోస్తూ పరుగులు పెడుతున్నారు. వాళ్ళ వెనుక ప్రయాణాలు అలవాటులేని స్త్రీలు గసలుపెడుతూ, మొగవాళ్ళతో సమానంగా పోవడానికి అవస్థలు పడుతున్నారు.

ఈ హడావిడి ప్రయాణీకుల మధ్యన సంధ్య నిర్విచారంగా ఏమాత్రం తొందరపడకుండా గేటు దాటి ప్లాట్‌ఫాం మీద మెల్లగా నడుస్తున్నది — ఆగివున్న రైలుబండి వంకకు.

సంధ్యకు వయస్సు ఇరవై సంవత్సరాలు. సన్నగా నాజూకుగా వుంది. ఆకుపచ్చనిరంగు, నారింజరంగు అంచూ కలిగి చిన్న చిన్న పూల డిజైన్‌లో వున్న ఊలీ ఊలీ చీరను కట్టుకుంది. నారింజరంగు రవికను ధరించింది. నుదుట ఎర్రని తిలకం వుంది. పొడవాటి జడ పిరుదులమీద పడుతూ నడుస్తూ వుంటే అటూ ఇటూ వూగులాడుతున్నది. సంధ్య మెడలో సన్నగా గొలుసు ఒకటి వుంది. అది తాళిబొట్టో లేక మామూలు దండో తెలుసుకోలేక తికమకపడుతూ



వున్నారు చుట్టుప్రక్కల రోమియోలు. ఏదైనా మా కభ్యంతరంలేదు అనుకుంటున్నట్లున్నారు కొందరు డేరింగ్ రోమియోలు !

సంధ్య నారింజరంగు బేగ్‌ను భుజాన వ్రేలడ వేసుకుంది. బేగ్‌ను చూస్తే చాలా ఖరీదు అనిపిస్తుంది. ఒకచేతికి హెచ్ యం. టి. నల్లని స్ట్రాపు వాచీ, మరో చేతికి చౌకబారు ప్లాస్టిక్ కంకణం వున్నాయి.

సంధ్య నేరుగా చూసుకుంటూ ప్లాట్‌ఫాం మీద వెళ్తున్నది. అయినా ఆమె తనను తేరిపార చూసే యువకులను గమనిస్తూనేవున్నది. అలా చూసుకుంటూ సంధ్య రెస్టారెంటులోకి వెళ్లింది. పైసలు కౌంటర్‌మీద పడేసి "హాఫ్ కాఫీ!" అన్నది. కౌంటర్‌లోని యువకుడు సంధ్య ముఖంలోకి సూటిగా చూసి, టోకెన్‌ను బహు గౌరవంగా సంధ్య చేతిలో పెట్టబోయాడు. సంధ్య చేతిని వెనక్కు లాక్కుంది. యువకుడు టోకెన్‌ను టేబుల్‌మీద పెట్టాడు. సంధ్య టోకెన్‌ను పుచ్చుకొని కాఫీ తెచ్చుకుని త్రాగింది. ఇంకా చాలామంది పురుషులు సంధ్య వంక చూస్తూ వున్నారు. సంధ్య తల వంచుకుని కాఫీ త్రాగుతున్నా, అందరూ తనవంక చూస్తున్నారని తను ఎవ్వరివంక చూడకనే గ్రహించింది.

సంధ్య ప్రతిరోజూ విజయవాడ నుండి ప్రొద్దుటి బండిలో గుంటూరు వచ్చి ఉద్యోగం చేసుకొని, సాయంకాలం బండిలో విజయవాడ వెళ్లిపోతూవుంటుంది. ఇలా రైలుబండిలో ప్రయాణాలుచేస్తూ ఇంకో ఊళ్ళో వుంటుండేవారు విజయవాడ, గుంటూరు, తెనాలి ట్రైయాంగిల్‌లో చాలామంది వున్నారు. సంధ్య తండ్రిగారు ఐదేళ్ల క్రిందట గుంటూరులో ఉద్యోగం చేశారు. అప్పుడే సంధ్య గుంటూరు లేడీస్ కాలేజీలో ఇంటర్‌లో చేరింది. ఫస్టియర్ అయ్యాక సంధ్య తండ్రికి విజయవాడ ట్రాన్స్‌ఫర్ అయింది. సంధ్యను కూడా విజయవాడ కాలేజీలకు మారుస్తా మనుకున్నారు ఆయన. కానీ గుంటూరులోనే చదవాలని తన కోరికను వెల్లడించింది సంధ్య. అందువల్ల సంధ్య సీజన్ టిక్కెట్‌మీద గుంటూరు వచ్చి చదువుకొని వెళ్తుండేది

పోయిన ఏప్రిల్‌లో సంధ్య బి. ఏ. పరీక్ష వ్రాసింది. సెకండ్ క్లాసులో పాస్ అయ్యింది. అప్పటినుండీ ఉద్యోగాలకోసం ప్రయత్నిస్తూ వుంది. ఈలోపల గుంటూరులో వరుసకు చిన్నాయన అయిన ఆయన ఒకడున్నాడు. అతనికి పొగాకు వ్యాపారం. అతని ఆఫీసులో టైపిస్టుగా పనిచేస్తూ వుంది

సామాన్యంగా ప్రతిరోజూ సాయంకాలం ఐదున్నరగంటల బండిలో సంధ్య విజయవాడకు వెళ్తూవుంటుంది. ఆ బండిలో చాలా రష్‌గా వుంటుంది. గుంటూరులో చదువుకునేవాళ్లూ, ఉద్యోగస్తులు, చిన్న చిన్న వ్యాపారస్తులు ఆ బండిని పట్టుకుని, నంబూరు, మంగళగిరి, విజయవాడలు వెళ్తుంటారు. ఆ బండిలో ఎక్కట్నైతే సంధ్య లేడీస్ కంపార్టుమెంటులో ఎక్కుతుంది.

కానీ, ఈరోజు తనకు విజయవాడలో ఒక అర్జెంటు పని వుండటంవల్ల పెందలాడే పర్మిషన్ తీసుకుని బయలుదేరింది సంధ్య.

సంధ్య రైలుబండిని సమీపించి మొదటి పెట్టెలోకి కిటికీలలోగుండా తొంగిచూసింది. రైలుపెట్టెలో ప్రయాణికులు వున్నా, ఒక బల్ల మీద ఒకే స్త్రీ కూర్చునివుంది. ఆ ఖాళీస్థలం చూడగానే ఆ స్త్రీ ప్రక్కన కూర్చోవచ్చు అనుకుని, ఆడవాళ్ళ పెట్టె దగ్గరకు పోయే ప్రయత్నం మానుకుంది.

సంధ్య పెట్టెలోకి ఎక్కి, ఆ స్త్రీ ప్రక్కనవున్న ఖాళీస్థలంలో కూర్చుంది. సంధ్య ప్రక్కన కూర్చున్న స్త్రీ ఒక్కమారు సంధ్య వంక చూసి, ఇక కిటికీలో ముఖం పెట్టుకుని తెనాలి ప్లాట్‌ఫాం వంక చూస్తూ వుండిపోయింది. క్రమంగా సంధ్య ప్రక్కన కొందరు స్త్రీలు వచ్చి కూర్చున్నారు.

సంధ్య తన చేతి వాచీ వంక చూసుకుంది. నాలుగు గంటలా ఐదు నిముషాలు అయింది దేవుడు మేలుచేసి, కృష్ణాబ్రిడ్జి ఇవతల బండిని పడేసి పెట్టకుంటే ఆరుగంటలలోపలే విజయవాడకు చేరుకుని, మరో అరగంటలోపల స్వరూపరాణి ఇంటికి చేరుకోవచ్చు. ఆరున్నరకు స్వరూపరాణికి పెండ్లిచూపులు !

స్వరూపరాణి, సంధ్య పోయిన సంవత్సరం బి. ఏ. చేశారు. వాళ్ళిద్దరూ స్నేహితురాండ్రు. బి. ఏ. పాస్ అయ్యాక గుంటూర్లో ఎం. ఏ. చేదాం అనుకున్నారు. కానీ స్వరూపరాణి తండ్రి ఒప్పుకోలేదు. సంధ్య తండ్రి 'అమ్మా! నీకు ఎం. ఏ చెప్పించే శక్తి నాకు లేదు' అని చెప్పారు.

స్వరూపరాణి, సంధ్య – పేర్లు తమాషాగా వుంటాయి. స్వరూపరాణి చామనఛాయలో వుంటే, సంధ్య పసిమిరంగులో వుంటుంది. వాళ్ళిద్దరూ ఎప్పుడూ వాదించుకుంటుంటారు. 'నీకేమమ్మా! నీవు చామనఛాయలో వున్నా మీ నాన్నగారు పదిహేనువేలు కట్నం ఇస్తారు. నీ పెండ్లౌతుంది' అంటుంది సంధ్య. 'అహా! నీవు పచ్చగా పసినిమ్మపండులా వుంటావు. నీ రంగు చూసి కన్యాశుల్కం ఇచ్చే పెండ్లికొడుకు చిక్కుతాడు నీకు' అంటుంది స్వరూపరాణి.

స్వరూపరాణి అలా అన్నప్పుడు సంధ్యకు కాస్త సంతోషం కలిగినా, ప్రపంచ పరిస్థితులు తెలిసిన సంధ్య స్వరూపరాణి మాటలు అతిశయోక్తులని త్రోసిపారవేస్తూ వుంటుంది.

సంధ్య యిలా స్వరూపరాణిని గురించి ఆలోచించినా కిటికీలో నుండి జరిగే విషయాలను గమనిస్తున్నవి సంధ్య కళ్ళు.

పొడుగుపాటి జులపాలు వున్న కుర్రవాడొకడు సూట్‌కేస్ చేతబట్టుకొని, ప్లాట్‌ఫాం మీద అటూ యిటూ తిరుగుతూ రెండుమార్లు కిటికీలో నుండి సంధ్య వంక చూశాడు. సంధ్య అనుకుంది –

స్వయంవరం

ఏదేవడో కొత్త జలాయురాయుడు! రోజూ వచ్చే సీజన్ టిక్కెట్ బాపతుగాడు — అని.

ఆఖరుకు మూడోసారి ప్లాట్‌ఫాం సర్వేచేసి జులపాల యువకుడు సంధ్య పెట్టెలోనే ఎక్కి, సంధ్య ఎదురుగావున్న మగాళ్ళను అన్నాడు, ''కొద్దిగా జరగండి!'' అని.

''అటు ప్రక్క పెట్టె అంతా ఖాళీగావుంటే ఎందుకయ్యా ఇక్కడ ఇరుక్కొని కూచుంటానంటావు?'' అని సణుక్కున్నాడు ఒక ప్రయాణీకుడు

''ఏంటయ్యా నీ జబర్దస్తీ! జరుగు! ఐదుగురు కూర్చోవాల్సిన సీటులో నలుగురు కూర్చోని జరగనుంటే ఏంటి నీ పేచీ?'' అన్నాడు జులపాల కుర్రాడు.

ఆ ప్రయాణీకుడు మౌనంగా జరుగగా జులపాల కుర్రవాడు **కూర్చున్నాడు. కూర్చుని** జేబులోంచి రంగురంగుల చేతిరుమాలును తీసి, చాలా విసుగ్గా ముఖం తుడుచుకుని జేబురుమాలు మళ్ళీ జేబులో పెట్టుకుని సంధ్య వంక చూశాడు.

సంధ్య ఎటో చూస్తున్నట్లు కనిపించినా జులపాల కుర్రాడి వేషాలు గమనిస్తున్నది. జులపాల కుర్రాడిలాంటి వాళ్లను సంధ్య చాలామందిని చూసింది. ఇలాంటి కుర్రాళ్ళు రైలు ఆ చివర నుండి ఈ చివరిదాకా చూస్తారు — ప్రతి పెట్టెలోకి. ఎక్కడ అందమైన అమ్మాయి కనిపిస్తే, ఆ పెట్టెలో ఎక్కుతారు — సీటు వున్నా లేకున్నా వీళ్ళు. అందాల పోటీలో జడ్జెస్ లాంటి వారు. వీరు ఎక్కిన పెట్టెలోవున్న అంత అందమైన స్త్రీ, ఇక ఆ రైలు మొత్తంలో వుండదు. వారా మండి వూరికే అలా చూస్తుంటారు. కొందరైతే తాను చదివే మ్యాగజైన్ చదవమని ఆఫర్ చేస్తారు. లేకుంటే ఆ పిల్ల చదువుతున్న మేగజైన్ అడుగుతారు.

ఎక్కడో నూటికొకడూ కోటికొకడూ అసభ్యంగా ప్రవర్తిస్తారు.

సంధ్య తనకు జరిగిన అనుభవాన్ని ఒకమారు నెమరువేసుకుని నవ్వుకున్నది.

ఒకసారి విజయవాడ బండిలో మగాళ్ళ కంపార్ట్‌మెంటులో కూర్చున్నది సంధ్య. ఆరోజు ఖర్మగాలి తను ఒక్కతే స్త్రీ వున్నదా పెట్టెలో. ఎవరో కొత్తబాపతు — ఇద్దరు రౌడీలు తన ఎదురు సీట్లో కూర్చుని మెల్లమెల్లగా ప్రారంభించి ఆఖరుకు డైరెక్టుగా తనతో అసభ్యంగా మాట్లాడడం మొదలుపెట్టారు. తను చాలాసేపు ఓర్చుకుంది. ఆఖరుకు వేరుశనగకాయలు అమ్ముకునే కోటమ్మ అటుగా వెళ్తుంటే 'కోటమ్మా! వీళ్ళేంటో వాగుతున్నారు. కనుక్కో' అన్నది తను. అంతే! కోటమ్మ వాళ్ళ మీద తాటకిలాగా పడింది. వాళ్ళు ఇదెక్కడి ప్రమాదంరా బాబూ అని బెదుర్తుంటే అరటిపండ్లు అమ్ముకునే అంకయ్య వాళ్ళను పట్టుకుని దుకిపిపారేశాడు. మంగళగిరి స్టేషన్ రావడంతో స్టూడెంట్స్ వాళ్ళను పట్టుకొని చావగొట్టబోతూవుంటే వాళ్ళు, ''క్షమించండి బాబూ!'' అంటూ పారిపోయారు.

అనాటినుండి రైలు ప్రయాణాలంటే భయం పోయింది. అసలు భయపడటం అనేదే మనకు చాలా నష్టం అట! భయపడే స్త్రీలను చూస్తేనే రైల్వే రోమియోలు ఉత్సాహంగా ముందుకు దూకుతారు అన్నది తన పరిశీలనానుభవం. అడవిలో కూడా భయపడే మృగాలనే క్రూరమృగాలు వేటాడుతాయట. అలాటి భయపడే జంతువుల దేహాన్నుండి ఒకవిధమైన వాసన వెలువడుతుందట! ఆ వాసనను గ్రహించాక క్రూరమృగాలు విజృంభించి, ఆ భయపడే మృగాలను చంపుతాయట! తను చంపదగిన మృగం అయినా కొన్ని విపరీతపు పరిస్థితులలో భయపడక ఎదురుతిరిగితే, అంటే భయం వాసన సోకకపోతే క్రూరమృగాలు వేటాడక వెనుకకుతిరిగి పోతాయట!

ఈ నవనాగరిక పట్నాలు అనబడే అరణ్యాలలో గూడా రోడ్ సైడ్ రోమియోలనబడే వారికి భయపడే స్త్రీ, భయపు వాసన తెలుస్తుంది కాబోలు!

జులపాల కుర్రాడు హడావిడి చేస్తున్నాడు. చేతిరుమాలుతో విసురుకుంటున్నాడు. పెట్టెలో నలుమూలలా వెదికి ఫ్యాన్ స్విచ్చిని గమనించి, లేచి ఫ్యాన్ వేశాడు. కానీ ఫ్యాన్ తిరగలేదు. ''డర్టీ రైల్‌వేస్! యూస్‌లెస్ గవర్నమెంటు!'' అని విసుక్కుంటున్నాడు.

సంధ్య క్రీగంటనే అతడి ముఖాన్ని స్టడీ చేసింది. వేషం పెద్ద బ్యాంక్ ఆఫీసర్లాగా వున్నా, ఆ ముఖంలో వేషానికి తగ్గ విజ్ఞానం, హుందా కనబడలేదు. ఏదో డాబుసరి ప్రయాణీకుడు అని అనుకుంది.


సంధ్య విసుగ్గా వాచీ చూసుకుంది. నాలుగుగంటలా పన్నెండు నిముషాలు అయింది. తన హేండ్ బాగ్‌ను విప్పి, అందులోని వారపత్రికను తీసి చదువుకుంటున్నది. సంధ్య మనస్సు వారపత్రికలో లగ్నం కాలేదు. స్వరూపరాణి ఇంట్లో జరుగబోయే పెండ్లిచూపులపైన ఆమె మనసు లగ్నం అయింది.

అదేంటి? సాయంకాలం ఆరున్నరగంటలకు పెండ్లిచూపులు పెట్టుకున్నారు? బహుశః ట్యూబ్‌లైట్ క్రింద స్వరూపరాణికి జిగిజిగేల్మని మేకప్ చేసి చూపించాలనుకుంటున్నారేమో? స్వరూపరాణి చామనఛాయకలది ఐనా, ముఖంలో కళ గూడా లేదు. బలిష్టంగా, పొడుగ్గా, టాంబాయ్‌లాగా వుంటుంది. ఇప్పటికే స్వరూపరాణికి చాలా సంబంధాలు చూశారు. 'కుర్రాడు పొట్టి! నల్లగా వుంటాడు! ఆడబిడ్డలు ఎక్కువగా వున్నారు! ఇలాగా వంకలుపెట్టి చాలా సంబంధాలు ఒద్దనేసింది స్వరూపరాణి. స్వరూపరాణి స్పెసిఫికేషన్సు ప్రకారం, పెండ్లికుమారుడు పొడగరిఅయి వుండాలి! ఫెయిర్‌గా స్మార్ట్‌గా వుండాలి! మంచి ఉద్యోగస్తుడుగా వుండాలి! పెండ్లికుమారునికి తల్లి చెల్లెండ్లూ వుండగూడదు! ఇవీ ఆమె కోరికలు!


ఒకసారి స్వరూపరాణిని తను మందలింపబోయింది. 'స్వరూపా! మరీ మనం అంత టెక్కుగా వుండగూడదు. ఏవో నాలుగు సంబంధాలలో కాస్త మంచి సంబంధం చూసుకోవాలి. అస్తమానం ఇలా వంకలుపెడ్తే చాలా ఇబ్బందులకు గురికావచ్చు. మా బంధువులలో

ప్రకృతి సిద్ధమైన శక్తుల అణువులకి సంబంధించిన భౌతిక శాస్త్ర పరిశోధనలు గావించిన హార్వార్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఈ ప్రొఫెసర్‌లు ఇద్దరూ క్లాస్‌మేట్స్; షెల్డాన్ గ్లాషో, స్టీవెన్‌వీన్‌బర్గ్ వీరిపేర్లు ఇద్దరి వయస్సు 46 సం॥లే. 1979 ఫిజిక్సు నోబెల్ బహుమతిని వీరు ఇరువురు పాకిస్తాన్‌కి చెందిన అబ్డుస్ సలీమ్‌తో కలసి పంచుకున్నారు.





గ్లోకీన్-డిలో
శక్తి ఉంది
అది ముఖంపై చిందుతుంది!



GLOKEEN D
GLUCOSE-D
The instant energy supplement
THE GOODNESS OF GLUCOSE, FORTIFIED WITH VITAMINS & MINERALS
Most people think glucose is something you take only when you are ill. Not so. Your body needs glucose for energy, right round the clock. When your body's glucose reserves get depleted, you feel tired and drained out. Health-giving GLOKEEN D restores you, makes you feel refreshed and active once again
GLOKEEN-D is to be used as a food only—not for manufacturing purposes.
400 GRAMS NET
Store in a cool, dry place away from strong odours heat and direct sunlight
Marketed by
VOLTAS

ఒక అమ్మాయి వున్నది. ఆమె నీలాగా అన్ని సంబంధాలకు వంకలుపెట్టి నచ్చలేదన్నది. పాపం! వాళ్ల నాయన కాలికి బలపం గట్టుకొని తిరిగాడు. ఆఖరుకు ఆ పిల్లకు పెండ్లిగాకుండా నిలబడి పోయింది. ఇక వాళ్ళవాళ్లు సంబంధాలు చూడడం మానుకున్నారు' అన్నది

'ఆc! నాకేం ఆ దిగులులేదు!' మా నాన్న కోరినంత కట్నం పారేస్తారు! ఇక కోరుకున్న వరుడు రాకేంజేస్తాడు? తొందరపడి ఏ జిడ్డుమొహంగాడ్నో యెలా ఎన్నుకోవాలే?' అన్నది స్వరూప.

రైలు స్టేషన్ వదలి వేగంగా పోతున్నది సంధ్య మరోమారు వాచీ చూసుకుని, 'టైంకు చేరవచ్చు విజయవాడ' అనుకున్నది

"ఏయ్ ముసలాడా! ఎక్కడికి నెట్టుకొని వస్తావ్?" అన్న చీదరింపు మాటలను విని, సంధ్య తల ఎత్తి చూసింది. ఒక సూట్‌వాలా తనను దాటి ముందుకు రాబోయే ఒక ముసలి వ్యక్తిని అసహ్యంగా చూస్తూ అన్నాడు.

"ఏయ్ టిక్కెట్టు కొన్నావా?" అన్నాడు సీటులో కూర్చున్న జలపాలరాయుడు.

"పిల్లకు దోడు టిక్కెట్టుగూడానా?" ఈసడించుకున్నాడు సూట్‌వాలా.

"గోసాయి టిక్కెట్టు అయి ఉంటుంది?" అంటూ తన జోక్‌కు తనే నవ్వుకుని, సంధ్యవంక చూశాడు జలపాలరాయుడు — ఎలా ఉంది జోక్? అన్నట్లుగా.

సంధ్య ముసలాయనవంకే చూస్తున్నది ఇంతలో సంధ్యకు అటువైపుగా సింగిల్ సీట్‌లోని యువకుడు తన సీట్‌లోనుండి లేచి, "రా తాతా! ఇలా కూర్చో!" అని ఆ ముసలాయనను భుజాలు పట్టుకుని, తన సీట్లో కూర్చోబెట్టి, తను హేండ్‌బాగ్‌ను తీసుకుని నిలబడ్డాడు.

"పిల్లకుదోడు సీట్లు ఎందుకండీ? టికెట్ లెస్ ట్రావెల్, షుడ్ నాట్ బి ఎంకరేజ్డ్" అన్నాడు జలపాలరాయుడు.

"బాబూ! నాకాడ టికెట్ ఉంది!" అంటూ, ముసలాయన రెండు నిముషాలపాటు జేబులో చెయ్యిపెట్టి వెతికి టికెట్‌ను తీసి, అందరికీ కనబడేలా చూపించాడు.

సూట్‌వాలా టికెట్‌ను పరిశీలించి "మంగళగిరి!" అన్నాడు.

"అవును బాబూ!" అన్నాడు తాత.

"టికెట్ ఇవ్వాల్టిదేనా?" అడిగాడు జలపాలరాయుడు

"ఇట్స్ ఇన్ ఆర్డర్!" అని ముసలాయనకు టికెట్ ఇచ్చివేశాడు సూట్‌వాలా.

ముసలాయన టికెట్‌ను తీసుకొని జేబులో పెట్టుకున్నాడు.

రైలు వేగంగా వెళ్తున్నది. సంధ్య, తాతకు సీట్‌ను ఇచ్చిన యువకుని చూసింది. అతడు తనను జాలిగా చూస్తూ ఉన్నాడు. సంధ్య ఆ యువకుని చర్యను మెచ్చుకొని, అతడ్ని క్రీగంట పరిశీలిస్తున్నది. ఆ యువకుడు పచ్చగా, పొడగరిగా, బలిష్ఠంగా ఉన్నాడు. ముఖం పలుచగా, పచ్చగా,

స్వయంవరం

గుండ్రంగా, పురుషుని కర్కశత్వం నిండివుండక, స్త్రీ లాలిత్యాన్ని కొంగివుంది. ఆ ఎర్రని పెదవులూ, నున్నని చెంపలూ, చాలా సుకుమారుడని చెబుతున్నట్లున్నాయి. ఎల్లనిమీసాలు ఆ ముఖానికవి లక్షణంగా ఉన్నట్లున్నాయి. మొత్తంమీద అందగాడు, మంచివాడు, మెత్తనివాడూ అనుకున్నది సంధ్య.

సూట్‌వాలా, జలపాలరాయుడు చూపులు, శరపరంపరలుగా తనవైపు రావడంతో సంధ్య తల వంచుకుని పత్రికలోకి చూస్తున్నది.

"బాబూ! మంచివాడివి నాయనా! రా! నా పక్కన కూర్చో! ఎంతసేపు నిలబడుతావు? నేను మంగళగిరిలో దిగిపోతాలే బాబూ!" అన్నాడు తాత.

"పర్లేదు! మీరు కూర్చోండి!" అన్నాడా యువకుడు.

సంధ్య పత్రికను చూస్తూన్నా, ఆమె చెవులు వాళ్ల సంభాషణను శ్రద్ధగా వింటున్నాయి.

"రా బాబూ! నేను సద్దుకున్నాను! నా పక్కన కూచ్చో!"

యువకుడు మౌనంగా, తాత ప్రక్కన సర్దుకుని కూర్చున్నాడు.

"ఎక్కడిదాకా బాబూ?"

"విజయవాడ!"

"అక్కడ బంధువులున్నారా?"

"అహc! లేరు!"

"పనిమీద వెళ్తున్నావా?"

"ఆc!"

"ఏం పని బాబూ?"

"... ... ..."

"ఏ బజారు కెళ్లాలి?"

"సత్యనారాయణపురం!"

"సత్యనారాయణపురమా!"

"అవును!"

"ఎవరింటికి?"

"పుండరీకాక్షయ్యగారింటికి! మీకు తెలుసునా వారి ఇల్లు?"

సంధ్య గుండెలు ఝల్లుమన్నాయి! పుండరీకాక్షయ్య ఇంటికా? పుండరీకాక్షయ్యగారు, స్వరూపరాణి నాన్నగారు! గుడ్‌నెస్! ఇతడే పెండ్లికొడుకు అయి ఉండాలి! డెఫనెట్! స్వరూపరాణి కోరే వరుడి లక్షణాలు అందగాడు, ఫెయిర్‌గా ఉండాలి, పొడగరి, స్ట్రాంగ్‌గా ఉండాలి, విద్యావంతుడు, మంచి ఉద్యోగస్తుడు, అంతే! ఇతడే పెండ్లికొడుకు అనుకుంది సంధ్య. ఇక ఒక్క మాట, వీరుపోకుండా వినాలనుకుంది సంధ్య.

". నాకు తెలీదు బాబూ! సత్యనారాయణ పురానికి సిటీబస్సులో వెళ్లు! అక్కడ విచారిస్తే పుండరీకాక్షయ్యగారి ఇల్లు తెలుస్తుంది!"

"... ... ..."

"బాబూ! ఆయన నీకు చుట్టమా?"

"కాదు!"

"తెలిసినాయనా?"

"కాదు!"

"మరెందుకెళ్తున్నావు వాళ్లింటికి?"

యువకుడు కొద్దిసేపు తటపటాయించాడు.

"వాళ్లింట్లో ఒకర్ని చూడాలని!"

"ఎవర్ని బాబూ?"

"వాళ్లమ్మాయిని! పెండ్లిచూపులు చూడ్డానికి వెళ్తున్నాను!" అన్నాడు యువకుడు మెల్లగా. అయినా సంధ్య చెవిలో ఆ మాటలు పడ్డాయి.

సంధ్య, తన ఊహ రైట్ అయినందుకు సంతోషించి, 'తాతా! ఇంకా ఆ యువకుడి దగ్గర నుండి, ఇన్‌ఫర్‌మేషన్ లాగాలి, ఊ!' అనుకుంది మనసులో. ఆ తాతగూడా సంధ్య కోరికను తెలుసుకున్నట్లుగా జిడ్డులాగా తగులుకున్నాడా యువకుని.

"నీ పేరేంటి బాబూ?"

"హరికృష్ణ!"

"చాలా బాగుంది నాయనా, నీ పేరు?"

'అవును తాతా! చాలా బాగుంది ఆ పేరు. హరికృష్ణ హేండ్సమ్‌నేమ్! కంటిన్యూ తాతా' అనుకుంది సంధ్య.

"మీది గుంటూరా బాబూ!"

"కాదు తాతా! కర్నూలు."

"కర్నూలునుండి వస్తున్నావా నాయనా?"

"లేదు తాతగారూ! ఇప్పుడు గుంటూర్లోనే ఉంటున్నాము."

"ఉద్యోగం చేస్తున్నావా, గుంటూరులో?"

"అవును తాతగారూ!"

"ఏం ఉద్యోగం నాయనా?"

"బ్యాంకులో అసిస్టెంటుగాపనిచేస్తున్నాను."

"చాలా సంతోషం నాయనా. మీ నాన్నగారు ఏంచేస్తున్నారు?"

"మా నాన్నగారు పోయి చాలాకాలం అయింది."

"చ్! చ్! పాపం! మరి అన్నదమ్ములూ, అప్పచెల్లెండ్లూ ఎంతమంది బాబూ?"

"ఒకే ఒక చెల్లి ఉంది!"

"పోన్లే నాయనా! ఆ చెల్లెలినీ ఒకింటిదాన్ని చేస్తే, ఇక మీ కుటుంబానికి ఏ బాధాలేదు. అమ్మాయి చదువుకుందా?"

"బి. ఎ. పాసైంది!"

"చాలా సంతోషం నాయనా! కర్నూలులో ఇల్లూవాకిలీ ఉన్నాయా?"

"అలాంటివేం లేవు తాతగారూ!"

"పోన్లే బాబూ! మంచి ఉద్యోగం ఉంది, చాల్లే బాబూ! ఇంతకూ గుంటూరులో ఎక్కడుంటున్నారు?"



వివా
పగలూ రాత్రీ చేవనిచ్చే పానీయం

[illegible]

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

[illegible]


వివా, అరిగిపోయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

[illegible]

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

[illegible]

450 గ్రాములకు రూ. 11·56 మాత్రమే
(స్థానిక పన్నులు అదనం)



గొప్ప రుచి!

JIL జగత్‌జిత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP/JIL 2-79 TEL

"పట్టాభిపురంలో."

"పట్టాభిపురమా ? నేనూ అక్కడినుండే వస్తున్నాను. మా అల్లుడు పట్టాభిపురంలో ఉంటున్నాడు. అల్లుడిగారికి చిల్లరకొట్టు ఉంది. అమ్మాయినీ, పిల్లల్నీ చూసి, తిరిగివెళ్తున్నాను. బాబూ! పట్టాభిపురంలో అద్దెలు చాలా ఎక్కువగా ఉన్నాయి నాయనా! మీరు ఎంత అద్దె ఇస్తున్నారు ?"

"నూటముప్పై రూపాయలు ఇస్తున్నాం!"

"చాలా ఎక్కువ బాబూ! చాలా ఎక్కువ! మా అల్లుడు గుంటూరులో చేరినప్పుడు, నెలకు యాభై రూపాయలిస్తే విశాలమైన భాగాలొచ్చేవి. ఇంతకీ ఎవరింట్లో ఉంటున్నారు మీరు ?"

"సీతారామయ్యగారింట్లో !"

"సీతారామయ్యగారింట్లోనా ? ఎలా ఉంటున్నారయ్యా ? ఆ ఇంట్లో ? అయితే, సీతారామయ్య ఇంట్లో ఉంటున్నారన్నమాట ! మీకు ముందు, ఆ పోర్షన్‌లో రేడియో ఇంజనీయర్ నాగార్జునరావుగారు ఉండేవారు. ఆయనగారికి మా అల్లుడిగారి కొట్లో ఖాతా ఉండేది. పాపం! వచ్చినప్పుడల్లా ఇల్లు మారాలి! ఇల్లు మారాలి! అంటూండేవాడు. ఆఖరుకు ట్రాన్స్‌ఫరే వచ్చింది. బాబూ! ఆ ఇంటాయన గండాగండీవాడట! ఎలా నెగ్గుకొస్తున్నారు బాబూ ?"

"దాందేముందండీ! రెండు చేతులు కలిస్తేనే కదా, చప్పుడు వచ్చేది!"

"నిజం చెప్పావు నాయనా! నూరేండ్లు బతుకు బాబూ!.. బాబూ! చూడు బాబూ!

స్వయంవరం

మంగళగిరి స్టేషన్ వస్తున్నట్లుంది."

హరికృష్ణ, కిటికీలోనుంచి చూసి, "అవును తాతా! స్టేషన్ వస్తున్నది" అని, తాత చేతి సంచిని తీసుకొని, తన హేండ్‌బాగ్‌ను సీట్‌పైన ఉంచి, తాతను భుజాలు పట్టుకొని, డోర్ దగ్గరకు తీసుకునివెళ్ళాడు. స్టేషన్ రాగానే, తాతను ప్లాట్‌ఫాంపైన దింపి, సంచీని ఇచ్చాడు. తాత పెద్ద గొంతుకతో దీవిస్తున్నాడు హరికృష్ణను.

మంగళగిరిలో చాలామంది ప్రయాణీకులు దిగిపోయారు. మూట్‌వాలా, జలపాలరాయుడు దిగడం చూసి, సంధ్య ఆనందంగా నిట్టూర్చింది.

హరికృష్ణ కిటికీలో తలను పెట్టుకుని ప్లాట్‌ఫాంవంక చూస్తున్నాడు. ఒక్కసారిగూడా తనవంక చూడని హరికృష్ణను, ఎనలైజ్ చేయడం మొదలెట్టింది సంధ్య.

హరికృష్ణకు అన్నీ ప్లస్‌పాయింట్సున్నాయి! తండ్రి లేకపోవడంతో తల్లిచాటున పెరిగి ఉంటాడు. అతనిలో అమాయకతా, మెతకతనం ఉన్నాయి. అన్నింటికిమించి మంచి హృదయం ఉంది, మానవత్వం ఉంది. ముసలివాణ్ణి, యువకులంతా హేళన చేస్తుంటే, గౌరవించి తన సీట్ ఇచ్చి, తను నిల్చున్నాడు గనుక, శివశ్రీ ఉన్నట్లే!

తనవంక ఒక్కసారిగూడా చూడలేదు. మంచిదే! కానీ తను అందగత్తె కదా! బండి మొత్తంమీద తనే అందకత్తె అని, ఓటు వేసినట్లుగా, జలపాలకుర్రాడు ఈ పెట్టెలోనే ఎక్కాడుగదా ? ఒక్కసారి తనవంక యథాలాపంగా చూస్తే ఏంపోయింది? వెకిలివేషాలు వెయ్యకుండా ఉంటే, తను ఏమీ అనుకోదుగదా? అందమైన ఆడది అంటే నిర్లక్ష్యమా లేక భయమా ? లేక తనూ అందగాడని గర్వమా ? ఊహూ! గర్వం ఉన్నట్లు లేదు పాపం! ముసలాయనకు విసుక్కోకుండా ఎలా వినయంగా సమాధానం చెప్పేడు ?

ఏమైనా కామన్‌సెన్సు కొద్దిగా తక్కువలాగ ఉంది. రైలు ప్రయాణాలు ఎక్కువగా చేసిన బాపతుగాదు. పసిపిల్లాడిలాగా కిటికీలోంచి చూస్తాడేంటి? బహుశః ఈ రూట్‌లో రావడం ఇదే మొదలేమో ? అయినా రైలులో తన ఎడ్రసు, చేసే ఉద్యోగం, ఎవరడిగితే వారికి చెప్పొచ్చా? వెనకోసారి ఓ తమాషా జరిగింది. ఈ హరికృష్ణలాంటి అమాయకుడే మద్రాస్ వెళ్తున్నాడట ఇలాగే ఓ ముసలాయన తగిలి, ఆ హరికృష్ణ విషయాలన్నీ సేకరించుకుని, మద్రాస్ వెళ్ళాక, హరికృష్ణ పేరుతో, హరికృష్ణ ఇంటికి టెలిగ్రాం ఇచ్చాడట — అర్జెంటుగా టి. యం. ఓ. పంపమని. పాపం! హరికృష్ణ కుటుంబంవాళ్ళు నానా అవస్థలుపడి టి. యం. ఓ. పంపగా, ముసలాడు ఆ డబ్బు కొట్టేశాడట!

కాబట్టి ఈ హరికృష్ణ అమాయకుడు!

ఎంత అమాయకుడు కాకుంటే సాయంకాలం ఆరున్నర గంటలకు పెండ్లి చూపులకు వస్తాడు ? పోనీ, ఇంట్లో అమ్మా, చెల్లీ ఉన్నారుగదా! పెండ్లి చూపులలోని మర్మం విడమర్చి చెప్పొచ్చుగా ? ఏమైనా హరికృష్ణ కుటుంబంలోని వాళ్ళంతా

అమాయకులు. రాయలసీమ మనుష్యులకు అమాయకతా, ఆవేశం, హెచ్చు అని, తను విన్నది. ఈ కోస్తాజిల్లావాళ్ల మాయమర్మాలు వాళ్లకు అర్థంగావు.

నిష్పాక్షికంగా ఆలోచిస్తే, హరికృష్ణకు స్వరూపరాణి ఈడూజోడూ కాదు. ఆ జంటను ఊహించుకుంటే, హరికృష్ణ దురదృష్టానికి జాలి, స్వరూపరాణి అదృష్టానికి అసూయ కలుగక మానదు. స్వరూపరాణికి అదృష్టం ఏమిటి? దేవాంతకులైన తండ్రి, బాబాయిలు మసిపూసి మారేడుకాయనుజేసి స్వరూపరాణి తనకు నచ్చింది, అని హరికృష్ణచేత అనిపించకమానరు. పడికట్టు రాళ్ళు అయిన కట్నం డబ్బులున్నాయిగదా? హరికృష్ణ దృష్టిలో స్వరూపరాణి తేలిపోయినా, కట్నం డబ్బుల ప్రసక్తి వస్తే, స్వరూపరాణి ముందు తనుగూడా తూగలేదు.

'అఘటన ఘటనా పటీయసీ మాయా!' అన్నాడు శంకరాచార్యులు. ఈ కట్నం డబ్బులు గూడా 'అఘటన ఘటనా పటీయసియే!' కట్నం డబ్బులిచ్చుకోకుంటే, తనలాంటి అందగత్తె అయిన పిల్లకు, పెండ్లి గావడం అసంభవం! ఇచ్చుకోగలిగితే ఎంత కురూపికైనా పెండ్లి గావడం తథ్యం. ఏంటీ కమామీషు? కట్నం డబ్బులు నిలేసి తీసుకుంటే ఆడపిల్ల మనస్సు బాధపడుతుందని, ఎప్పటికి తెలుసుకుంటారో యువకులు? అలా ఆ పిల్ల మనస్సును బాధపెట్టి, పెండ్లయిన మర్నాటినుండే ప్రేమ డైలాగులు పలకమంటే ఏం పలుకుతుందా పిల్ల?...

ఈ హరికృష్ణ గూడా కట్నం డబ్బులకు, పేచీపెట్టే కర్కోటకుడేనా? — అనుకుని సంధ్య హరికృష్ణను చూసింది. హరికృష్ణ రైల్వేలైన్‌కు ప్రక్కగా ఉన్న కొండల్ని కిటికీలోంచి మెడసారించి, ఆసక్తిగా పరిశీలిస్తుంటే, అతడి నల్లనిక్రాపు రేగి, పచ్చగా ఉన్న ముఖంమీద నాట్యం చేస్తున్నది నడుమ నడుమ క్రాపును సరిచేసుకుంటూ కిటికీలో నుండి బాహ్య దృశ్యాన్ని చూస్తూ ఉన్నాడు హరికృష్ణ.

ఊహుఁ! ఇతడి మనస్తత్వం పసిపిల్లాడి కంటే అన్యాయంగా ఉన్నట్లుంది. చూడబోతే అందగాడు, ఆరోగ్యవంతుడూ, పాతికేళ్లొచ్చాయి. ఇతడుగూడా పెండ్లిచూపులకంటూ, ఈ కాలంలో బయలుదేరడం ఏమిటి? ఎక్కడా కాలిప్యైర్ తగల్లేదా? ఆఁ! ఎలా తగులుతుంది? అందమైన పిల్లలవంక కన్నెత్తి చూస్తేగదా? ఆడపిల్లలు, ఒకటి రెండుసార్లు, ఇతడ్ని ఆశగా చూసి ఉంటారు. మన మొద్దబ్బాయి ఇప్పటిలాగే రైలుపెట్టెల్లో అందాన్ని పట్టించుకోక, కిటికీలో ముఖంపెట్టి కొండల్నీ, కోనల్నీ చూస్తూ ఉండి వుంటాడు. వాళ్లు నిరాశగా మొద్దబ్బాయిని నాలుగు తిట్టుకొని ఉంటారు. అందువల్లే ఈ అందగాడు పాతికేళ్లొచ్చినా పెండ్లిచూపులకంటూ బయలుదేరాడు.

హరికృష్ణ, స్వరూపరాణికి నచ్చుతాడా? డెఫనెట్లీ నాట్! కానీ, ఈ హరికృష్ణకు బుర్ర ఉందా? తనకున్న ప్లస్ పాయింట్లు తనకు తెలుసునా? తన అందచందాలకు, స్వరూపరాణి కంటే, అందమైన ఆడపిల్లలు చిక్కుతారన్న కామన్‌సెన్సు ఉండివుంటుందా? ఏమోనబ్బా! కామన్‌సెన్సు తక్కువ అని తన నిర్ణయం అయిపోయింది హరికృష్ణమీద. నిజంగా ఆలోచిస్తే హరికృష్ణ కాస్త బెట్టు చేస్తే పదిహేనువేల రూపాయల కట్నం పిండవచ్చు, స్వరూపరాణి తండ్రి దగ్గర. స్వరూపరాణి సంబంధంలో హరికృష్ణ ఆశించదగ్గదేముంది? డబ్బు తప్ప! కానీ, అదైనా సక్రమంగా పుచ్చుకోగలరా? అమాయకులైన తల్లీ, చెల్లీ అంతకంటే అమాయకుడు ఈ హరికృష్ణ!...

అన్నట్టు, హరికృష్ణకు చెల్లి ఉంది.

గుడ్‌నెస్! ఆ పిల్లకు పెండ్లి చేయవలసిన బాధ్యత పాపం ఈయవగారిదేగదా? చెల్లికి పెండ్లి చేయకుండా ఈ హరికృష్ణ పెండ్లి చూపులకు బయలుదేరడం ఏమిటి? ఆ తల్లి ఎలా ఆమోదించింది? చెల్లి పెండ్లి చేయకుండా అన్న పెండ్లి చేసుకుని, రేపు ఆ అన్న పెళ్ళాం మోజులో పడిపోయి చెల్లిని నిరాదరిస్తాడన్న అనుమానం ఈ హరికృష్ణ, అమ్మగార్కి ఎందుకు కలుగలేదు? ఈవిడగారు లోకజ్ఞానంలేనిదా?...

నో! నో! నో! అర్థం అయింది. ఈ హరికృష్ణది కర్నూలుగదా! ఇల్లూ వాకిలీ పొలం పుట్రా లేదన్నాడు. కనుక తండ్రి పోయాక పాపం ఆ తల్లియే హరికృష్ణనూ, అతడి చెల్లినీ పెంచివుంటుంది. యస్! నాచురల్! ఆమె హరికృష్ణకు ఎన్నో బుద్ధులుచెప్పి, జాగ్రత్తగా చదివించి ప్రయోజకుడ్ని చేసింది ఇప్పుడు హరికృష్ణకు పెండ్లిచేసి ఆ వచ్చిన కట్నం డబ్బులతో ఆడపిల్ల పెండ్లి చేయాలన్న ఆలోచన కాబోలు. యస్! దట్ ఎక్స్‌ప్లెయిన్స్ ఎవ్విరిథింగ్! తల్లి సంరక్షణలో తల్లి పెంపకంలో తల్లియందు గౌరవం కలిగినవాడు గనుకనే రైలు ప్రయాణంలో కిటికీలో నుండి వెలుపలకు చూస్తున్నాడు — తనలాంటిది దగ్గర్లో వున్నా!

ఐయాం సారీ మిస్టర్ హరికృష్ణా! యువర్ ఫేట్ ఈజ్ సీల్డు! నీవు కట్నం డబ్బులకే పెండ్లి చేసుకుంటున్నావు. స్వరూపరాణి అందచందాలతో ఆమె టెంపర్‌మెంటుతో నీకు సంబంధంలేదు. కానీ మిస్టర్ హరికృష్ణా! నీవు స్వరూపరాణితో బాధలు పడుతావోయ్! పెండ్లి అనేది నీకు ఒక సాంఘిక బాధ్యత నీ చెల్లి పెండ్లి కావడానికి అదొక అవసరం. పూర్ బాయ్! మరి స్వరూపరాణి అలా అనుకోవడంలేదే! తను అనేకమైన కోరికలు దాచుకుంది — విజయవాడలోని ఆనకట్టలాగా. పెండ్లవగానే కాశ్మీర్, హనీమూన్‌కు వెళ్లితీరాలట! ఇంట్లో ఫర్నిచరో, రేడియో, ఫాన్, డబుల్‌బెడ్, డైనింగ్ టేబిల్, ఫ్రిజిడైర్ వుండితీరాలట. ఆ కట్నం డబ్బులు స్వరూపరాణి నిన్ను ఖర్చుపెట్టుకోనీయదు మిస్టర్! అంటే పెండ్లికి నీవు తీసుకున్న కట్నం డబ్బులను స్వరూపరాణి నిన్ను తాకనివ్వదు.

మరి పాపం, హరికృష్ణ చెల్లి పెండ్లి ఎలా అవుతుంది? మొగవాడు ప్రయోజకుడూ, ఉద్యోగస్థుడూ అయిన హరికృష్ణే యింత అమాయకంగా వుంటే, మరి ఆ చెల్లి యింకా ఎంత అమాయకంగా వుంటుందో? అన్నయ్య పెండ్లి చేయలేకపోతే అలానే అన్నా వదినెలను సేవించుకుంటూ జీవితం వెళ్లబుచ్చుతుంది. గ్రాడ్యుయేట్‌యేనముకో! అయినా పూర్ గర్ల్!

ఇంతలో రైలు ధణధణమని కృష్ణా బ్రిడ్జి మీద చప్పుడు చేసుకుంటూ వెళ్తుంటే: ఆ చప్పుడుకు సంధ్య ఆలోచనలు చెదిరిపోయాయి. హరికృష్ణ హడావిడిగా తన జేబులోను తడుముకొని ఒక నాణేన్ని తీసుకొని, కిటికీలోంచి కృష్ణలోకి విసిరివేశాడు. కిటికీలో ఇంకా ఇంకా చేరగిలబడి బ్రిడ్జిని, కృష్ణనూ చూస్తున్నాడు. హరికృష్ణను చూసి సంధ్య కోపించుకుంది. ఆమె గుండెలు దడదడలాడాయి. కొంపతీసి జారిపడడుగదా?! ఏంటా కిటికీలోంచి చూడడం? చెవి మెలిపెట్టి సీట్‌లో కుదేసేవాళ్లు లేకుంటేసరి! ప్స్! ఇతడు అమాయకుడు. చాదస్తుడు. తెలివిగల భార్య తోడు లేకుంటే ఏమైపోతాడు? ఇంతకంటే అమాయకులైన తల్లీ చెల్లెండ్లను యెవరు చూస్తారు?

టెంపర్‌మెంటును పట్టి చూసినా, అందచందాలనుబట్టి చూసినా ఇతడికి స్వరూపరాణి తగదు. ఇతడ్ని చేసుకుని స్వరూపరాణి బావుకునేదేమీ వుండదు. మరో ఐదువేలు పారేసి, ఇంజనీర్ను చేసుకోవడం మంచిది స్వరూపరాణికి.

సంధ్య తన మనస్సులోనే పోలరాయిడ్ కెమేరాతో హరికృష్ణ, స్వరూపరాణీల ఫొటోను తీసి, ఆ ఫొటోను చూసింది.

ప్స్! ఆ జంట బాగాలేదు ఈ పెండ్లి జరిగితే ఇద్దరికీ బాధలే.

ఆ ఫొటోను అలా మనస్సులో చూస్తూ వుంటే ఆశ్చర్యంగా హరికృష్ణ ప్రక్కన స్వరూపరాణి ఫొటో మాయం అయిపోయి, సంధ్య ఫొటో నిలబడింది. సంధ్య ఆశ్చర్యంగా క్రొత్త ఫొటో వంక చూసింది. అరెరే! ఎంత బ్రహ్మాండంగావుంది ఆ జంట?! అనుకుంది.

చటుక్కున తనను తను అదలించుకుంది సంధ్య. బాడ్‌మానర్స్! స్నేహితురాలిని పెండ్లి చూపులు చూడబోయే వ్యక్తిని, తన ప్రక్కగా ఊహించుకోవడం తప్పు! — అని, ఎంతగా మందలించుకున్నా సంధ్య మనస్సుమొరాయించింది. 'హరికృష్ణ, సంధ్యల జంట ఎంతఅద్భుతంగా ఉందో?'నని గొడవ చేస్తున్నదిసంధ్య మనస్సు.

సంధ్య హేండ్‌బాగ్‌ను పుచ్చుకొని చివాలున లేచి, బోగీలో దూరంగా ఉన్న గేట్ దగ్గిర నిలబడింది. క్రమంగా రైలు విజయవాడ ప్లాట్‌ఫాంమీదకు వచ్చింది. దూరంగా పుండరీకాక్షయ్య ఆయన తమ్ముడు శంకరయ్య గబగబ నడిచి వస్తున్నారు హడావిడిగా బోగీలలోకి చూస్తూ.

తను వాళ్లకు కనబడగూడదు. అనుకుని సంధ్య రైలు దిగగానే ప్లాట్‌ఫాంమీదికి దిగి, అవతలి ప్లాట్‌ఫాంపైపు వెళ్లి, చకచక నడిచి, రైలుస్టేషన్ వెలుపలికి వచ్చి, ఆటో వేసుకుని స్వరూపరాణి ఇంటిదగ్గర దిగింది.

[ఇంకా వుంది]



దంటు వసుంధర

"నిన్న పనిలోకి రాలేదేం?" వాకిట్లోనే పనిమనిషిని నిలేసింది జయమ్మ. అదేమిటో ఆ పనిమనిషి ఆవిడ కోపాన్ని అర్థం చేసుకున్నట్లే కనబడదు. ఎపుడూ, వయ్యారంగా లోపలికి నడచుకొంటూ పోయి, తలుపుచాటునున్న చీపురు చేతిలోకి అందుకుంటూ, "నిన్నమ్మా.... మలేమో...." అంటూ ప్రారంభించింది. ఏ విషయానైనా, అదెంత చిన్నదయినాసరే, వరిస్తూ, కళతో, చేతులతో అభినయిస్తూ, ఆశ్చర్యంగా తళింతింత చేసుకుని చెప్పటం దాని అలవాటు. అది అలా ప్రారంభిస్తే ఇక త్వరగా ముగించదని తెలుసు జయమ్మకు.

"సర్లే, త్వరత్వరగా కసవూడ్చి నీళ్ళు జల్లు. గలవాకిట ముగ్గు లేక ఎళ్లా ఉందో చూడు! నిక్కనీలిగి ఇపుడా రావటం? నిన్న పనిలోకి రానిదానివి ఈ రోజు కొంచెం పెందరాడే రావద్దూ?" అని మందలించి, లోనికి, భర్తకు కాఫీ కలిపివ్వటానికి వెళ్లింది.

రోజూ వచ్చే టైమే అయినా ఆవేళ 'నిక్కి నీలిగి' ఎందుకు అయిందో, నిన్న పనిలోనికి రాకపోతేమాత్రం ఈరోజు అలవాటుకన్న ముందుగా ఎందుకు రావాలో అర్థం కాకపోయినా, ఎదురు ప్రశ్నించలేదు పనిమనిషి. అమ్మగారు కోపంగా ఉన్నారని గ్రహించి, మౌనంగా, చకచకా పనులు చేసుకోసాగింది.

* * *

అసలా పనిమనిషిని చూస్తేనే జయమ్మకు గిట్టదు. ఆవిడ చిరాకు, కోపానికి కారణాలు :

ఒకటి : దాని పేరు. రెండు : రూపం. మూడు : కట్టు బొట్టు, వేషభాషలు. నాల్గు : దాని పుత్రరత్నం... ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో...

పదిహేనేళ్లపాటు విశ్వాసంగా పనిచేసిన లింగమ్మ, మూణ్నెల్లపాటు స్వగ్రామానికి పోతూ, తన స్థానంలో పనిచేసేందుకు తీసుకొచ్చినపుడు, చూడగానే ఎందుకో జయమ్మకు కొత్తమనిషి వాలకం నచ్చలేదు.

చామనఛాయతో, బొద్దుగా, పిటపిట లాడుతున్న వంటిమీద గులాబీరంగు బిగుతైన వాయిల్ రవికె, సన్నని పూలున్న అదే రంగు వాయిల్ చీర ధరించి, జుట్టు అందంగా దువ్వి జడ వేసుకుని, ఆ జడను భుజాలమీదుగా గుండెల మీద పడేట్లు ముందుకేసుకుని, వయ్యారంగా గుమ్మాని కానుకుని నిలబడ్డ ఇరవైయేళ్ల ఎగుచుదాన్ని చూస్తూనే నొసలు చిట్లించింది.

"నీ పేరు?" అంది అప్రసన్నంగా చూస్తూ.

"లీల..." ముసిముసిగా నవ్వుతూ సమాధానమిచ్చింది.

కాస్తో కూస్తో వున్న సదభిప్రాయం కూడా ఇగిరిపోయింది జయమ్మలో. తీరులోనే కాక పేరులో కూడా ఆవిడ అహాన్ని దెబ్బతీసింది కొత్త పనిమనిషి. వెలిసినట్లున్న ముదురురంగు చీరలో, దానిపై పొంతనలేని వదులు రవికెతో, తైలసంస్కారం ఎట్టిలేని జుట్టు వేలుముడి వేసుకుని, కొంచెం జిడ్డోడుతున్న ముఖంతో వున్నట్లయితే ఆవిడకీ మనిషి నచ్చివుండేది. అలాగే దాని పేరు కూడా, 'అచ్చి', 'బుచ్చి' 'లచ్చి' — ఈ ధోరణిలో వుంటే ఆమె మనసుకు నెమ్మదిగా వుండివుండేది.

'మాచింగ్ జాకెట్ ... నున్నగా దువ్విన తల ... ఇదేం పనిమనిషి?' అనుకుంది. డబ్బుకు ఇబ్బందిపడుతున్నారనీ, పనిలో పెట్టుకుని దానికో ఆధారం కల్పించమనీ లింగమ్మ బతిమాలితే 'పాపం!' అనుకుంది జయమ్మ. లీలను చూస్తుంటే పని చేయవలసిన అవసరం వున్నట్లు కన్పించలేదు. ఆ మాటే ఒంటరిగా వున్నపుడు లింగమ్మతో అంది. "అయినా అంత తీరుగా వున్న మనిషి, మనసుపెట్టి పనేం చేస్తుంది?" అని సందేహం కూడా వెలిబుచ్చింది.

"మీరలా తలచకండి. పని బాగా చేస్తుంది. దాని ఆదిమగన్కి ఫాక్టరీల నౌకరీ దొడ్కరాకుంటే దానికింకా రంగురంగుల కోకలూ, రైకలూ గొనిచ్చు. ఆడ నుక్సా నొచ్చి ఫాక్టరీ మూసింద్రు. ఈడిక్కి ఏరే నౌక్రీ దొర్కేవర్కు కష్టమైతది. తమరె గాపాడాల ... పని బాగా చేస్తది. తమరె శూడుండ్రి..."

లింగమ్మ బాగా నచ్చజెప్పిన తర్వాత ఒప్పుకుంది అయిష్టంగానే. 'మూడు నెలలకేగా' అని సరిపుచ్చుకుంది.

"మీవాళ్ళను చూసిన సంబడంతో అక్కడే దిగబడిపోయేవుసుమీ! సరిగా మూడు నెలలు కాగానే వచ్చేయాలి" అని హెచ్చరించి మరీ పంపింది.

"ఏం పనిమనిషో ... వాకంటే నీటుగా వుంది. చూశారా?" అంది భర్త రామనాథంతో. మనసులో ఏమనుకున్నా భర్తతో పంచుకోవడం అలవాటామెకు. పిల్లలు లేకపోవటం, ఇరుగు పొరుగు స్నేహాలు కూడా పెద్దగా లేకపోవటంతో ప్రతి విషయాన్నీ భర్తకు చెప్పటం అలవాటయింది. అతనికీ, ఆమె ఒంటరితనం తెలుసుగనుక శ్రద్ధగా వింటూంటాడు.

"పని బాగా చేస్తే సరి. మిగతా విషయాలు పట్టించుకోకు" అని సలహా యిచ్చాడు. మర్నాటి నుండీ లీల పనిలోకి రాసాగింది.

* * *

మనిషిని చూడగానే అయిష్టత ఏర్పరచుకున్నందువల్ల, దాని పని బాగుండదనీ, ఏదో వంక కనబడుతుందనీ దృఢనిశ్చయంతో వుంది జయమ్మ. కాని ఆమె ఆశించినట్లు లీల పనిలో వంకలేమీ కనబడలేదు. కట్టు బొట్టుకి మల్లేనే పనిలో కూడా లీల పోకడ తీర్చిదిద్దినట్లుగా వుంది. మాట తీరు కూడా పనిపాటలవాళ్ళకిమల్లే యాసతో

నాక స్పష్టంగా మాట్లాడుతుంది. ఇవన్నీ చేరి జయమ్మ చిరాకుని మరింత ఎక్కువచేసి ఆమెలో అకారణ కోపాన్ని రగిలించాయి. ఏదో కారణంగా తప్పులు పట్టాలని ప్రయత్నించేది.

శుభ్రంగా తోమిన అంట్లను గుడ్డతో తుడిచి వాటింటి బయట గట్టుమీద బోర్లించింది లీల మొదటిరోజు.

"ఓసి నీదుంపతెగ! ఇదేం పని? నువు తోమిన అంట్లు అలాగే తెచ్చి బోర్లిస్తావా?" అని గద్దించింది జయమ్మ.

"నీటి చుక్కలు ఎండి మరకలవుతాయని తుడిచానమ్మా. తుడిస్తే గిన్నెలు తళతళ లాడతాయని..." అంది లీల భయపడుతూ. అంతటితో ఆగక, "మా ఇంట్లో కూడా అలాగే తుడిచి బోర్లిస్తాం" అని జోడించటంతో జయమ్మ కోపం ఆకాశాన్నంటింది.

"ఏమిటి? నీ కొంపను ఈ యింటితో పోలుస్తావా? ఇది ఆచారం, పాడూ లేని ఇల్లను కున్నావా? తళతళ చాలుగాని, తోమిన అంట్లు బావి గట్టు మీదనే వుంచు. నేను నీళ్ళుజల్లి తొలచి లోపల పెట్టుకుంటాను. ఇంకెప్పుడూ గిన్నెలు ఇంత దూరం తీసుకరామోకు" అని ఆజ్ఞ జారీచేసి లోనికి వెళ్ళింది.

మరోనాడు..

జామచెట్టుకి ముడేసి ఆరేసిన చీర, వెంకటగిరి జరీది, ఆరిపోయినాగాని, ఏదో ధ్యాసలో వుండి లోన పెట్టుకోవటం మర్చిపోయింది జయమ్మ. ఎండ విపరీతంగా కాస్తోంది.

ఆకుపచ్చని అంచున్న ఎర్రని చీర మిరపపండు లాగా మెరిసిపోతోంది ఆ ఎండలో.

'ఇంకాసేపు ఇలాగే ఎండలో వుంటే చీర పెట్టినట్లయి రంగు వెలిసిపోతుందేమో!... చక్కనిచీర!' అనుకుని తానే ముడివిప్పిదీసి, పొందిగ్గా మడత వేసి లోనికి తెచ్చింది లీల. సంతోషం, మెప్పు కనబరచకపోగా, కనుగుడ్లు పెద్దవిచేసి భృకుటి ముడిచిన అమ్మగార్ని చూసి తానేం తప్పు చేసిందో అర్థంకాక కంగారుపడింది.

"మడిలో ఎండవేసిన చీరను తాకావా?" 'ఎన్ని గుండెలే నీకు?' అన్నట్లు హుంకరించింది జయమ్మ.

"ఎండ ఎక్కువగా ఉంది... చీర..." తడబాటుపడింది లీల.

"ముందా చీరని నీళ్ళబకెట్లో పడెయ్యి. అధిక ప్రసంగితనం... నువ్వూను... నన్ను పిలవరాదూ చీర ఎండితే?"

'చాకలి ఉతికి తెచ్చిన అయ్యగారి బట్టలు అలానే లోపల పెట్టుకుంటారుగదా! నేను చీర తాకితే తప్పేమిటి?' అని ఆలోచించింది లీల. దానికేమీ బోధపడలేదు.

మరోసారి... ఒక పండుగ రోజున...

వంటపనిలో మునిగి ఉంది జయమ్మ. ఉన్నది ఇద్దరే అయినా ప్రతి పండక్కూ పంచభక్ష్యాలూ, పరమాన్నమూ చేస్తుంటుంది. పూర్ణాలు గోధుమ పిండిలో ముంచి నూనెలో వేస్తూ "టైమెం తయిందో... ఇవింకా పూర్తికాలేదు..." అనుకుంది స్వగతంలాగా, నుదుటిమీద చెమటను కొంగుతో అద్దుకుంటూ. ఆమె స్వగతంలా అనుకున్నా, ఆ మాటలు వంటింటి కిటికీపక్కనే మందారపూలు కోస్తున్న లీల చెవినబడ్డాయి. పూలబుట్ట క్రింద పెట్టి, హాల్లోకి వెళ్ళి టైం చూసి వచ్చి, వంటింటి గోడవద్ద నిలబడి అమ్మగార్కి వినబడేట్లుగా, "తొమ్మిదిన్నర అయిందమ్మా. పూజకు పూలు కోయటం కూడా అయింది. ఇమ్మంటారా?" అంది.

"జాజి పందిరి గట్టుమీద పెట్టు, నీళ్ళు జల్లి తీసుకుంటాను. అవునూ... టైమెలా తెలిందే నీకు?" క్రాస్ ఎక్సామినేషన్‌లో అడిగి నట్లు అడిగింది. లీల ముఖం విప్పారింది. తన విజ్ఞానాన్ని, విద్యార్హతలను అమ్మగార్కి చెప్పే అవకాశం కల్గినందుకు సంతోషిస్తూ,

"హాల్లో గడియారం చూశానమ్మా. నాకు టైం చూట్టం వచ్చు. అయిదో క్లాసువరకు చదువుకున్నానుగదా! పేపరుగూడా చదవగల్ను. ఇంకా చదువుకుందునుగాని, పెళ్ళి చేసేసింది మా అమ్మ..." అని ఉత్సాహంగా ఏవేవో చెప్పేస్తోంది.

బూర్లెమూకుడులోని పూర్ణంలాగే నల్లగా మాడిపోయింది జయమ్మ ముఖం. ఆవిడ చదువు కున్నదీ, అయిదోక్లాసువరకే.

"సర్లే... వసపోసిన పిట్టలా వాగిక చెట్లకి నీళ్ళు తోడిపొయ్యి ఎండెక్కకమునుపే..." అని కసిరింది.

పనిమనిషి, తానూ సమానంగా చదివి వుండటం సుతరామూ నచ్చలేదు ఆవిడకు. ఇంత పెద్ద వయసులో పై చదువులు కొనసాగించి, దానిపైన ఆధిక్యత సంపాదించటం అంత తేలిక కాదు. కనుక మరోవిధంగా తన ఆధిక్యతను నిరూపించుకుని సంతృప్తిపడదలచింది. అందుకే— ఇల్లు శుభ్రంగా చిమ్మినాకూడా 'ఇంకా కసవు సరిగా పోలేదు. మళ్ళీ చిమ్మ'మని పురమా యించటం,

లేదని ప్రమాణం చేసినా వినక, 'నీళ్ల బిందెని ముట్టు'కున్నావని బుకాయించి నీళ్ల పారబోయించటం,

నడచివస్తున్న దాన్ని మధ్యలోనే, 'ఏమిటలా గుడ్డు నెత్తిమీద పెట్టుకుని నడవటం? మీద మీదికి రాకుండా కాస్త ఆసింటా నడవలేవూ?' అని నిలేయటం — లాంటి వెన్నో...

ఆవిడ ఇంత అఘాయిత్యం చేసినా లీలకు చీమ కుట్టినట్లయినా వున్నట్లు కనబడలేదు 'ఆనందం నా సొత్తన్న'ట్లు బొంగరంలా తిరుగుతూ పనులన్నీ చక్కబెట్టేది. చెట్లకు నీళ్ళు పోస్తున్నపుడో, పూలు కోస్తున్నపుడో కూనిరాగాలు కూడా తీస్తుండేది.

'ఇంత తిట్టినా దానికి కొంచెమన్నా సిగ్గులేదేం?' అని విసుక్కుబోయేది ఆవిడ. ఆమాటే ఒకమారు భర్తతో అంటే, "తిట్టింది నువ్వూ, సిగ్గుపడవలసింది వేరొకరూనా?" అని ఎదురు ప్రశ్నించాడు. "నీ తిట్లన్నీ దీవెనలను కొంటూందేమో" అని చమత్కరించాడు.

* * *

ఒకరోజు ఏడాది వయసున్న పిల్లవాణ్ణి వెంటతెచ్చింది లీల.

"వీడెవడే? తోకపీకుడులాగా?"

"నా కొడుకమ్మా.. మా అత్త ఊరికి పోయింది వీణ్ణి ఇంటికాడ చూసుకుందుకు ఎవరూ లేరు...' బెరుగ్గానే వాణ్ణి ఓ మూల కూచోబెట్టింది. "గొడవేమీ చెయ్యడమ్మా ... పని చేసుకుంటూ నే గమనించుకుంటాను." బతిమాలుతున్నట్లుగా అంది. ఎప్పుడూ మడి - ఆచారం అనే అమ్మగారు వాణ్ణి ఇంట్లోకి తేవద్దంటుందేమోనని దాని భయం. ఏదో ఒక కారణంతో పనికి ఎగనామం పెట్టకుండా వచ్చినందుకు దాని నిజాయితీకి సంతోషించి, "సర్లేకానీ ... వాడు అవీ ఇవీ తాకితే మాత్రం నాకు మాచెడ్డ కోపం వస్తుంది" అని వార్నింగ్‌తో బాటు పర్మిషన్ కూడా ఇచ్చింది జయమ్మ.

లీల లోపలి పనిలో వున్నపుడు ఓరగా పిల్లవానివైపు చూసి ఆశ్చర్యపోయింది వాడింత ముద్దుగా వుంటాడని ఊహించలేకపోయింది కొంచెం రంగు తక్కువే అయినా బొద్దుగా వున్నాడు. కుంకుడుగింజల్లాంటి నల్లని కళ్ళు అటూ ఇటూ తిప్పి ఆశ్చర్యంగా చూస్తున్నాడు. లక్కపిట్టలాంటి నోరు తెరుస్తూ మూస్తూ ఊ వూ అంటున్నాడు. బుల్లి బుల్లి కాళ్ళూ చేతులూ గాల్లోకి విసిరి ఆడుకొంటున్నాడు. 'ఏం పెట్టి ఈ ధడవనింత బొద్దుగా తయారు చేసిందో?' అనుకొంది కొంచెం అసూయ కలసిన ఆశ్చర్యంతో.

* * *

పిల్లలు లేకపోయినా అదొక లోపంగా భావించి నట్లు ఎపుడూ కనబడ్లేదు జయమ్మగాని రామనాథంగాని.

బంధువులు కాకుల్లాటివారు. ఊరికే ఉండరు. పుండును పొడిచి ఆనందించినట్లు లోపాలెత్తి చూపిస్తు వ్యంగ్యంతో కూడుకున్న సానుభూతి వ్యక్తం చేస్తారు. పైకి సానుభూతిగా కనిపించినా లోపల ఎగతాళి, ఎత్తిపొడుపు ఉంటుంది అదొక ఆనందం కొందరికి.

"ఏమ్మా, జయమ్మా, ఎన్నాళ్ళు ఒంటరి బతుకులు ఈడుస్తారు? ముందు రోజుల గురించి ఏమన్నా ఆలోచిస్తున్నారా?" అని కొందరు పరామర్శిస్తే,

"ఏమిటో తల్లీ, నీ కడుపున ఒక కాయ కాచి, ఈసరికి ఒక పాతికేళ్ల కొడుకో, కూతురో ఉండివుంటే ఎంత బావుండేది!" అని విచారం వెలిబుచ్చేవారు మరికొందరు.

తమ పిల్లల ముద్దుముచ్చట్లు చెప్పి, జీవితంలో మీరెంతో కోల్పోతున్నారని తెలియ జెప్పాలని ప్రయత్నించేవారు కొందరయితే, తమ పిల్లల్ని పెంచుకోగూడదా అని ఆశించేవారు మరికొందరు. కాస్తో కూస్తో ఆస్తి ఉండి, పిల్లలు లేనివారికి బంధువుల పీకులాట కొంచెం ఎక్కువగానే ఉంటుంది. తమ పిల్లల్లో ఒకరిని దత్తత తీసుకొమ్మని కొందరు సూచనలు చేశారు, వేయించారు — జయమ్మ వైపువారూ, రామనాథం

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

వైపువారుకూడా. అలాంటి బంధువుల దృష్టి తమ శ్రేయస్సుమీదగాక తమ ఆస్తిమీద ఉందని గ్రహించలేకపోలేదు ఆ దంపతులు.

సాధారణంగా పిల్లల విషయంలో, పెంపుడు విషయంలో మెత్తబడేది ఆడదే. మగవాడికి ఒక ఉద్యోగమూ, వ్యాపకమూ ఉన్నందువల్లనేమో ఈ విషయం గురించి అంతగా పట్టించుకోడు. ఇక్కడ, ఆడదైన జయమ్మకే పిల్లలపట్ల బలహీనత లేనందున, దత్తత గురించి వారిరువురూకూడా ఆలోచించలేదు. అలాంటి సూచనలిచ్చిన బంధువులను దూరంగానే నిలిపి ఉంచారు. తనదాకా వచ్చిన సానుభూతిపూర్వక పరామర్శలను తగువిధంగా తిప్పికొట్టేది మాటకారి అయిన జయమ్మ.

"పూర్వజన్మ ఋణానుబంధం పిల్లలు. మాకు ఋణం లేదేమో, తెరిపిగా ఉన్నాం" అని అందరి నోళ్ళూ మూయించేది. 'గొడ్రాలు కేం తెలుసు బిడ్డ తీపి' అని ఒక క్రూరమైన నిందవేసి ఊరుకున్నారు బంధువులు.

* * *

లీల కొడుకు పేరు 'రాజా' అని తెలుసుకున్నపుడు ఎక్కువ ఆశ్చర్యపోలేదు జయమ్మ. వాడి పేరు 'భాస్కర్' అనో 'ప్రభాకర్' అనో ఉన్నా ఆశ్చర్యపోయి ఉండేదికాదు. అసరికి ఆమెకు లీల మంచి 'టేస్టు'న్న మనిషని అర్థమయిపోయింది.

పని చేసుకుంటూ మధ్య మధ్య పిల్లవాడున్న గదిలోకి తొంగిచూసి పోతుండేది లీల. అపుడపుడు వాణ్ని ఒడిలోకి తీసుకుని "నా బంగారురాజా" అని ముద్దులాడేది.

"గొప్పింటి బిడ్డలాగుంటాడని మావాళ్ళం దరూ ఈసుపడి వస్తారమ్మా! ... నాకు భయం దిష్టి తగుల్తుందేమోనని ... ఎవరింటికీ తీసికెళ్లనందుకే" అని చెప్పేది మురిపెంగా. అందులో కల్లాకపటంలేని ఆనందమే తప్ప మరో భావం లేకపోయినా ముఖం తిప్పేసుకునేది జయమ్మ.

"వీణ్ని బాగా చదివించాలనుకొంటుండా మమ్మా. మన 'అయ్యగారి' లాగా ఉద్యోగం చెయ్యాలిగాని వాడి అయ్యలాగా ఫేక్టరీ పనికి పోగూడదు." అలాగ తన కలలను, ఆశలను ఏకరువు పెట్టేది.

"డాక్టరీ చదివిస్తావా? ఇంజనీరు చేస్తావా?" అని వెటకారంగా అడిగితే, ఆ వెటకారాన్ని గ్రహించకుండానే, "అంత పెద్ద చదువులు మాకెక్కడ అరేదుతాయమ్మా? ... బియ్యే చదివించాలనుకొంటుండాం" అని నిజాయితీగా సమాధానమిచ్చేది.

"నీ పిచ్చిగాని, ఏదైనా నెత్తురులో వుండాలే ... ఇంట్లో చదివినవాళ్ళు వుంటేగాని పిల్లలకు చదువబ్బదు. వీడూ అయ్యలాగే ఫాక్టరీలో కెళతానని కూచుంటే నువ్వేం చెయ్యగలవు?" బెలూన్‌లా పొంగుతున్న దాని ఉత్సాహాన్ని సూదుల్లాంటి మాటలతో గుచ్చి ఆనందించటం సరదా జయమ్మకు. నిరుత్సాహంతో దాని ముఖం వాడిపోయేది. అంతలోనే కొంచెం ధైర్యం తెచ్చుకుని, "పోనీలెండమ్మా, మీలాంటి చదువుకున్న దయగల తల్లెవరయినా వాణ్ని కొన్నాళ్ళపాటు ఇంట్లో వుంచుకుంటే, అయ్యగార్లాటి వాళ్లని చూసి చదువు నేర్చుకుంటాడు" అనేది ఆశతో.

"సరేలే సంబడం! మేం పెంచుకోవాలంటే మా బంధువుల్లో కో అంటే కోటిమంది వున్నారు. నీ కొడుకునే పెంచుకోవాలీ?..."

"పెంచుకోవద్దమ్మా. కొన్నాళ్ళు ఇంట్లో వుండనియ్యండి మీకు పనులు చేసిపెడ్తూ, చదువుకొంటూ వుంటాడు."

"అదిగో, ఆమాట ఇంకోమాటు అన్నావంటే వూర్కోను. తాహతుకు తగినట్లుగా పెంచుకోవాలి పిల్లల్ని. గొంతెమ్మ కోరికలు కోరితే మాత్రం తీరతాయిటే? ఎంత ఎదిగినా, ఆముదం చెట్టు మర్రి చెట్టవుతుందా?" అని కసిరేది.

అసలు లీలలోని ఈ గుణమే ముఖ్యంగా నచ్చదు జయమ్మకు. ఎంతకూ 'మీరూ మేమూ సమానం కాగలం' అన్నట్లు మాట్లాడుతుందే తప్ప 'మీరు ఎక్కువ, మేం తక్కువ ... మేం ఎన్నటికీ మిమ్మల్ని చేరలేం ... ఏదో యిలా బ్రతికేస్తాం' అన్న ధోరణి లేదు. మాట తీరు, కట్టూ బొట్టూ దగ్గిర్నుండి వేషభాషలన్నీ, తోటివారిలాగా కాక, ఒక మెట్టు పైనున్నవారిని జాగ్రత్తగా గమనించి, ఉన్నతంగా మలచుకుంది. డబ్బు లేదనేతప్ప, నిజానికి గొప్పింటి పిల్లకేమీ తీసిపోనట్లుగా కనబడుతుంది.

"పొయ్యేకాలం కాకపోతే దీనికీ బుద్ధులేమిటి? చదివిస్తుందట చదువు ... ఓక్కిడెంతలేదు. వాడి గురించి దీనికింత ఊహాగానాల?" అని మొగుడి ముందర తిట్టిపోసింది మనసారా.

"అబ్బ ... ఊరుకుందూ ... ఎవరి పిల్లల గురించి వారికి ఆశ వుండడంలో తప్పేమిటీ" అని విసుక్కున్నాడు రామనాథం.

"అది కాదండీ ... మాటకి ముందర 'అయ్యగారి'లాగా అని పోలిక తెస్తుందేమిటీ? ఆ అంట్లమంగలం వెధవ మీతో సమానమవుతాడా?"

"చూడు జయా! మనది డెమొక్రసీ ... అంటే ప్రజాస్వామ్యం. ఎవడు ఎవడితోనన్నా సమానమే అవుతాడు. నువ్విలా హైరానపడి పోకూడదు."

"ఉప్పూ కారం తింటున్న మనిషి కాదు మీరు ... రోషానికీ కోపానికి అతీతులు. మహా చెప్పొచ్చారులెండి." లీల మీది అక్కసు భర్త మీద విసిరింది.

అత్తవూరి నుండి వచ్చింతర్వాత పిల్లవాణ్ని తేవటం మానేసింది లీల. వాడు వున్నన్నాళ్ళూ అటూ ఇటూ పాకి వచ్చాడనీ, హాలులోని వస్తువులు ముట్టుకుంటున్నాడనీ నస బెట్టిన జయమ్మకు ఏం తోచనట్లుగా అయింది. పదిరోజులపాటు వాడు తిరిగిన గది బోసిగా తోచింది. 'అల్లరి వెధవనేగాని వాడు తిరుగుతూంటే బాగానే వుండేదింట్లో' అనుకుందేకాని పైకి ఏమీ అనలేదు.

రెండు నెలలు గడిచాయి.

అన్నీ అనుకున్నట్లుగా సాఫీగా సాగిపోతే అది జీవితం కాదేమో! ప్రకృతి కోపం, మనుషుల అశ్రద్ధ కలిసి ప్రతి యేడూ ఏదో ఒకవిధంగా భారీ నష్టం జరుగుతూనే వుంటుంది ఏదో ఒక మూల.

వారంరోజులపాటు భారీ వానలు పడ్డాయి వూళ్ళో. ఒరుసుకుని పారుతున్న కాలువ పొంగి గట్లు తెంచుకుని వూరిమీద పడింది ఒకరాత్రి. కాలువ గట్టు నానుకుని లోమట్టంగా వున్నవి పనిపాటలవాళ్ళ గుడిశెలు.

భోజనాలు ముగించి, అందరూ పడుకొన్న వేళ అది. కాయకష్టం చేసేవారు కావటాన నిద్రరాని ఇబ్బందిలేదు ఎవరికీ. కొందరు గాఢనిద్రలోకి జారిపోయారుకూడా. సరిగా ఆ సమయాన, రాత్రి పది, పదకొండు గంటలకు, ఉరుములేని పిడుగులాగా తోసుకొచ్చింది నీటి ప్రవాహం. శివుని జటాజూటం మీదకు గంగ ఉరికినట్లు, ఊరిపైకి దుమికింది. చలిగా వుందని తలుపులు బిడాయించుకుని మరీ పడుకున్నందున చాలామందికి నీటి చప్పుడు కూడా వినబడలేదు. ఇళ్ళలో పనిపాటలు చేసుకొంటున్న ఒకరిద్దరు ఆడవారూ, నిద్రపోని ఒకరిద్దరూ నీటి వెల్లువని చూసి, అరచి కేకలుపెట్టి అందర్నీ లేపేలోపలే ఆ ప్రాంతం జలమయమై పోయింది. ప్రకృతి భయంకరంగా తయారైతే దాన్ని అడ్డే శక్తి ఎవరికుంటుంది? ఆ ఉధృతం ముందు మట్టిగుడిశెలేమి నిలుస్తాయి?

పాపం! వారికి గట్టిగా, పది కాలాలపాటు నిలిచే విధంగా ఇళ్ళు కట్టుకునే స్తోమత లేదు. పోరంబోకు స్థలాలను ఆక్రమించుకుని మట్టిగోడల మధ్య తాటాకు కప్పుల క్రింద నివాసం ఏర్పరచుకున్నారు. తలదాచుకునేందు కింత నీడ దొరికిందని సంతోషించారేగాని, తమ ప్రాణాలకే ముప్పని గ్రహించలేకపోయారు.

ఈత తెలిసినవారు మెరక ప్రాంతాలు చేరగలిగారు. కాని గొడ్డూ—గోదా, తల్లీ—తోడూ సర్వస్వం కోల్పోయారు. కళ్ళముందే తమవారిమీద నీరు సమాధి కడుతుంటే నిస్సహాయంగా చూస్తూ, చూడలేక వారు కార్చిన కన్నీరు కూడా నీటిలోనే కలిసిపోయింది.

అరగంటలో అక్కడంతా ఏడుపులు, కేకలు, భయంతో కూడుకున్న ఆర్తనాదాలతో గగ్గోలుగా తయారైంది. ఎవరు ఎవర్ని పిలుస్తున్నారో... ఎవరు ఎవర్ని వెతుకుతున్నారో తెలియని అయోమయం... ప్రాణభీతి... పరుగులు... ఉరవడి... అయోమయం...

ఫైర్ సర్వీస్‌వాళ్ళు వచ్చారు. నీటిలో చిక్కుకున్న మనుషులను, పశువులను రక్షించే ప్రయత్నాలు మరుగ్గా ఆరంభమయాయి. నిలువ నీడలేని ఆ జనాలకు మున్సిపాలిటీ స్కూళ్లలో ఆవాసం కల్పించారు తాత్కాలికంగా. రోజూ వారికి ఆహారం పాకెట్ల రూపంలో అందుతోంది. కుటుంబానికింత అని లెక్కకట్టి కొంత మొత్తం సొమ్ము మరణించగా మిగిలిన కుటుంబ సభ్యులకు అందజేశారు సర్కారువారు.



'కొత్తపేట రౌడీ'లో ఒక దృశ్యం

లీల గుడిసె కూడా కొట్టుకుపోయిందని విని బాధపడింది జయమ్మ. "పాపం కష్టాలు ఎలా కలిసివస్తాయో చూడండి. మొదట దాని మొగుడికి ఉద్యోగం పోయింది. ఇపుడు ఇల్లు నీటిపాలైంది. పాపం. ఏ నూక్కాలు పంచనపడి ఉందో" అంది భర్తతో.

పది అడుగుల ఎత్తున్న నీటిమట్టం తగ్గేసరికి రెండు రోజులు పట్టింది. జరిగిన జననష్టాన్నీ, పశునష్టాన్నీ, ఆస్తినష్టాన్నీ అంచనాలు వేస్తున్నారు సర్కారువారు. వరద బీభత్సం చూట్టానికి ఆ ప్రాంతానికి వెళ్ళి వస్తున్నారు ఊళ్ళోని కొందరు. రామనాథం కూడా వెళ్ళాడు. ఇంటికి వచ్చిన భర్తని లీల కుటుంబం గురించి అడిగింది. కాళ్ళు కడుక్కుంటూ లీల కుటుంబం వరదలో మరణించిన విషాదవార్త చెప్పాడు.

"లీల, భర్తా, అత్తా—ముగ్గురూ ఇంట్లోనే సజీవసమాధి చేయబడ్డారు. బురదలో ఇరుక్కుపోయిన శవాలను తవ్వి తీసి ఈరోజు పొద్దున్నే ఒకచోట చేర్చారు. మధ్యాన్నం మూక ఉమ్మడిగా దహనం చేస్తార్ట దిక్కులేని శవాలన్నీ కలిపి. రెండు రోజులుగా నీళ్ళలో నాని, మట్టిలో కూరుకుపోయి వికృతంగా తయారయ్యాయి శవాలు."

"హరిహరీ!" అనుకుంది జయమ్మ. 'ఎంతటి దారుణమైన చావు!'

"ఆశ్చర్యం ఏమంటే లీల కొడుకు మాత్రం బతికే వున్నాడు. కాలువ పొంగినరోజు రాత్రి వాడిని బుజంమీద వేసుకుని పక్కింటి కుర్రాడు ఆరుబయట తిప్పుతున్నాడట. పొంగివస్తున్న నీటిని చూసి, పిల్లవాడితోసహా పారిపోయి ఊళ్ళోకి, మెరక ప్రాంతంలోకి వచ్చాడు. ఈవిధంగా పసివాడు బతికి బయటపడ్డాడు."

తల్లి - ఒక మనసున విరిసిన మల్లి

"మరి ... వాడి పాలన పోషణ...బాధ్యత?" అంది జయమ్మ.

"మహిళామండలి బాలల సంక్షేమ శాఖ వారు వరదలో దొరికిన మిగిలిన అనాథ పిల్లలతో బాటు వాడిని కూడా తీసుకెళ్ళారట. ఏదైనా అనాథ శరణాలయానికి అప్పగిస్తారేమో, వాళ్ళు మాత్రం ఎన్నాళ్ళుంచుకుంటారు?" అన్నాడు రామనాథం. వాడిని గురించి లీల కన్నకలలూ, పెంచుకున్న ఆశలూ గుర్తొచ్చాయి జయమ్మకు.

జుట్టు చెదరకుండా, నవ్వు మాయకుండా గిలకలా తిరుగుతూ పనిచేసే లీల, కొడుకును బి. ఏ. చదివించాలని ఎన్ని ఊహలు చేసింది!!

'విధి ఎంత బలవత్తరమైనది! జీవితం కథలకంటె వింతైనది అంటే ఇదే కాబోలు. ఎవరి బతుకు ఎపుడే మలుపు తిరుగుతుందో ఎవరు చెప్పగలరు? ప్చ్ ... జీవితాలింతేగదా!... ఏది శాశ్వతం కాబట్టి...'

జయమ్మ మనసు వేదాంతంతో నిండిపోయింది. మరణించిన తర్వాత లీలను బాగా అర్థంచేసుకోగలిగింది ఆవిడ.

* * *

వరద ప్రాంతానికి తామూ వస్తానంది జయమ్మ.

"అక్కడేముంది చూసేందుకు, జయా! రాబందులు ముసురుతున్న శవాలూ, బురదలో ఇరుక్కుపోయిన మొండిగోడలూ తప్ప ... నీ గుండె బేజారవుతుంది."

"మండలికి కూడా ఓమారు వెళ్ళాలనుందండీ."

"వెళ్ళి?"

"రాజు ... అదే ... లీల కొడుకు, వాణ్ణి చూడాలి"

"........."

"వాణ్ణి కంటికి రెప్పలాగా కాపాడుకునేది పాపం. ఏ లోకాన్నుందో! వాడు యిలా అనాథ శరణాలయంలో వున్నాడంటే దాని ఆత్మ ఎంత ఘోషిస్తోందో?"

"మనం వెళ్ళి చూసినంత మాత్రాన ఏమవుతుంది, చెప్పు?" నచ్చచెబుతున్నట్లుగా అన్నాడు.

"చూట్టం మాత్రం కాదు, వీలైతే ఇంటికి తెచ్చేసుకుందాం." తెల్లబోయినట్టు, నిశితంగా భార్యవంక చూశాడు.


"మీకు ఆశ్చర్యంగానే వుంటుంది. నాకు తెలుసు. మనవాళ్ళలోనే పెంపుడు వద్దన్నదాన్ని..." తలొంచుకుంది జయమ్మ. "అది బ్రతికుంటే తినో తినకో వాణ్ణి బాగానే చదివించివుండేది. మనకి దేవుడింత ఇచ్చాడు. ఏం పోయింది? ..."


అసలుకారణం అంతమాత్రమేకాదు. ఆవిడ మనసులోని ఆరాటం మాటల్లో పెట్టలేకుండా వుంది. విధి కారణాన ఆశయాలు నశించిపోకూడదు. విలువలు గుర్తింపులేకుండా పోకూడదు. చైతన్యం అనేది ఎక్కడున్నా, ఏ కారణాన కూడా స్తంభించిపోకూడదు. లీల కన్నకలలు ఫలించాలి. ఇవన్నీ పైకి చెప్పలేక పోతోంది.

మాటల్లో వ్యక్తపరచినదానికంటే, మౌనంగా దాగివున్న భావాలు గ్రహించటం చాలా తేలిక ఒక్కోసారి. రామనాథం భార్య మనసును సరిగానే అర్థంచేసుకున్నాడు.

"ఉప్పూ కారం తింటున్న మనిషివేనా నువ్వు? రోషం లేదూ? వాడు మనతో సమానమా? నీ యింటికెలా తెస్తావు వాణ్ణి?" ఆటలు పట్టించటానికన్నట్లుగా అన్నాడు.

"నన్నేం అలా దెప్పనక్కర్లేదులెండి. ఉప్పూ కారం తింటున్నాను గనకే జాలీ ప్రేమా కూడా ఉన్నై నాలో రోషంతోబాటు. లేవండి వెళదాం మరి" అంది హుషారుగా భర్త అంగీకరించాడని గ్రహించిన జయమ్మ.







మరకవులు

కృత్రిమ మేధా శక్తిగల మరమనుషులు 'రాబోట్స్'ను సృష్టించడం సాధ్యమేనని సైబర్నెటిక్స్‌లో సోవియట్ ప్రవీణుడు విక్టర్ గ్లుష్కోవ్ భావిస్తున్నారు. కృత్రిమ మేధా శక్తిగల మరమనుషులు 21వ శతాబ్ది ఆరంభంలో తయారవుతారని ఆయన విశ్వసిస్తున్నారు. ఈ మరమనుషులు ఎంతో జ్ఞాపకశక్తి కలిగి వుంటారనీ త్వరితగతిని లెక్కలు చేయగలరనీ కవిత్వం రాయగలరనీ, సంగీత స్వర కల్పన చేయగలరనీ, చివరకు చదరంగం ఎత్తులు కూడా వేయగలరనీ ఆ శాస్త్రవేత్త చెప్పారు.

ప్రాక్టీసు పెట్టిచూడు

(14వ పేజీ తరువాయి)

తను సరే అన్న తర్వాత వాళ్ళిద్దరూ తినేందుకు కొన్ని పళ్ళూ, తాగేందుకు టీ యిచ్చి రోడ్డుదాకా వాళ్ళతో పాటు వెళ్ళి రమ్మని తండ్రి తనకు చెప్పేడు.

వాళ్ళని దిగబెట్టి వచ్చేటప్పటికి పదకొండు అయింది.

తను పిలవగానే విమల వొచ్చి తలుపు తీసింది. తను గదిలోకి వెళ్ళి మంచం మీద కూర్చోగానే 'ఏమండీ! యింటికివొచ్చినప్పటి నించీ దేన్ని గురించో బాధ పడుతున్నారు. నాకు చెప్పరూ' అంది తనకు దగ్గరగా జరుగుతూ.

'ఏం లేదు, రేపటి గురించి ఆలోచిస్తుంటే చాలా భయంగా ఉంది. ఇక నించి ఆలోచించడమే మానేయాలనుకున్నాను.'

'భలే మంచి తీర్మానం చేసుకున్నారు' అని 'యింతకీ మీరు నాకు యిస్తానన్న ప్రెజెంటు గురించి మరచి...'

'మరచిపోవడమా' అంటూ మనస్సు అసంతృప్తిగా ఉన్నా ముఖాన చిరునవ్వు ఉంచుకుని విమలని తన బాహువుల్లోకి తీసుకున్నాడు—యిబ్బంది అనిపిస్తున్నా.

(ఇంకా వుంది)

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ఎన్నికలు దగ్గరయిన కొద్దీ

వసంతకాలే సంప్రాప్తే కాకః కాకః పికః పికః —వసంత కాలంవస్తే, కాకేదో, కోకిలేదో తెలుస్తుంది—అని సంస్కృతంలో సామెత. అలాగే ఎన్నికలు సమీపిస్తుండగా ఎవరు ఎవరో స్పష్టమవుతున్నది. మిత్రుడు రాంభట్ల కృష్ణమూర్తి అన్నట్టు అధికారాన్ని మించిన మత్తు లేదు. దానికి అలవాటుపడిన వారికి అది లేకపోతే ప్రాణాలే పోతాయి. అధికార పిపాసితులు పడుతున్న పాట్లకు రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధానిలో విన వస్తున్న పార్టీల మార్పిడి వార్తలు తార్కాణం. ఈ అధికారవ్యామోహానికి హేమాహేమీలే పడిపోతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి నవంబర్ 27న కాంగ్రెసునుంచి కేంద్ర మంత్రిపదవి నుంచి వైదొలగారు. ఇది పై వర్గాల వారిలో కొందరికి సంచలనం కలిగించినా, సామాన్య ప్రజలకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. ఎందుకంటే, అవతార పురుషులలోని పరశురామ, రఘురామ, బలరాములలాగ ఆయారామ్, గయారామ్, చలేత్రామ్‌లకు కొన్నేళ్లుగా అలవాటుపడిన ప్రజలకు ఎవరు ఏ పార్టీలో చేరినా ఆశ్చర్యంపడడం మానివేశారు. వారు మారడం తమకోసమనే భ్రాంతిపూర్వం ప్రజలకు వుండేది. తమ పదవులకు, సంపాదనకేగాని, సిద్ధాంతాలు, ప్రజలు అనేది కేవలం సాకులని ప్రజలు ఎన్నడో గ్రహించారు. గనుక చాలమంది నాయకులు తమ మాటలు మును పటివలె పనిచేయడంలేదని గ్రహించారు. కాని, తాము గ్రహించినట్టు తెలిస్తే ఏమవుతుందో అని తమ భావాలను కప్పిపుచ్చుకుంటుంటారు.

కని విని ఎరుగని దౌర్జన్యం!

ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా సహృదయుల హృదయాలు స్పందించడం సహజం. కాని అది, దుర్జన్యానికి కారణమయితే స్పందనంకాదు, క్రందనమవుతుంది. అలాటిదే జరిగింది. నవంబరు 4వ వారంలో రాజధానిలో ముస్లిం లోకానికి పరమపవిత్రమైన మక్కాలోని కాబాషరీఫ్‌పై దుండగులెవరో దాడిచేసినందుకు రాజధానిలోనివారు నిరసన తెలిపారు. అంత వరకు బాగుంది. అది సాకుగా తీసుకున్నారు దుండగులు, ఇలాటి వాటికోసమే కాచుకొన్నవారు. పాత నగరంలో వివిధ ప్రాంతాలలో లూటీలు, గృహదహనాలు జరిపారు నవంబర్ 22 నుంచి దాదాపు వారంపాటు. కోట్ల రూపాయల ఆస్తి నష్టమయింది. ఐదారు రోజులపాటు కర్ఫ్యూ విధించారు. మూడు నాలుగు రోజులపాటు నగరంలో పౌరజీవనం స్తబ్ధమైపోయింది. పెద్ద వ్యాపారస్తులు, చిన్న వ్యాపారస్తులు, రిక్షావాళ్లు చాల నష్టపడ్డారు. ప్రజల సంగతి చెప్పనక్కరలేదు. ఇళ్లు కాలిపోయినవారు, దెబ్బలు తిన్నవారు, ఆస్తిపాస్తులు కోల్పోయినవారు, ఎటు చూచినా హాహాకారాలే. దాదాపు వారంపాటు నగరం కాశీమజిలీకథల్లో లాగ నిర్మానుష్యమయింది. పాపం ఇక్‌బాల్ కవి మజహబ్ నహీసిఖాతా ఆపస్‌మే బైరరఖనా, హిందీహై హమ్‌వతన్‌హై హిందోస్తాఁ హమారా అనిగోలపెట్టాడు కాని, వినేవారెవరు? ఈ దుర్జన్యకాండకు కారణం రాజకీయ పార్టీలని రకరకాల వదంతులు వ్యాపించాయి నగరమంతా. బడాబడాసేట్లు రాజకీయ పార్టీలకు చందాలు ఇవ్వడానికి వెనుక ముందాడడంవల్ల చెలరేగిన ఘర్షణతో గూండాలు చేరారని అంటున్నారు. ఏది ఏమైనా రజాకార్ల కాలంలోనూ జరుగని దుర్జన్యకాండ జరిగిందని పెద్దలు చెబుతున్నారు.

గవర్నర్ సూచన:

ప్రజాపరిపాలన వ్యవహారాల శిక్షణ కేంద్రం రాష్ట్రశాఖ రజతోత్సవంలో గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం నవంబర్ 26న ప్రసంగిస్తూ, మారుతున్న సాంఘిక రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజాపరిపాలన విధానాలను రూపొందించి ఆచరణలో పెట్టడం అవసరమని సూచించారు. దేశంలో వివిధ సిద్ధాంతాల రాజకీయ పక్షాలున్నవి. దేశం విజ్ఞాన సాంకేతిక రంగాలలో పురోగమిస్తున్నది. కనుక ప్రజలు ఆశించే ఫలితాలు కావాలంటే, పరిపాలన యంత్రాంగమూ సవరణ పొందాలి అని గవర్నర్ అన్నారు.

ఉస్మానియా మూసివేత:


కాపిటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళన చేయడంవల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు విసిగిపోయి, విశ్వవిద్యాలయ కళాశాలలను, అనుబంధ కళాశాలలను నవంబర్ 21వ తేది నుండి నిరవధికంగా మూసివేశారు. దీనివల్ల శీతకాలం సెలవులకు ముందు జరిగే ఆరునెలల పరీక్షలు వాయిదా పడ్డాయి. విద్యార్థి వసతి గృహాలు ఖాళీచేయాలని ఉత్తరువు చేసింది.

మహిళల ధర్నా:

ధరలు పెరిగినందుకు, పోలీసు అత్యాచారాలకు నిరసనగా జంట నగరాలకు చెందిన వందమంది మహిళలు రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం, మహిళా సమాఖ్య, మహిళా సంఘం, లోక్‌దళ్ మహిళా విభాగం నాయకత్వాన సచివాలయం ముందు నవంబరు 21వ తేదీ నుండి ధర్నా ప్రారంభించారు. పప్పుధాన్యాల ధరలు తగ్గించాలని, కిరసనాయిలు పంపిణీ సక్రమం చేయాలని, షకీలా హత్య విషయమై న్యాయ విచారణ జరుపాలని, మురికివాడలలో మంచినీటి సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలని ధర్నా చేస్తున్న మహిళలు నినాదాలు చేశారు.

ఉపశ్రుతి:

"ఏమిస్వామి తమరు ఇప్పుడు ఏ పార్టీలో?" అనడిగాను ఒకరాజకీయ నాయకుణ్ణి. 'ఏంతొందర? నామినేషన్ పత్రాలు డిశంబరు 10వ తేదీన గదా వేయాలి. అప్పుడడుగు చెబుతా' అన్నారు ఆయన. ●



వారఫలం

28-12-1979 శుక్రవారం మొదలు 3-1-1980 గురువారం వరకు

మేషం : మీ పరిస్థితులను గమనించిన కొందరు అవకాశవాదులు, వీలైతే అపకారంచేయ దలచినారు. అలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. అంతేగాక ప్రతిక్షణం హుషారుగా ఉండాలి. యాంత్రిక సంబంధమైన వ్యాపారం బాగా విస్తరించే అవకాశం గలవారం. మీ ప్రయత్నాలు చాల నిబ్బరమైనవి. స్త్రీలకు :— ఉద్యోగ, వ్యాపార, వృత్తిమార్గాలలో ఆదాయమున్నది.

వృషభం : మీరు ఆడంబరంగా ఉండాలనీ, ఇహలోక సుఖాలకు ధనం వెచ్చించాలనీ అభిలాష చూపుతారు. కాని, అయినవారితో, కానివారితో, చిలిపి జగడాలుంటాయి. చూచుకొని మెలగండి. పశుసంపద, భూసంపద వలన చికాకు లేర్పడనున్నవి. శత్రువర్గీయుల, ఋణదాతల ఒత్తిడి అధికం. స్త్రీలకు :— ముఖ్యంగా ఉద్యోగరంగంలో కొందరకు, కళారంగంలో ఖ్యాతి కొందరకు కనిపించే అవకాశమున్నది. వారాంతాన అధికంగా ఖర్చులు, సంఘంలో స్త్రీలకు గౌరవం తగ్గుతుంది.

మిధునం : తలంచిన సంతోష కార్యాలు నెరవేరే అవకాశం గలదు. బలహీనత వలన, నరముల పటిష్ఠత చాలవరకు తగ్గవచ్చు. కాన, మీ ఆరోగ్య విషయంలో జాగరూకత అవసరమంటాను. నవగ్రహ జపంమంచిది. ధనలోపం వలన చాల ఇబ్బందులుంటాయి. నిరుపయోగమైన ఖర్చులుండవచ్చు. స్త్రీలకు :— వెనుక ముందు ఆలోచించి, తమ పనులలో జాగ్రత్తవహించటం మేలు. స్వల్పాదాయమున్నది.

కర్కాటకం : ధనలోపం కనిపించదు. క్రొత్తగా ధనాన్వేషణ చేయగలరు. మీ ఆశయాలు ఫలింపనున్నవి. సంఘసేవ, చెప్పినమాట నిలబెట్టుకొనుటకు కొంత శ్రమించవలసి వస్తుంది. మనస్సు పరిపరివిధాల పోతుంది. సంతోషింపదగిన వారంగాదు. తలంచిన కార్యాచరణ జరుగలేదని బాధపడుతారు. స్త్రీలకు :— ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. అనారోగ్యత గల్గినా, శీఘ్రంగానే స్వస్థత కల్గుతుంది. మంచితనంగా నడుచుకొంటే లాభం.

సింహం : బాగా చికాకురోజులుగా గమనిస్తారు. ముఖ్య బంధువులకు గలిగిన ఇబ్బందులను గూర్చి తాపత్రయపడతారు. మీరు చేయగలిగినది, ఏమీ లేకపోయినా తాపత్రయంతో, కాలం వ్యయిస్తారు. భూవిషయంలో, నగల విషయంలో, క్రొత్తగా అనానుకూలత కనిపిస్తుంది. స్త్రీలకు: చాలమందికి నూతనంగా ఉద్యోగావకాశాలుంటాయి.

కన్య : చాలమందికి ఉద్యోగావకాశాలుంటాయి. చిరవరాస్తుల విషయంలో సంభవించిన చిక్కులు క్రమంగా తగ్గిపోతాయి. ఆరోగ్య విషయంలో జన్మశని బాధ ఇంకా ఉంటుంది. విద్యావ్యాసంగాలలోని వారికి విఘ్నాలుంటాయి. స్త్రీలకు :— సర్వవిధాలా అనుకూలత గలదు. కళారంగ ఖ్యాతివున్నది.

తుల : మీ బంధువులో, అప్తులో, మిత్రులో, ఈవారం మీకు మేలు చేసేలాగు సమీపంలో చేరుతారు. వ్యాపారంలో, ఉద్యోగంలో, చిక్కులు కల్పించాలని చూస్తారు. ధనలోపంకూడ మీరు గమనించగలరు. అధిక వ్యయం కూడా అనివార్యమవుతుంది. స్త్రీలకు :— ఆస్తి విషయంలో చిక్కుల్లు వెంటాడుతాయి. ధాన్యంయిల్లుచేరిందాకా ఇబ్బందులుంటాయి.

వృశ్చికం: ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడాలని హెచ్చరిక. మీ తాలూకు వస్తువులు మతిమరపువల్ల, పోయే అవకాశమున్నది. జాగ్రత్త! రావలసిన డబ్బు కొంత భాగమే అందుతుంది. వ్యాపారం సొంతంగా చేయాలనీ, అధికలాభాలు గడించాలనీ తాపత్రయం. మోసంచేసే వారు, మీ చుట్టు ప్రక్కలగలరు. ధనాదాయం స్వల్పం. స్త్రీలకు :— అనేకవిధాల ద్రవ్యానుకూలత చెప్పదగిన వారం.

ధనుస్సు సొంతంగా వ్యాపారం చేసే వారికి సర్వవిధాలా అనుకూలం. జాయింటు వ్యాపారస్తులకు, కొన్ని విపరీత సమస్యలు ఎదురవుతాయి. చాలమంది మీ మిత్రులు, బంధువుల్లు, మీ చర్యలను, వ్యాపార విస్తరణను గమనిస్తూ, వీలైతే అపకారం చేయాలని సంకల్పిస్తారు. కొన్నిసమస్యలకు విపరీతంగా ఖర్చు చేయాలి. ఉద్యోగస్తులకు, మాట మంచితనం వల్ల కార్యానుకూలత గలదు. స్త్రీలకు :— కళారంగ ఖ్యాతి, సంఘసేవ ఫలితానికి వస్తాయి.

మకరం మంచిగా మెలగడం, మంచి పనులకు తాపత్రయపడడం, ముఖ్యమిత్రులను కలిసికోవటం, పనులు సాధించుకోవటం, తద్వారా వారాంతానికి డబ్బు సంపాదించుకోవటం జరుగుతుంది. ఉద్యోగంలో వ్రాతపనులలో, సంఘంలో మెలగటం, పొరపాట్లు తప్పవు. స్త్రీలకు: ప్రత్యేక మార్పులుగాని, ధనాదాయవృద్ధిలో పెద్దగా చెప్పదగిన విషయాలు లేవు.

కుంభం వారమంతా మీకు, ఉత్సాహదాయకంగా ఉంటుంది. పనులు చకచకా జరిగిపోతాయి. చాలవరకు ఋణ విముక్తులు కాగలరు. భూసంబంధంగా కొంత చికాకు ఏర్పడుతుంది. రచనా వ్యాసంగం ఫలించే అవకాశమున్నది. స్త్రీలకు :— వస్త్రవాహనాలు లభించే అవకాశం గల వారం.

మీనం : మిమ్ములను ఆశ్రయించుకొన్న మిత్రులకు, అప్తులకు, ఆత్మీయులకు డబ్బు ఖర్చుచేయవలసి వస్తుంది. ధనాదాయం పెరిగినా రాణించలేరు. కుటుంబంలో వాదోపవాదాలతో, చికాకులతో వారం గడుస్తుంది. స్త్రీలకు :— బంధువుల రాకపోకలు, వుంటాయి.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!

లిప్టన్ టాప్ స్టార్ టీ



చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ.
నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి.
పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజాగా, చిక్కగా, కమ్మగా మీరు కోరినట్లు వుంటుంది.

గురుభక్తి!

బొంబాయికి చెందిన మహాత్మాగాంధి సెంటినియల్ సింధు హయ్యర్ సెకండరీ స్కూలులో పనిచేస్తున్న తిల్వానీ అనే ఓ ఉపాధ్యాయునికి కాళ్ళ ఎముకలలో కాన్సరుపుట్టి కాళ్ళుపడిపోయాయట. ఈ రోగాన్ని నివారించి అతన్ని తిరిగి తనకాళ్ళమీద నిలబెట్టడానికి పదివేలరూపాయలు ఖర్చవుతాయని ఓ పెద్దడాక్టరు అంటే అంత డబ్బునాకేదీ అని ఆ ఉపాధ్యాయుడు తన స్థితిని విధికొదిలేశాడట. ఈ సంగతి తెలిసిన విద్యార్థులు నాలుగు రోజులలో నిధి వసూలు చేసి ఆపదివేలూ డాక్టరుకిచ్చి మా మేష్టారిని మళ్ళీ నడిచేలా చేయండి అన్నారట.

కమలహాసన్ పేచీ!

నటుడు కమలహాసన్ అన్న చారుహాసన్ కమలహాసన్‌కు సెక్రటరీగా పనిచేస్తున్నాడట. ఆయన ఇటీవలవిడుదలైన "ఉదిరి పూక్కళ్"[విడి పూవులు] అనే అరవసినిమాలో ఓ చక్కనిపాత్ర నటించాడు. ఆ సినిమా తరువాత ఆయనకు మరికొన్నిఅవకాశాలు వస్తే నటించవీల్లేదని, అలా నటించడానికి తాను అనుమతించననీ, తన పనులు చూడడానికికాలమంతా వుపయోగించి తీరాలనీ కమలహాసన్ అన్నారట. ఈ సందర్భంగా కమలహాసన్ తండ్రి ఆయనకు ఓ లాయరు నోటీసుఇచ్చి, "మీరు విధించిన నిబంధన వుపసంహరించుకోవలెను. చారుహాసన్ సినిమాల్లో నటించుటకు అనుమతించవలెను. లేనిచో మీ మీద కేసు పెట్టెదము" అని విన్నవించారట. కమలహాసన్ తండ్రి రామనాథపురం తాలూకా పరమకుడిలో పెద్ద అడ్వొకేటట. ఈ నోటీసు ఆయనే తన కొడుకు చారుహాసన్ తరపున ఇచ్చారట.

దొంగల్ని పట్టిన నాగేంద్రుడు!

గ్వాలియరుకు చెందిన సాలిగాన్ గ్రామంలోని ఓ గుడిలో దొంగలుపడి, పూజారిని స్తంభానికి విరిచి కట్టి, మూలవిగ్రహం మీది నగలన్నీ ఒలుస్తుండగా ఓ పెద్దపాము వచ్చి బుసకొట్టి, అంతతో ఆగక, ఆ గ్యాంగులీడరు రెండుకాళ్ళనూ బంధించి చుట్టేసిందట. దాంతో అతగాడు గావుకేకలు పెట్టేసరికి మొదట వూరువారూ, పిదప పోలీసులూ వచ్చారట. పోలీసులురాడం తోనే ఆ పాముపర్రున అతన్నివదలివెళ్ళిపోయిందట. పోలీసుల రాకచూసి, ఆ గ్యాంగులీడరు అనుయాయులు పారిపోయారట. నగలు ఏమాత్రం పోలేదట.



దారుణ హత్య!

భవానికి చెందిన అప్పుముత్తు అనే అతను తన కూతురు 19 ఏళ్ళ లక్ష్మినిపోలప్పాలయానికి చెందిన అల్లిముత్తు అనే అతనికిచ్చిసెప్టెంబరు 13వ తేదీన వివాహం చేశాడట. అల్లిముత్తు మొదటిభార్య ఎవరితోనో లేచిపోయినందువల్ల యీ రెండోపెళ్ళి అతను చేసుకున్నాడట. పెళ్ళయిన కొన్నాళ్ళకాతని మొదటి భార్య తిరిగివచ్చి నా వాధునితో నువ్వెలా కాపరం చేస్తావో నేజూస్తానని బెదిరించి వెళ్ళిపోయిందట. ఈ బెదిరింపుకు అల్లిముత్తూ, ఆతని కుటుంబానికి చెందినవారూ భయపడ్డారట. ఆనక నవంబరు 8వ తేదీ నుంచి లక్ష్మి కనబడలేదట. మొన్న 22వ తేదీ భవాని సమీపంలో ఓ పడవలో ఆమె శవం దొరికిందట. శవం వంటిమీద విపరీతమైనగాయాలున్నాయట. రెండుకళ్ళూ ఎవరో పీకివేశారట భయంకరంగా.ఓ చెవి కోసేశారట. ఈహత్య అల్లిముత్తూ, అతని అనుయాయులూ, అతని మొదటిభార్య కలిసి చేసి వుండివుండాలని అప్పుముత్తు పోలీసుకుఫిర్యాదు చేశాడట.



ఫాలాక్షుని డైరీ

దారుణ హత్య :

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంతపురి గ్రామ పంచాయితీ సర్పంచి పెద్దయ్య అనే ఆయన, అతని స్నేహితుడు దామోదర రెడ్డి అనే ఆయన మొన్న 22 వ తేదీన ఆలేరు నుంచి మంతపురికి వెళ్తుండగా బచ్చన్నపేట అప్రోచ్ రోడ్డు ప్రాంతంలో వారి మీద కొందరు దుండగులు దాడి చేసి దారుణంగా వారిద్దరినీ చంపి రోడ్డు పక్క పారేసి పారిపోయారట.

ప్రాణాంతకంగా పరిణమించిన ముద్దు !

పశ్చిమ జర్మనీకి చెందిన కోలోన్ అనే నగరంలో ఒకమ్మాయినిచూసి హో మన్మధుడుమోహించిజామ్మని అవిమ్మదేగిరి గంతేసామెను ముద్దు పెట్టుకోబోయే సరికా సుందరాంగి అతడి నాలుకను పుటుక్కున కొరికేసిందట. తన నాలిక ముక్క నామె నోట్లో వదిలి ఆ పుంగవుడు పరారై పోతే అలా నాలిక మొండిగా ఉండడం చాలా అపాయకరమనీ వెంటనే ఆ ముక్కను అతికించుకుని వైద్యంచేయించుకోబోతే అసలు ప్రాణానికి కూడా ముప్పనీ పోలీసులు రేడియోలలో హెచ్చరిక చేశారట.

కొండచిలువబారినుంచి బయటపడ్డ బాలురు!

మహారాష్ట్రలో రోహి అనే హో ప్రాంతంలో వెట్టయ్య అనే హో పశువుల కాపరి మేపుతున్న మేకలలో హోమేకను ఒహొకొండచిలువ చుట్టరించబోతుంటే ఆ కుర్రాడు అదేమిటో తెలియక దాన్నదిలించబోయాడట. పయింద్ర తక్షకాయిస్వాహా అన్న సామెతలో ఆ కొండచిలువ మేకను, వెట్టయ్యను, అతని స్నేహితుడు అర్జున్‌నూ కలిపి లాగెయ్యబోయిందట. వీరి గోలలకు వచ్చిన జనం గొడ్డళ్లతో ఆ కొండచిలువని నరికి చంపి వీరిని రక్షించారట. మేక మాత్రం చనిపోయిందట.

యజ్ఞవాటికలో ఉలూక దర్శనం !

నార్త్ ఇండియాకు చెందిన మధురలో కొందరు చేరి హో యజ్ఞం చేశారట. ఆ యజ్ఞం జరిగినవ్వాళ్ళ హో గుడ్లగూబ వచ్చి అక్కడ కూర్చుని, యజ్ఞం ఆ రోజు తతంగం అవగానే వెళ్ళి పోతుండేదట. ఈ గుడ్లగూబను యజ్ఞం చేసేవారు, చూసిన వారూ అంతా గుర్తుపట్టి ఆశ్చర్య పోయారట. తరువాత పెసరా గ్రామంలో హో యజ్ఞం ప్రారంభించేసరికి ఆ గుడ్లగూబ అక్కడికి వచ్చిందట. అక్కడియజ్ఞ కర్తలు మధురలో కూడా యజ్ఞం చేసినవారవడంవల్ల ఆ గుడ్లగూబను చూసి ఆశ్చర్యపోయారట. అయితే ఆ వూరి అల్లరి మూక ఆ గుడ్లగూబను రాళ్ళేసి కొట్టి చంపేశారట. యజ్ఞ కర్తలు ఆ గుడ్లగూబకు సశాస్త్రీయంగా అంత్యక్రియలు జరిపారట.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంపదలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవర మీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి తొమ్మిది వారాల గడువు అవసరం.

★ కథలుగానీ, యితర రచనలుగానీ తిప్పి పంపబడాలని కోరుకునే వారు– వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక తొమ్మిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం విచారించడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్తరాలకి తావులేదు కాని– తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం.


★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్‌లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్‌ల కవర్‌పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్‌ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత రాలు, ప్రశ్నావళి. డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పడ్డ "ప్రతు"లను– కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.



వంటలు

బెండకాయ వడియాలు

ముదురు బెండకాయలు వుంటే బాధ పడకండి. అవి చక్కగా వడియాలు పెట్టుకుని అన్నంలో కలుపుకు తినవచ్చు!

చేయు విధానం: ముందుగా బెండకాయలు (ముదురువి) నీళ్ళల్లో శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా తరిగి, వాటిని రోట్లోవేసి దంచండి. వాటికి సరిపడ పచ్చిమిర్చి, ఉప్పు, కొన్త యింగువ వేసి ముద్దగా నూరి మొత్తంకలిపి చిన్న చిన్న వడియాలు పెట్టుకుని, బాగా ఎండనిస్తే గుల్లబారి కరకరలాడుతూ బహురుచిగా ఉంటాయ్. నూనెలో వేయించుకుని భోజనంలో ఒక ఆధరువుగా వాడుకోవచ్చు! (మినపప్పు నానబోసి రుబ్బి, ఆ పిండి కూడా కలుపుకోవచ్చును.)

— యు. ఎస్. సుందరి,

జీలకర్ర చెట్నీ

కావలసినది :—జీలకర్ర 50 గ్రా, తెల్ల ఉల్లి 100 గ్రా, ఎండుమిర్చి 10లేక12, నూనె 4 లేక 5 స్పూన్సు, ఉప్పుతగినంత, ఆవాలు 2 స్పూన్సు, మిరపకాయలు 5 లేక 6, కొంచెం కరివేపాకు.

తయారుచేయు విధానం :—ఎండుమిర్చి, జీలకర్ర, సగం తెల్ల ఉల్లి మెత్తంగా కలిపి రోట్లోవేసి మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత మిగిలిన తెల్లఉల్లితోపాటు పోపు సామాన్లను నూనెలో వేయించి, పైన రుబ్బి వుంచుకున్న ముద్ద, ఉప్పు, కొంచెం నీళ్ళు, అందులో వేసి కొంతసేపు మంట తగిలిస్తే ఉడికి, పలచన అవుతుంది. ఇది వేడి అన్నంలో కలుపుకుని తింటే బాగుంటుంది. కొన్త ఘాటుగా వున్నా ఆరోగ్యరీత్యా మంచిది.

మూలీ పరోటా

కావలసినవి: ముల్లంగి దుంపలు అరకేజీ, గోధుమపిండి ఒకకేజీ, వాము 2 స్పూన్సు, ఉప్పు, పచ్చిమిర్చి తగినంత పరిమాణంలో.

విధానం: ముందుగా ముల్లంగి దుంపల్ని శుభ్రంగా కడిగి, తురుముకోవాలి. తురిమిన ముక్కల్లోంచి నీటిని తీసేయాలి. పచ్చిమిర్చి తరగాలి. వాము దంచి పొడి చేయాలి. గోధుమపిండి, పచ్చిమిర్చి, వాముపొడి, ఉప్పు, తురిమిన ముల్లంగితోపాటు మొత్తంగా చపాతీ ముద్ద మాదిరిగా కలపవలెను. తర్వాత గోధుమపిండిలో ఆ ముద్దను చపాతీల మాదిరిగా ఒత్తుకుని, నెయ్యి లేదా డాల్డాలో కాల్చవలెను. ఇది టీహార్ వంటకం.

ప్రభా మల్లిబాబు.

సామెతల కథలు

గుమ్మడికాయంత బంగారం

శ్రీరామచంద్రుడు పరిపాలనా యంత్రాంగాన్ని చేపట్టిన తరువాత, ప్రజోపయోగ కార్యాలు చేయదల్చి, మంత్రి సుమంతుడ్ని పిల్చి, ఖజానాలో డబ్బు ఏరేటుందని అడిగాడు. సుమంతుడు, ప్రజలెవ్వరూ సరిగా సుంకాలు చెల్లించటంలేదనీ, ఖజానా ఖాళీ అని చెప్పాడు. "పంటలు సరిగా పండలేవా?" అడిగాడు శ్రీరామచంద్రుడు. దేశం సశ్యశ్యామలంగా పేరుందనీ, పాడిపంటలూ సమృద్ధిగానే ఉన్నవనీ, కాని ప్రజలే పన్నులు సరిగా కట్టటం లేదనీ సుమంతుడు చెప్పాడు. తను భరతునికి అంతా చెప్పాననీ, "వారంతా శ్రీరాముని పౌరులే, వారిని శిక్షించటానికి మనం ఎవ్వరం" అని భరతుడు అన్నాడని కూడా చెప్పాడు. రామపాదాలనే పూజిస్తూ భరతుడు పరిపాలనను అలక్ష్యం చేయటంవల్ల, ప్రజల్లో భయ భక్తులు నశించాయనీ, అందువల్లనే సుంకాలు కూడా కట్టటం మానివేశారనీ, సుమంతుడు రామునికి వివరంగా చెప్పాడు.

శ్రీరాముడు లక్ష్మణునితో సంప్రదించాడు. లక్ష్మణుడు "ప్రతి పౌరుడూ, తను యిప్పటివరకూ కట్టవల్సిన సుంకాలకు, గుమ్మడికాయంత బంగారం యిస్తే సరిపోతుందని" చాటింపు వేయించమని అన్నగారికి సలహాయిచ్చాడు. అలాగే చేయించాడు శ్రీరాముడు. లక్ష్మణుడు హనుమంతుడ్ని పిల్చి, చాటింపు అయ్యాక, సూక్ష్మరూపంలో వెళ్ళి, ఈ నిర్ణయానికి ప్రజలేమనుకుంటున్నారో తెల్సుకు రమ్మని చెప్పాడు. అలాగేనని హనుమంతుడు వచ్చి "ప్రజలు శ్రీరామచంద్రుడు భరతునికంటె తెలివితక్కువవాడను" కుంటున్నారని చెప్పాడు.

దీనినుండి, ధర్మంగా పన్నులు చెల్లిస్తున్న పౌరులను రక్షించటానికి, లక్ష్మణుడూ హనుమంతుడూ కల్సి ఒక పథకం వేసారు.

మరునాడు తూకానికి ఒక త్రాసు పెట్టారు. దానిలో ఒకప్రక్క గుమ్మడికాయనుంచారు. ప్రజలు, ఒక్కొక్కరే రాజు ఆనతి ప్రకారం బంగారంతెచ్చి రెండవ ప్రక్కన పెడుతున్నారు. కొందరు, కొద్ది బంగారం పెట్టగానే గుమ్మడికాయబరువుతో సరిపోయేది. కొందరు ఎంత బంగారంతెచ్చి పెట్టినా సరిపోయేది కాదు. ఒకటికి రెండుసార్లు యింటికి వెళ్ళి తెచ్చిపెట్టవల్సి వచ్చింది. మొత్తానికి కార్యక్రమమంతా అనుకున్నట్లుగా నిర్విఘ్నంగా జరిగింది.

కాని, శ్రీరామచంద్రుడు బాధపడుతూనే అన్నాడు అది అంతా చూస్తూ. "కొందరు కొద్ది బంగారమే యిచ్చారు, కొందరు ఎంతెంతో తెచ్చిపెట్టారు. అన్యాయంగా లేదూ! ఏమిటి దీనికి కారణం" అని లక్ష్మణుని అడిగాడు. లక్ష్మణుడు నవ్వుతూ "అన్నా, హనుమంతుడూ నేను ధర్మదేవతను ప్రార్థించి ధర్మదేవత సహాయం పొందినట్లు చెప్పాడు. ధర్మదేవత చెప్పినట్లుగా హనుమంతుడు, త్రాసు పైనుండి, త్రాసును వంచుతూ ఉన్నాడు. ధర్మంగా పడిచేపౌరుడు కొద్దిబంగారం యిచ్చినా సరిపోయింది. అధర్మంగా ఉన్నవాళ్ళు ఎక్కువ బంగారం యివ్వవల్సి వచ్చింది" అని లక్ష్మణుడు వారు పన్నిన పన్నాగాన్ని వివరించాడు. అప్పుడే ధర్మదేవత, లక్ష్మణుడు చెప్పింది నిజం అని చెప్పింది. శ్రీరామచంద్రుడు ఎవ్వరికీ అన్యాయం జరగనందుకు తృప్తిపడ్డాడు. ఇదే గుమ్మడికాయంత బంగారం కథ.

ఈ మధ్య మన ప్రభుత్వం కూడా, రాబడిపన్ను ఎగవేసే వారికి, సరిగా కట్టని వారికి, యిలాంటి పదుపాయాన్నే కలుగజేసి, పవిత్రులను చేయాలనుకున్నది. కాని హనుమంతుడూ, లక్ష్మణుడూ, ధర్మదేవతా లెరుగా,...


— పద్మావతీ గంగాధర్

కవిత్వం

ప్రకృతిని పరవశింపజేసి
పరమాత్ముని భాసింపజేసి
నీతిని సదుపదేశించి
బడుగు జీవుల నుద్ధరించి
సదా మార్పు నభిలషించి
విశ్వకళ్యాణమే ఆదర్శముగ
మానవ జీవనాభ్యుదయమే
మహోన్నత లక్ష్యంగా
రచింపబడేదే
కవిత్వం —

— దిట్టకవి వెంకట రామానుజాచార్యులు.





aaa.BW-7869 TEL



ఉత్తరాలు

ముఖచిత్రం

7.12.79 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రము వాకెంతో వచ్చింది. సుదూర తీరాలు సీరియల్ వాకెంతో వచ్చింది. ఇంత మంచి సీరియల్ ప్రచురించుచున్న ఎడిటర్ గారికి మా ధన్యవాదాలు. సెలాక్సుని డైరీ వార్తలు చూశా బాగున్నవి. సినిమా విశేషాలు కూడా ఎంతో బాగున్నవి.

పి. సుజాత నిరంజన్ (శివమొడగారు)

సీరియల్

ప్రక్కనున్న పెట్టెచూడు సీరియల్‌లోని కార్టూన్ బాధ గుండెల్లో అయితే, మమ్మల్ని బాగా నవ్వించింది. సీరియల్ వ్యంగంతో కూడిన సంభాషణతో చురుకుగా ముందుకు సాగుతోంది. సీరియల్‌కు సంబంధించిన కార్టూన్లు ఎక్కువగా వేస్తే బాగుంటుంది.

ఈవారం ఉన్న రెండు కథలలో పాత చెప్పులు కథ చాలా బాగుంది.

యు. యు. ఉరుకుందు, పద్మ, జయశ్రీ
[ఎమ్మిగనూరు]

* * *

సుదూరతీరాలు సీరియల్ వాకెంతో వస్తుంది. కథల్లో అది నొరపించే వయసా? బాగుంది. పత్రికలో అన్ని హంగులూ ఉన్నాయి. అయి నప్పటికి గొథముకంట్ పెటిలు తొలగించి అన్ని రెగ్యులర్ ఫీచర్లే వాడితే ఇంకా ఎంతో ఆకర్షణీయంగా తీర్చి దిద్దినవారవుతారు. ఏది ఏమైనప్పటికీ పత్రికస్థాయి తగ్గకుండ ప్రచురిస్తున్నందుకు కృతజ్ఞతలు.

కొండూరి శ్రీనివాసాచార్యులు, శ్రీదేవి, భువనగిరి సంత [నల్లగొండ జిల్లా]

కథలు


7.12.79 ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురించిన అది నొరపించే వయసా? కథ చాలా బాగుంది. ఇంట్లో ముసలాళ్లు ఉండటము ఎవరికి ఇష్టముండదు. కె. భారతిగారికి అభినందనలు.


బందా సత్యపతి కనకలింగేశ్వరరావు [పెదకాకాని]


* * *

ఎలి అరుణా ఇరాని ముఖచిత్రంతో వెలువడిన 7.12.79 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రికలో కొత్త చెప్పులు అనే కథ చాలా బాగుంది. బులుసు వెంకట రమణయ్య కాషాయం ఎప్పుడెందుకు? అనే శీర్షికను ధర్మపథంలో చాలా చక్కగా వివరించారు.

రవీంద్రగౌడ్ [గుంటకల్]







అవీ...ఇవీ...అన్నీ

వెంకట్ అవార్డు కార్టూన్ల పోటీ

కీ. శే. వెంకట్ పేరిట అవార్డుల నిమిత్తం కార్టూన్ల పోటీ నిర్వహించి ప్రతి సంవత్సరం ఉత్తమ కార్టూనుకు రు. 200 లు, అలాగే మూడు ఉత్తమ కార్టూన్లకు ప్రోత్సాహకంగా రూ. 100ల చొప్పున రూ. 500లు వెంకట్ స్మారక అవార్డు నిర్వాహక సంఘం [హైదరాబాదు] ప్రకటించింది.

మూడు రూ. 100ల అవార్డులలో ఒకటి 1979వ సంవత్సరంలో పత్రికలలో ప్రచురితమైన కార్టూన్లలో ఉత్తమ ఎంట్రీలకు ప్రకటించారు. కార్టూనిస్టులు కార్టూన్లు పంపాలి.

ఎంట్రీలు 1980 జూన్ 10వ తేదీలోగా కార్యదర్శి, వెంకట్ అవార్డు కార్యాలయం, 1-1-336/20, చిక్కడపల్లి, హైదరాబాదు—500020 చిరునామాకు పంపాలి.



'విప్లవంలో' ఆ మధ్య జరిగిన స్టేట్ బ్యాంక్ వార్షికోత్సవాలలో కుమారి కె. మృదుల తన నృత్య ప్రదర్శనతో ప్రశంసలు అందుకొని పొందింది.



రాజమండ్రి కళాదర్బారులో బాలికల పోటీలో ఉత్తమ నర్తకిగా ఎన్నికై 'నాట్యబాల'గా పేరు పొందిన కుమారి ఎ. అనిత. వయసు 7 సంవత్సరాలు.

అని శ్రీ టి. ... తెలియజేశారు.

చంద్రజ్యోతి

ప్రముఖ యువ కవి ... రచన కవితా సంపుటం. 80 పేజీలు గల పుస్తకం మా కార్యాలయం చేరింది. ఇందులో భావ పూరితమైన కవితలు, మూడు ... వున్నాయి. ... 'ఆనంద్'. వెల రూ. 6 లు. ప్రతులకు కవి ... (ఆంధ్రప్రదేశ్)కు వ్రాయవచ్చును.

కవితల కౌగిలి

శ్రీ కోట ... రచన కవితల సంపుటం 70 పేజీల పుస్తకం మా కార్యాలయం చేరింది. ఇందులో రచయిత అప్పుడప్పుడు వ్రాసి పత్రికల ఆదరణ పొందిన చక్కని కవితలు, కొన్ని కొత్త కవితలు అన్నీ కలిసి 124 వున్నాయి. ప్రతులకు రచయిత పేర యస్. ... క్వార్టర్స్, అబ్బిపేట, విజయవాడ—10 కి వ్రాయవచ్చును.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.